సూర్య www.suryaa.com 19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 24 అక్టోబర్ 2025 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 3
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, బహుళ పక్షం, కార్తీక మాసం శుద్ధ తదియ రా.10.01 వరకు, అనూరాధ తె.5.51 వరకు, వర్జ్యం ఉ.7.42 నుంచి 9.28 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.16 నుంచి 9.04 వరకు తిరిగి మ.12.14 నుంచి 1.01 వరకు

## ప్రధాని ప్రోత్సాహంతో అనేక
# విజయాలు

- మోడీ నాయకత్వంలో ఒక్క ఏడాదిలోనే 200కిపైగా కీలక మైలురాళ్లు
- చివరి దశకు చేరకున్న గగన్‌యాన్ ప్రాజెక్ట్
- మరో 85-90 పనులు పూర్తి దాదాపు అయ్యాయని స్పష్టీకరణ
- ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాంక్లెవ్ 2025లో ఇస్రో చైర్మన్ వెల్లడి



6 లో

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత అంతరిక్ష రంగం 2025లో అద్భుత పురోగతిని సాధించిందని ఇస్రో చైర్మన్ వీ నారాయణన్ అన్నారు. ఈ ఒక్క ఏడాదిలోనే ఏకంగా 200కిపైగా కీలక మైలురాళ్లను అధిగమించామని తెలిపారు. బెంగళూరులో ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాంక్లెవ్ 2025 కర్టన్ రైజర్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

## ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో
# పెట్టుబడులు పెట్టండి

- రాష్ట్రంలో కోకో ఉత్పత్తి బాగుంది...చాక్లెట్ పరిశ్రమ స్థాపించండి
- అబుదాబీ పారిశ్రామిక వేత్తలతో వరుస భేటీల్లో సీఎం చంద్రబాబు



2 లో

యూఏఈలోని రెండోరోజు పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు అబుదాబిలోని వివిధ పారిశ్రామికవేత్తలతో వన్ టూ వన్ సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టడానికి ఏయే ప్రాంతాలు అనుకూలంగా ఉంటాయనే అంశాలను పారిశ్రామికవేత్తలకు వివరించారు. ఫుడ్ ప్రాసెసింగ్, ఎనర్జీ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. అపెక్స్ ఇన్వెస్ట్మెంట్స్, మస్దార్, అగ్తియా గ్రూప్, లులు గ్రూప్ వంటి సంస్థలకు చెందిన ప్రతినిధులతో సీఎం చంద్రబాబు విడివిడిగా భేటీ అయ్యారు.

## లాభాల్లో స్టాక్
# మార్కెట్‌లు



5 లో

- ఐటీ షేర్లలో బలమైన కొనుగోళ్లతో సూచీలకు ఊపు
- సెన్సెక్స్ 52 వారాల గరిష్ఠ స్థాయి నమోదు
- లాభాల స్వీకరణతో ఇంట్రాడే గరిష్ఠాల నుంచి వెనక్కి
- ఇన్ఫోసిస్ షేరు ఒక్కరోజే 4 శాతం జంప్

## రక్షణ రంగానికి
# ఊతం



6 లో

**రూ.79 వేల కోట్ల ప్రతిపాదనలకు ఆమోదం**

భారత త్రివిధ దళాల సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా రక్షణశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రూ.79 వేల కోట్ల వ్యయంతో ఆయుధాలు, సైనిక పరికరాల కొనుగోలుకు పచ్చజెండా ఊపింది.

# వికాసానికి, వినాశనానికి మధ్య పోరు

- పరాన్నజీవి పార్టీగా మారిన కాంగ్రెస్
- 'భూమికి ఉద్యోగం కుంభకోణం'లో ఆర్జేడీ ప్రమేయం ఉంది
- రంగ్‌దారీ, జంగల్‌రాజ్,దాదాగిరీలకు వారి పాలన ప్రతీక
- బిజెపీ అధ్యక్షుడు కేంద్ర మంత్రి జేపీ నడ్డా

బిహార్ ఎన్నికలను ఎన్డీయే 'వికాసానికి', ఇండియా కూటమి 'వినాశనానికి' మధ్య జరుగుతున్న పోరుగా భాజపా అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా పేర్కొన్నారు. భాగస్వామ్య పక్షాలను అంతం చేసే పరాన్నజీవి పార్టీగా కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు.



6 లో

# నూతన సీజేఐ నియామక ప్రక్రియ షురూ

- జస్టిస్ సూర్యకాంత్‌కు అవకాశం
- నవంబరు 23న పదవీ విరమణ చేయనున్న సీజేఐ జస్టిస్ గవాయ్



6 లో

## రాష్ట్రాభివృద్ధే
# మా లక్ష్యసాధన

- ఇందుకోసం కలిసి పనిచేద్దాం
- ఏఐ, సైబర్ సెక్యూరిటీ, ఐటీటీలలో నైపుణ్యాభివృద్ధి
- మీరంతా భాగస్వామ్యం వహిస్తే మరింత సులభతరం
- క్వాంటమ్ టెక్నాలజీ రీసెర్చ్‌కి సహకారం అవసరం
- యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్‌ను సందర్శించిన మంత్రి నారా లోకేష్



2 లో

## విజయనగరం మత్స్యకారులను
# రప్పిస్తున్నాం



2 లో

- చర్యలు దిశగా కేంద్ర విదేశాంగ మంత్రిత్వశాఖతో చర్చలు
- ఇప్పటికే భారత్ మత్స్యకారులపై బంగ్లాదేశ్‌లో చార్జిషీట్
- వివరాలు వెల్లడించిన కింజరాపు రామ్మోహన్ నాయుడు
- మత్స్యకారుల యోగ క్షేమాలను తెలుసుకున్న మంత్రి కొండపల్లి

## పెట్రో కెమికల్ రంగంలో ఏపీలో
# అపార అవకాశాలు

- దక్షిణాసియాకు చేరువలో వ్యూహాత్మక ప్రాంతంగా ఏపీ
- అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు
- ఏపీలో పెట్టుబడులు పెట్టాలని టెక్ కంపెనీలకు ఆహ్వానం
- రెండో రోజు పర్యటనలో అబుదాబి పారిశ్రామికవేత్తలతో సీఎం భేటీ



2 లో

దక్షిణాసియాకు చేరువగా సుదీర్ఘ సముద్ర తీర ప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్... ఇంధన రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు అత్యంత అనుకూలమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ రంగంలో పెట్టుబడులకు ఏపీలో విస్తృతంగా అవకాశాలు ఉన్నా యని అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులకు వివరించారు. యూఏఈ పర్యటనలో భాగంగా రెండో రోజు గురువారం అబుదాబీలో అల్ మైరాహ్ ఐలాండ్‌లోని ఏడీజీఎ స్క్వేర్‌లో ఏడీఎన్ఓసీ గ్లోబల్ ట్రేడింగ్ ప్రతినిధి అహ్మద్ బిన్ తలిత్‌తో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు.

## మీ ఆంక్షలు బెడిసి
# కొడతాయి



6 లో

**అమెరికాకు రష్యా హెచ్చరిక!**

ఉక్రెయిన్- రష్యా యుద్ధాన్ని తెరదించేందుకుగానూ మాస్కోపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఒత్తిడిని తీవ్రతరం చేశారు. ఈ క్రమంలోనే రష్యాకు చెందిన రెండు అతిపెద్ద చమురు కంపెనీలు రోస్నెఫ్ట్, లుకోయిల్పై ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. అయితే.. రష్యా దీన్ని తీవ్రంగా ఖండించింది. ఈ ఆంక్షలు బెడిసికొడతాయని రష్యా విదేశాంగశాఖ ప్రతినిధి మరియా జఖరోవా హెచ్చరించారు. చర్చలు కొనసాగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## నైరుతి బంగాళాఖాతంలో
# అల్పపీడనం



- తెలుగు రాష్ట్రాలకు భారీ వర్షాలు
- పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్
- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- హెచ్చరించిన వాతావరణ శాఖ

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం.. తమిళనాడు తీరం నుంచి వాయవ్య దిశగా కదిలి అదే ప్రాంతంలో కొనసాగుతోంది. వాయువ్య దిశగా రాబోయే కొద్ది గంటల్లో నైరుతి, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉంది.

## వర్షాలపై అప్రమత్తంగా
# ఉండండి

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో హెూం మంత్రి టెలి కాన్ఫరెన్స్



3 లో

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత టెలి కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. ఆగ్నేయ తూర్పు మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్లకు వివరించారు.

## పెట్టుబడులకు అనుకూల
# వాతావరణం

- పెట్టుబడిదారులు క్యూ కట్టేలా డబుల్ ఇంజన్ సర్కార్ పాలన
- 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీకి ఊతం
- 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మెన్ లంకా దినకర్



7 లో

రాష్ట్రంలో అనుకూల వాతవరణం ఉన్నందువల్లే పెట్టుబడులు భారీ స్థాయిలో వస్తున్నాయని 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మెన్ లంకా దినకర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సూపర్ ఫాస్ట్ సర్కార్ పాలన ఫలితంగా ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారులు రాష్ట్రం వైపు చూస్తున్నారని, కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ఊతం ఇచ్చేలా పెట్టుబడుల ఆకర్షణ నేడు జరుగుతున్నదని ఆయన తెలిపారు.

## ఎరువులు అందుబాటులో
# ఉండాలి

- రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి
- వర్షాలతో అన్నదాతలు నష్ట పోకూడదు
- వ్యవసాయ అధికారుల సమీక్షలో మంత్రి గొట్టిపాటి



2 లో

అద్దంకి నియోజక వర్గ పరిధిలోని రైతులకు ఎరువులుని అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి వ్యవసాయ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో గురువారం నాడు మంత్రి గొట్టిపాటి., వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.



పెట్టె బయట ఆలోచించకు. పెట్టె లేనట్లుగా ఆలోచించు."

- గ్లోరియా స్టీన్



"సృజనాత్మకత ఆ పరిపూర్ణ క్షణం కోసం వేచి ఉండదు. ఇది సాధారణ క్షణాల నుండి దాని స్వంత పరిపూర్ణ క్షణాలను రూపొందిస్తుంది."

- బ్రూస్ లీ



"సృజనాత్మక ప్రక్రియ మీరు ఆన్ లేదా ఆఫ్ చేయగల స్విచ్ ద్వారా నియంత్రించబడదు! అది ఎల్లప్పుడూ మీతో ఉంటుంది."

- ఆల్ఫ్రే వుడార్డ్

# వర్షాలపై ఏపీ సర్కార్ అప్రమత్తం

● ఎటువంటి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు ● వర్ష ప్రభావిత ప్రాంతాలకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు ● లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలించేలా ఏర్పాట్లు ● వర్ష ప్రభావిత జిల్లాల పరిస్థితులపై దుబాయ్ నుంచి ముఖ్యమంత్రి సమీక్ష ● టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రులు, జిల్లా కలెక్టర్లు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ నుండి అతిభారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం అయింది. రాష్ట్రంలో ఎటు వంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు పలువురు మంత్రులు వర్ష ప్రభావిత నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కడప, తిరుపతి జిల్లాల పరిస్థితిపై సంబంధిత జిల్లా కలెక్టర్లు, అధికారులతో సమీక్షలు నిర్వహించి అప్రమత్తం చేయడం జరిగింది.

**దుబాయ్ నుంచి సీఎం సమీక్ష**

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై దుబాయ్ నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షప్రభావిత జిల్లాలు నెల్లూరు, ప్రకాశం, కడప, తిరుపతి, అన్నమయ్య తదితర జిల్లాల పరిస్థితిపై మంత్రులు, సీఎస్, కలెక్టర్లు, ఆర్టీజీఎస్ అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాల్లో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భారీవర్షాల కారణంగా తీవ్రంగా ప్రభావితం అయిన నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు రూ.2 కోట్ల చొప్పున, మిగతా వర్ష ప్రభావిత జిల్లాలకు రూ.1 కోటి చొప్పున అత్యవసర నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కడప, నెల్లూరు, ప్రకాశం, తిరుపతి జిల్లాలకు ఎస్డీఆర్ఎఫ్ బృందాలను, నెల్లూరు జిల్లాలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలను తక్షణం మోహరించాలని ముఖ్యమంత్రి సూచనలిచ్చారు. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. రెవెన్యూ, డిజాస్టర్, పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్, రహదారులు, భవనాలు, విద్యుత్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు. భారీ వర్షాలతో నీట మునిగిన లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పునరావాస కేంద్రాల్లో బాధితులకు ఆహారం, పిల్లలకు పాలు లాంటి ఆహారపదార్థాలను అందుబాటులో ఉంచాలన్నారు. దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలలో ఇప్పటికే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్టు జిల్లా కలెక్టర్లు ముఖ్యమంత్రికి వివరించారు. తీవ్ర వర్షాల కారణంగా కాలువ, చెరువు గట్లకు గండ్లు పడకుండా బలోపేతం ఉన్న చోట్ల పటిష్ఠ పరచాలని సీఎం అధికారులకు సూచనలు ఇచ్చారు. అంటువ్యాధులు వ్యాపించకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. అలాగే పంట నష్టం జరక్కుండా చూడాలని సీఎం సూచనలిచ్చారు. ఎగువ నుంచి వస్తున్న నీటి ప్రవాహంతో చెరువులు నిండేందుకు చర్యలు చేపట్టాలని సీఎం పేర్కొన్నారు.

**హోంమంత్రి వంగలపూడి అనిత సమీక్ష**

రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత విజయవాడలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైందని తెలిపారు. లోతట్టు ప్రాంతాలు మునిగే అవకాశం ఉండటంతో అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టణాల్లో డ్రైనేజీలను క్లియర్ చేసి వర్షపు నీరు సకాలంలో వెళ్లేలా చూడాలని, ఇరిగేషన్ అధికారులు కట్టల వెంబడి ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వచ్చే వారం మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నందున మొత్తం యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. పిడుగులతో కూడిన వర్షాలు పడేటప్పుడు రైతులు పంట పొలాల్లో ఉండరాదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు.

**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి సమీక్ష**

ప్రకాశం జిల్లాలో భారీ వర్షాల పరిస్థితిపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి కలెక్టరేట్ నుండి మండల స్థాయి స్పెషల్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక పరిస్థితులు, సన్నద్ధతపై వివరాలు పరిశీలించి, మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టమైన సూచనలు ఇచ్చారు. అవాంఛనీయ పరిస్థితులు జరగకుండా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు వర్ష ప్రభావిత మండలాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించామని, వాగులు పొంగుతున్న ప్రాంతాల్లో పోలీసు, రెవెన్యూ అధికారులతో గస్తీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**నెల్లూరు జిల్లా కలెక్టర్ సమీక్ష**

నెల్లూరు జిల్లాలో ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా అక్టోబర్ 22 నుండి 25 వరకు భారీ పిడుగులు, గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ప్రజలకు హెచ్చరించారు. లోతట్టు, తీరప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండి, మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లరాదు, ఇప్పటికే ఉన్నవారు త్వరగా తీరానికి చేరుకోవాలని అని సూచించారు. జిల్లా యంత్రాంగం అంతా ఎంతో అప్రమత్తంగా ఉందని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత కేంద్రాలకు తరలించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించడం జరిగిందని, 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూం (0861-2331261, 7995576699) ఏర్పాటు చేయబడిందన్నారు. వర్షాలు, గాలులు, ఉరుములు, విద్యుత్ ప్రమాదాలు, చెరువులు, కాలువల గండ్ల విషయంలో ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని తక్షణ సహాయం కోసం వెంటనే జిల్లా కంట్రోల్ రూం ను సంప్రదించాలని జిల్లా ప్రజలను ఆయన కోరారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నెల్లూరు నగరంలో మున్సిపల్ అధికారులు సమర్థవంతంగా సేవలు అందించారని, మురుగునీరు, డ్రైనేజీ సిల్టు సరిచేయడం, ప్రధాన కాలువల్లో సిల్ట్ తొలగించడం, నీరు నిలకడగా పారే విధంగా డైవర్షన్ చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టారని కలెక్టర్ ప్రశంసించారు.

**బాపట్ల జిల్లా కలెక్టర్ సమీక్ష**

బాపట్ల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ మండల, గ్రామ స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి భారీ వర్షాల నేపథ్యంలో ఎటు వంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా తగు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చెరువు గట్లను పటిష్ఠపర్చాలని లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మైనర్ ఇరిగేషన్ చెరువుల వద్ద అధికారులు నియమించి, సముద్రంలో వేటకు వెళ్లిన 42 మంది జాలర్లను సురక్షితంగా తిరిగి ఒడ్డుకి చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటించాలని, ఎరువుల నిల్వలను యాప్‌లో అప్‌డేట్ చేయించాలని, ఇ. పంటల నమోదు పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే, గృహ నిర్మాణ శాఖ ద్వారా నిర్మించిన గృహాలను త్వరగా ప్రారంభించడానికి సిద్ధం చేసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పంచాయతీ, వ్యవసాయ, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**ప్రకాశం జిల్లా కలెక్టర్ సమీక్ష**

జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు జిల్లాలోని పరిస్థితులను సమీక్షిస్తూ భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని సింగరాయకొండ, టంగుటూరు, కొత్తపట్నం, ఒంగోలు, నాగులుప్పలపాడు మండలాల పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాలకు నేడు సెలవు ప్రకటించడం జరిగిందన్నారు. పామూరు మరియు సి.ఎస్. పురం మండలాల్లో ఎక్కువ వర్షపాతం నమోదైన కారణంగా ఆయా ప్రాంతాల్లోని విద్యా సంస్థలకు కూడా సెలవు ప్రకటించడం జరిగిందన్నారు. ఏ ప్రాంతంలో వాగులు పొంగిపొర్లుతుంటే, సంబంధిత మండల అధికారులు స్థానికంగా విద్యా సంస్థలకు సెలవు ప్రకటించవచ్చని ఆయన సూచించారు. ప్రజలు భారీ వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హెచ్చరించారు.

**కర్నూలు జిల్లా కలెక్టర్ సమీక్ష**

కర్నూలు జిల్లాలో వాయుగుండం ప్రభావంతో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి, ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రిజర్వాయర్లు, చెరువులు, లోతట్టు, నదీతీర ప్రాంతాలను పరిశీలించి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, ప్రజలకు హెచ్చరికలు జారీ చేసి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పంట నష్టం నివారించేందుకు వ్యవసాయ, ఉద్యాన శాఖలు రైతులకు సూచనలు ఇవ్వాలి. జిల్లా కేంద్రం మరియు ప్రతి మండలంలో 24/7 కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి, షెల్టర్లు, ఆహార పదార్థాలు అందించే విధంగా సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

**చిత్తూరు జిల్లా కలెక్టర్ సమీక్ష**

చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆ జిల్లాలోని పరిస్థితులను సమీక్షిస్తూ వాగులు, వంకలు, నదులు పొంగిపొర్లడం, చెరువులు మరియు కుంటలు నిండకపోవడం వంటి పరిస్థితులు ఏర్పడినందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలెక్టర్ కంట్రోల్ రూమ్ నంబర్లు (9491077325, 08572-242777) సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) సూచనల మేరకు అధికారులు అతి భారీ వర్షాలకు తగు జాగ్రత్తలు చేపట్టి, ప్రత్యేకంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు సీజనల్ వ్యాధుల నియంత్రణకు దృష్టి పెట్టాలని సూచించారు. పిల్లలను ప్రమాద స్థలాలకు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని తల్లిదండ్రులకు సూచించారు.

**కాకినాడ జిల్లా కలెక్టర్ సమీక్ష**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో వచ్చే మూడు రోజులుగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రైతులను ముందస్తుగా హెచ్చరించి, అవసరమైన సూచనలు మరియు సహాయక చర్యలు అందించాలని, కూలిపోయే భవనాల దగ్గర ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్‌లో 24 గంటల పాటు అందుబాటులో ఉండే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయగా (నంబర్: 0884-2356801), ఎటువంటి ఇబ్బంది, రోడ్లు, చెట్లు కూలడం, ట్రాఫిక్ సమస్యలు ఎదురైనప్పుడు సిబ్బంది వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ డివిజనల్ మరియు తాసిల్దార్ కార్యాలయాల్లో కూడా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయబడ్డాయని, వాటిని ప్రజలు ఉపయోగించవచ్చని కలెక్టర్ కోరారు.

**బాపట్ల జిల్లా కలెక్టర్ సమీక్ష**

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బాపట్ల జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్, వి. అధికారులతో సమీక్షిస్తూ ఎటు వంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా అధికారులు, ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సముద్రంలోకి మత్స్యకారులు వేటకు వెళ్ల కుండా చూడాలని, శిథిలావస్థలో ఉన్న గృహాల్లో నివసిస్తున్నవారు సురక్షిత ప్రాంతాలకు తరలాలని, వర్షంలో విద్యుత్ స్తంభాలను తాకరాదు అని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన 0864-3220226 నంబర్‌లో కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

**వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ సమీక్ష**

వైఎస్ఆర్ కడప జిల్లాలో రాబోయే భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమై ఉంది. కలెక్టరేట్‌లో అత్యవసర సహాయ సమాచారానికి 08562-246344 నంబర్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడింది. వాతావరణ హెచ్చరికల మేరకు నేడు అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించడం జరిగింది. జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేసి, అధికారులు మరియు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రధానంగా కుందూ, పెన్నా నదీ పరివాహక ప్రాంతాలు మరియు లోతట్టు ప్రాంతాల ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, వాగులు, వంకలు, చెరువులు, నదీ పరివాహక ప్రాంతాల్లో రెవెన్యూ, ఇరిగేషన్, వైద్య శాఖలు సమన్వయంతో అప్రమత్తంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు, రైతులు పంటలు, ధాన్యం, పశు సంపదను సురక్షితంగా ఉంచుకోవాలని, ఏవైనా అవాంఛనీయ పరిస్థితులు ఎదురైనప్పుడు కంట్రోల్ రూమ్ లేదా మండల తహసీల్దార్ కార్యాలయాలను సంప్రదించాలని సూచించారు.

**తిరుపతి జిల్లా**

తిరుపతి జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్ మరియు ప్రైవేట్ (ఎయిడెడ్/అన్ఎయిడెడ్) పాఠశాలలు, అంగన్‌వాడీలు, జూనియర్ కళాశాలలకు నేడు సెలవు ప్రకటించబడింది. జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ సూచనల మేరకు, డివైఈఓలు, ఎంఈఓలు మరియు ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఈ సమాచారాన్ని వెంటనే తెలియజేయాల్సిందిగా ఆదేశించారు.

**ఉదయం 6.30 గంటలకు విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిక సందేశం**

అక్టోబర్ 23 ఉదయం 6:30 గంటలకు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఇచ్చిన సమాచారం ప్రకారం, ఉత్తర అండమాన్ తమిళనాడు మరియు పరిసర ప్రాంతాల్లో ఉన్న తీవ్ర అల్పపీడనం పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ, వాయుగుండంగా బలపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా, కర్నూలు, తిరుపతి జిల్లాలో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడవచ్చు. మిగతా జిల్లాల్లో కూడా కొన్నిచోట్ల పిడుగులతో కూడిన వర్షాలు సంభవించే అవకాశం ఉంది. ప్రజలు చెట్ల క్రింద నిలబడకూడదని, అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు.

## ఎరువులు అందుబాటులో ఉండాలి



అమరావతి : అద్దంకి నియోజక వర్గ పరిధిలోని రైతులకు ఎరువులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి వ్యవసాయ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో గురువారం నాడు మంత్రి గొట్టిపాటి, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. గతంలో నియోజకవర్గ పర్యటనల్లో భాగంగా కొందరు అన్నదాతలు తన దృష్టికి తీసుకు వచ్చిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. యూరియా, డీఏపీ వంటి ఎరువులు అవసరమైన అందరు రైతులకూ అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అదే విధంగా అధిక ధరలకు, బ్లాక్ లో ఎరువులు విక్రయించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రానికి సరిపడినంత యూరియా, డీఏపీను కేంద్రం నుంచి తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని అధికారులు అన్ని చర్యలూ చేపట్టారని వివరించారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో అన్నదాతలు నష్ట పోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. లిఖార్ల్మెంట్ ద్వారా ఎరువుల విక్రయాలను పెంచడానికి కూడా కృషి చేస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా వెల్లడించారు. ఖరీఫ్, రబీ సీజన్ లలో రైతులకు మరింత ఉపయుక్తంగా ఉండేలా, కేంద్రం నుంచి మార్కెట్ కు వచ్చే ఎరువుల శాతాన్ని ప్రైవేటు దుకాణదారుల కంటే ఎక్కువ పెంచాలని కేంద్రాన్ని కోరామని మంత్రి స్పష్టం చేశారు. అదే విధంగా వ్యవసాయ మార్కెట్ యార్డులకు వచ్చే పప్పుల ఆదాయాన్ని వాటి పరిధిలోని అవసరాలకు సంబంధిత పాలక వర్గాల ద్వారా వినియోగించేలా త్వరలోనే చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. దీని ద్వారా అన్నదాతలకు చెందిన చిన్న చిన్న సమస్యలు వెంటనే పరిష్కారమవుతాయని మంత్రి గొట్టిపాటి చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో రైతు ప్రభుత్వ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. సమీక్ష సమావేశ కార్యక్రమంలో అద్దంకి జిల్లా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### పెట్రో కెమికల్ రంగంలో

## ఏపీలో అపార అవకాశాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దక్షిణాసియాకు చేరువగా సుదీర్ఘ సముద్ర తీర ప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్... ఇంధన రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు అత్యంత అనుకూలమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ రంగంలో పెట్టుబడులకు ఏపీలో విస్తృతంగా అవకాశాలు ఉన్నాయని అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులకు వివరించారు. యూఏఈ పర్యటనలో భాగంగా రెండో రోజు గురువారం అబుదాబిలో అల్ మైరాహ్ ఐలాండ్‌లోని ఏడీఎన్ఓసీ ప్రతినిధులతో ఏడీఎన్ఓసీ గ్లోబల్ ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. ఈ భేటీలో పెట్రోకెమికల్, ఇంధన, ఎల్ఎన్జీ, గ్యాస్ ప్రాసెసింగ్, పోర్ట్ లాజిస్టిక్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అవకాశాలను గురించి చర్చించారు. కృష్ణపట్నం, మచిలీపట్నం, రామాయపట్నం, కాకినాడ వంటి పోర్టుల సమీపంలో పెట్రో కెమికల్, ఎనర్జీ రంగాల పెట్టుబడులకు అనువుగా ఉంటాయని సీఎం అన్నారు. ఏడీఎన్ఓసీ ఆంధ్రప్రదేశ్ మధ్య సాంకేతిక సహకారం పైనా స్పష్టమైన రోడ్‌మ్యాప్ సిద్ధం చేయాలని భేటీలో ఇరువురు నిర్ణయించారు.

**అబుదాబీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వైస్ చైర్మన్‌తోనూ భేటీ**

అబుదాబీ ఛాంబర్ వైస్ చైర్మన్ అహ్మద్ జాసిమ్ అల్ జాబీతో, జీ 42 సీఈఓ మాన్సూర్ అల్ మాన్సూరీతోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ఏపీ పయనిస్తోందని, రాజధాని అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సేవలు జనవరి నుంచి అందుబాటులోకి వస్తున్నాయని సీఎం తెలిపారు. విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో జరిగే భాగస్వామ్య సదస్సుకు రావాలని ఈ సందర్భంగా వారిని సీఎం ఆహ్వానించారు. కృత్రిమ మేధస్సు, క్లౌడ్ కంప్యూటింగ్, హెల్త్‌కేర్ రంగాల్లో నూతన ఆవిష్కరణలపై పనిచేస్తున్న జీ 42 అనుబంధ సంస్థను ఏపీ డేటా సెంటర్లు, ఇన్నోవేషన్ ల్యాబ్స్, స్మార్ట్ గవర్నెన్స్ టెక్నాలజీని రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు స్వాగతించారు.

**టెక్ కంపెనీల ప్రతినిధులతో నెట్వర్క్ లంచ్**

అనంతరం అబుదాబీలోని పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం నెట్వర్క్ లంచ్ సమావేశంలో పాల్గొంది. దీనిలో జీ 42 సీఈవో మనుకుమార్ జైన్, ఏడీఐఎస్ గ్లోబల్ హెడ్ లలిత్ అగర్వాల్, ఐహెచ్‌సీ సీఈవో అజయ్ భాటియా, డబ్ల్యూపీ బ్యాంక్ సీఈవో జయేష్ పటేల్, పొలారిస్ మార్కెట్ సీఈవో ఆయాష్ కపాని, బ్రుక్ఫిల్డ్ సీఈవో గౌరవ్ బిశ్వాస్, పాలన్ బజార్ గ్రూప్ సీఈవో యశ్ దవేయా, ఇన్ఫ్రా స్ట్రక్చర్ మార్కెట్ సీఈవో అమీనా, ఇన్సర్టెక్ సీఈవో అజూర్ ఖలీల్, జిబిఐ సీఈవో పంకజ్ గుప్తా, నూన్ సీఈవో ఫరాజ్ ఖలీద్, డెస్టినేషన్ సీఈవో ఆశిష్ కోషి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశానికి టెక్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దే లక్ష్యాన్ని వారికి వివరించారు.

# రాష్ట్రాభివృద్ధే మా లక్ష్యసాధన

● ఇందుకోసం కలిసి పనిచేద్దాం ● ఏఐ, సైబర్ సెక్యూరిటీ, ఐఓటీలలో నైపుణ్యాభివృద్ధి ● మీరంతా భాగస్వామ్యం వహిస్తే మరింత సులభతరం ● క్వాంటమ్ టెక్నాలజీ రీసెర్చ్‌కి సహకారం అవసరం ● యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్‌ను సందర్శించిన మంత్రి నారా లోకేష్



ఆస్ట్రేలియా (మెల్‌బోర్న్): రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ విశ్వవిద్యాలయం (యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్)ను సందర్శించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ (ప్రొఫెసర్ ఎమ్మా జాన్సన్, డిప్యూటీ వైస్ ఛాన్సలర్ (గ్లోబల్, కల్చర్ అండ్ ఎంగేజ్‌మెంట్) ప్రొఫెసర్ మైఖేల్ వెస్లీ, డీన్ ఆఫ్ అర్ట్స్ (ప్రొఫెసర్ జెన్నిఫర్ బాలింట్, డీన్ ఆఫ్ ఎడ్యుకేషన్ (ప్రొఫెసర్ మార్టిన్ డిక్సన్, డీన్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ ఐటీ (ప్రొఫెసర్ అంపలవనపిళ్లై (థాస్) నిర్మలథాస్, డీన్ ఆఫ్ సైన్స్ (ప్రొఫెసర్ మొయిరా ఓ'బ్రియన్ తదితర ఎగ్జిక్యూటివ్ లు లోకేష్ కు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా క్వాంటమ్ పరిశోధనలు, ఉపాధ్యాయ శిక్షణపై వర్సిటీ ఉన్నతస్థాయి బృందంతో మంత్రి లోకేష్ చర్చించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్ వైస్ ఛాన్సలర్ (ప్రొఫెసర్ ఎమ్మా జాన్సన్ మాట్లాడుతూ... 1853లో స్థాపితమైన మెల్‌బోర్న్ విశ్వవిద్యాలయం ఆస్ట్రేలియాలో అగ్రస్థానంలో ఉందని చెప్పారు. క్యూఎస్ ప్రపంచ విశ్వవిద్యాలయ ర్యాంకింగ్స్ 2025లో అంతర్జాతీయంగా 13వ స్థానాన్ని సంపాదించిందని తెలిపారు. ప్రస్తుతం 55వేల మందికి పైగా విద్యార్థులు తమ యూనివర్సిటీలో చదువుతున్నారని అన్నారు. పరిశోధన, విద్యా నాణ్యత, సామాజిక భాగస్వామ్యం రంగాల్లో పేరొందిన తమ విశ్వవిద్యాలయం... ఆవిష్కరణలు, ప్రపంచ భాగస్వామ్యాలు, స్థిరత్వం, సామాజిక ప్రభావం వంటి అంశాలపై దృష్టిసారించిందని తెలిపారు. మెల్‌బోర్న్ నగరంలో ఐదు క్యాంపస్‌ల ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తున్నాం. అంతర్జాతీయ సహకారంపై కేంద్రీకృతమైన ప్రపంచ వ్యూహంతో తాము ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. భారత్ లోని న్యూ ఢిల్లీలో మెల్‌బోర్న్ గ్లోబల్ సెంటర్ భాగస్వామ్యం, పరిశోధన, అనుసంధాన కార్యక్రమాలకు వ్యూహాత్మక కేంద్రంగా పనిచేస్తోంది. హిమాచల్ ప్రదేశ్ లోని శూలిని విశ్వవిద్యాలయం, భారత వ్యవసాయ పరిశోధన మండలి తో సహా ఐదుకు పైగా భారతీయ విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం కలిగి ఉన్నాం. భారతీయ విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు, పరిశ్రమ భాగస్వాములను అనుసంధానిస్తూ విద్య, సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సహిస్తున్నాం. భారతదేశంలో త్వరలో క్యాంపస్ లేకుండా స్థానిక భాగస్వామ్యాల ద్వారా ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్, మ్యూచువల్ డిగ్రీలు, సంయుక్త పరిశోధన కార్యక్రమాలను అందిస్తున్నట్లు వైస్ ఛాన్సలర్ ఎమ్మా జాన్సన్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, విశ్వవిద్యాలయాలతో కలిసి కృత్రిమ మేధ, సైబర్ సెక్యూరిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి అధునాతన సాంకేతికలపై స్థిరమైన పద్ధతుల్లో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను రూపొందించాలని కోరారు. క్వాంటమ్ టెక్నాలజీ రీసెర్చ్ కు సహకరించాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో రెన్యూవబుల్ ఎనర్జీ, వ్యవసాయం, ఆరోగ్య రంగాల్లో సంయుక్త పరిశోధనా కేంద్రాలను ఏర్పాటు చేసి రాష్ట్రాభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో భాగస్వామ్యం వహించండి. పంట దిగుబడులు, వాటర్ మేనేజ్ మెంట్, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను మెరుగుపరచడంపై ఏపీలోని ఆచార్య ఎన్ జి రంగా విశ్వవిద్యాలయంతో కలిసి పరస్పర సహకారంతో పరిశోధనలు నిర్వహించండి. స్థానిక సంస్థలను భాగస్వాములుగా చేసి డిజిటల్ హెల్త్ సొల్యూషన్స్, బెటర్ మెడిసిన్ ద్వారా ఆరోగ్య సేవలను మెరుగుపర్చేందుకు సహకారం అందించండి. స్మార్ట్ సిటీ ప్లానింగ్, వ్యర్థ నిర్వహణ, పునరుత్పాదక శక్తి రంగాల్లో నైపుణ్యాలను పంచి ఆంధ్రప్రదేశ్ పట్టణ అభివృద్ధి లక్ష్యాల సాధనకు మద్దతుగా నిలవాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఏపీలో హెరిటేజ్ టూరిజం అభివృద్ధికి సహకారం అందించండిలిక్రికెట్, హాకీల్లో ఉమ్మడి శిక్షణా శిబిరాలు, ఫ్రెండ్లీ మ్యాచ్ లు నిర్వహించడానికి విక్టోరియా టూరిజం, స్పోర్ట్స్ శాఖల మంత్రి స్టీవ్ డిమోపౌలోస్ తో లోకేష్ భేటీ ఆస్ట్రేలియా (మెల్‌బోర్న్): విక్టోరియా రాష్ట్ర పర్యాటక, టూరిజం, స్పోర్ట్స్ శాఖల మంత్రి స్టీవ్ డిమోపౌలోస్ ను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మెల్‌బోర్న్ లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... వారసత్వ పర్యాటకంలో విక్టోరియా ప్రపంచ ప్రసిద్ధి చెందింది. ఆంధ్రప్రదేశ్ లో పాపికొండలు, విశాఖ బీచ్ వంటి సుందరమైన ప్రదేశాలు ఉన్నాయి. గ్రేట్ ఓషన్ రోడ్ తరహా పర్యాటక బ్రాండింగ్ కు విక్టోరియా నైపుణ్యాన్ని ఏపీకి అందించండి. ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖతో కలిసి హెరిటేజ్ టూరిజం, మార్కెటింగ్, ఎకో సర్టిఫికేషన్ పై కలిసి పనిచేయండి. ఆంధ్రప్రదేశ్ లో 1053 కి.మీ.ల సువిశాల తీరం ఉంది. విక్టోరియా పోర్టు ఫిలిప్ బే ప్రాజెక్టు తరహాలో వాతావరణ సాంకేతికతను ఉపయోగించి ఏపీలో తీరప్రాంత స్థితిస్థాపకతపై ఉమ్మడి పరిశోధన, అభివృద్ధి (ఆర్ అండ్ డి) కార్యక్రమాలు చేపట్టండి. విక్టోరియా సస్టైనబుల్ ఏవియేషన్ కు చేయూతనిస్తున్న వ్యర్థాల నిర్వహణ, కార్బన్ న్యూట్రల్ టూరిజం తరహా ప్రాజెక్టులపై ఆంధ్రప్రదేశ్ తో కలిసి పనిచేయండి. విక్టోరియా మెల్‌బోర్న్ గ్రాండ్ ప్రిక్స్ తరహాలో ఆంధ్రప్రదేశ్ లో గ్లోబల్ ఈవెంట్ల నిర్వహణకు సహకారం అందించండి. ఏపీలోని ఈవెంట్ మేనేజ్ మెంట్ నిపుణులకు శిక్షణ కార్యక్రమాలు చేపట్టండి. ఆంధ్రప్రదేశ్/విక్టోరియాలలో క్రికెట్, హాకీ వంటి క్రీడలకు సంబంధించి ఉమ్మడి శిక్షణా శిబిరాలు, స్నేహపూర్వక మ్యాచ్ లు నిర్వహించండి. స్పోర్ట్స్ సైన్స్ పై ఏపీ-విక్టోరియా నడుమ స్టూడెంట్ ఎక్స్చేంజ్ కార్యక్రమాలకు సహకారం అందించండి. విక్టోరియా అడ్వెంచర్ టూరిజం కార్యక్రమాలు (అల్పైన్ నేషనల్ పార్క్) తరహాలో ఆంధ్రప్రదేశ్ లోని అరకు (ట్రెక్కింగ్), పులికాట్ (వాటర్ స్పోర్ట్స్) అభివృద్ధికి చేయూతనివ్వండి. విక్టోరియా సంస్థల ద్వారా అడ్వెంచర్ గైడ్స్/ రేంజర్ల సర్టిఫికేషన్, నైపుణ్యాభివృద్ధికి సహకారం అందించండి. విక్టోరియాలోని ఆఫ్ షోర్ విండ్, సోలార్ రెన్యూవబుల్ ప్రాజెక్టుల విజయవంతంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఏపీలో యువతకు గ్రీన్ జాబ్స్ పై స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలకు సహకారం అందించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## విజయనగరం మత్స్యకారులను రప్పిస్తున్నాం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సముద్రంలో వేటకు వెళ్లి, పొరపాటున బంగ్లాదేశ్ నేవీకి చిక్కిన విజయనగరం జిల్లాకు చెందిన 8 మంది మత్స్యకారులను దేశానికి తిరిగి తీసుకువచ్చే చర్యలను ప్రభుత్వం వేగవంతం చేసింది. బంగ్లాదేశ్ నావికాదళం మత్స్యకారులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం అందిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర విదేశాంగ మంత్రిత్వశాఖతో నిరంతరం సమన్వయం చేస్తూ, ఈ విషయంలో న్యూఢిల్లీలోని ఏపీ భవన్ ద్వారా అధికారిక చర్యలు జరుగు తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్ర విదేశీ వ్యవహారాలశాఖ జాయింట్ సెక్రటరీ బి. శ్యామ్ ని సంప్రదించి, కేసు పురోగతిపై వివరాలు తెలుసుకుంది. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం, మత్స్యకారులపై బంగ్లాదేశ్‌లో చార్జిషీట్ దాఖలు కాగా ఢాకాలోని భారత హైకమిషన్ ఏర్పాటు చేసిన ప్రత్యేక న్యాయ బృందం మత్స్యకారుల చట్టపరమైన సహాయాన్ని అందిస్తూ, వారి విడుదలకు కృషి చేస్తోంది. వారి తరపున కేసు వాదించడం కోసం అవసరమైన న్యాయ సహాయాన్ని అందించడంతో పాటు, బంగ్లాదేశ్ రాయబార కార్యాలయాన్ని కూడా సంప్రదించి అవసరమైన సహకారాన్ని అందించాలని ప్రభుత్వం కోరింది. విజయనగరం జిల్లాలోని బాధిత మత్స్యకార కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం సంప్రదిస్తూ, వారికి అన్ని రకాల సహాయాన్ని అందించడానికి కృషి చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కేంద్ర ప్రభుత్వంతో పాటు, విదేశాంగ మంత్రిత్వశాఖ అధికారులను సైతం నిరంతరం సంప్రదిస్తూ, మత్స్యకారులను త్వరితగతిన క్షేమంగా దేశానికి రప్పించేందుకు అవసరమైన అన్ని రకాల ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి.

## మరో మూడు నాలుగు రోజులు వర్షాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రాంతంలో ఆగ్నేయ బంగాళాఖాతంలో సముద్ర మట్టానికి సగటు 5.8 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. దీని ప్రభావంతో ఆగ్నేయ, తూర్పు మధ్య బంగాళాఖాతంలో శుక్రవారం నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. ఇది తదుపరి 24 గంటల్లో పశ్చిమ-ఉత్తర పశ్చిమ దిశగా కదులుతూ మరింత బలపడే అవకాశం ఉందని వెల్లడించింది. ప్రస్తుతం విస్తృతంగా వర్షాలు పడుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# 1వ తేదీ నుంచి డి.డి.ఓ. కార్యాలయాలు ప్రారంభం

● పంచాయతీల పాలన సంస్కరణల ఫలితాలు ప్రజలకు అందించాలి ● పంచాయతీరాజ్ అధికారులకు ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ ● గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ పాలనాపరమైన సంస్కరణలు తీసుకువచ్చామని, వాటి ఫలాలు ప్రజలకు సక్రమంగా అందించే బాధ్యత ఉద్యోగులపై ఉందని రాష్ట్ర ఉప ముఖమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

నవంబర్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రాంతీయ అభివృద్ధి అధికారులు (డి.డి.ఓ.) కార్యాలయాలు ప్రారంభించాలని ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం పంచాయతీరాజ్ ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. క్లస్టర్ విధానం రద్దు చేసి 13,351 గ్రామ పంచాయతీలను స్వతంత్ర యూనిట్లు చేయడం ద్వారా గ్రామీణులకు మెరుగైన సేవలు అందించే వెసులుబాటు తీసుకువచ్చామని ఉప ముఖ్యమంత్రివర్యులు చెప్పారు. పల్లెల్లో కనీస మౌలిక వసతుల కల్పనకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పంచాయతీలు, గ్రామీణాభివృద్ధికి నిధులు సమకూరుస్తున్నామని తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులతోపాటు పంచాయతీలు ఆర్థిక స్వయం ప్రతిపత్తి సాధించే విధంగా సరికొత్త ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. నిధులు సమకూర్చడంలోను, పాలనాపరమైన సంస్కరణల్లోనూ కూటమి ప్రభుత్వం ఎంతో సానుకూల దృక్పథంతో ఉందనీ... ఆ ఫలితాలు ప్రజలకు చేర్చి పల్లెల అభివృద్ధిలో ఉద్యోగులు క్రియాశీలక బాధ్యత తీసుకోవాలన్నారు. నిధుల వినియోగం, పాలన సంస్కరణల అమలుపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు సమీక్షలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. పల్లె పండగ 2.0 ద్వారా గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి ప్రణాళిక అందించాలని ఆదేశించారు.

# పదవ తరగతి ఉర్దూ విద్యార్థులకు స్టడీ మెటీరియల్

● నంద్యాలలో ఆవిష్కరణ ● పోటీ పరీక్షలకు శిక్షణ ● మైనారిటీల విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు - మంత్రి ఫరూక్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా ఉర్దూ మీడియం లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మైనారిటీ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో స్టడీ మెటీరియల్ ను విడుదల చేశారు. సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సి ఈ డి ఎం ) ఆంధ్రప్రదేశ్ శాఖ రూపొందించిన ఉర్దూ మీడియం పదవ తరగతి స్టడీ మెటీరియల్ ను రాష్ట్ర న్యాయ మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గురువారం నంద్యాలలో ఆవిష్కరించారు. సిఈడిఎం సంచాలకుడు (ఎఫ్ఏసి), రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ వీసీ,ఎండి యాకుబ్ భాష అధ్యక్షతన స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మైనారిటీ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ, పదవ తరగతి పాస్ అయితే జీవితం కూడా సగం పాస్ అయినట్లేనని అందువలన ప్రతి ఒక్క విద్యార్థి పదవ తరగతి పాస్ కావాలనే సంకల్పంతో నిష్ణాతులచే స్టడీ మెటీరియల్ రూపొందించడం జరిగిందని అన్నారు. మైనారిటీలకు ఉన్నత విద్యతో పాటు, యు పి ఎస్ సి, ఏపీపీఎస్సీ, టెట్, నీట్, డీఎస్సీ లాంటి ఉద్యోగ పోటీ పరీక్షలకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ తో కూడిన చర్యలను అమలు చేస్తున్నదని అన్నారు. మైనారిటీ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా సిఈడిఎం కేంద్రాల ద్వారా మైనారిటీ విద్యార్థులకు ఉచిత విద్య,ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఉర్దూ విద్యార్థుల కోసం రూపొందించిన స్టడీ మెటీరియల్ ను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ఉన్న ఉర్దూ పదవ తరగతి విద్యార్థులకు సిఈడియం ద్వారా పంపుతున్నట్లు, అందుకు తగిన ఏర్పాట్లను వేగవంతం చేయాలని సంచాలకుడు యాకూబ్ భాషను మంత్రి ఫరూక్ ఆదేశించారు. రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా బడ్జెట్లో అధిక ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు, మౌలిక వసతులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా మైనారిటీ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి ఫరూక్ ఆకాంక్షించారు. సిఈడిఎం సంచాలకుడు యాకుబ్ భాష మాట్లాడుతూ మైనారిటీ మంత్రి ఫరూక్ ప్రత్యేక చొరవతో పబ్లిక్ పరీక్షలకు ఆరు నెలల ముందుగానే ఉర్దూ స్టడీ మెటీరియల్ ను రూపొందించడం జరిగిందని, నవంబర్ 5వ తేదీ లోపు




రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ఉన్న ఉర్దూ పదవ తరగతి విద్యార్థులకు పంపిణీ చేస్తామన్నారు. అనంతరం నంద్యాల అసెంబ్లీ పరిధిలో ఉర్దూ మీడియం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పుస్తకాలను మంత్రి ఫరూక్ చేతుల మీదుగా సిఈడిఎం అధికారులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి, జిల్లా ఉర్దూ పాఠశాలల తనిఖీ అధికారి అస్మద్దీన్, పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజధానిలోని ప్రతీ గ్రామం అభివృద్ధి

● గ్రామాల్లో రూ.904 కోట్లతో మౌలికవసతులు ● స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ● భూ సమీకరణకు సహకరించకపోతే భూ సేకరణ ● సిఆర్డిఏ కమిషనర్ కె.కన్నబాబు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజారాజధాని అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన రైతులతో నిర్వహించే "సిఆర్డిఏ గ్రామదర్శిని" కార్యక్రమం కురగల్లు గ్రామంలో జరిగింది. కార్యక్రమంలో కమిషనర్ కె.కన్నబాబు, అడిషనల్ కమిషనర్ ఏ.భార్గవతేజ, ఇతర అధికారులు పాల్గొన్నారు. రాజధాని రైతులు, భూయజమానుల సమస్యల పరిష్కారం కోసమే గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశాలలో రైతులు, స్థానికులు చెప్పిన ప్రతి సమస్యను సిఆర్డిఏ పరిష్కరిస్తుందని కమిషనర్ తెలిపారు. గ్రామస్తులు ఇచ్చిన అర్జీలను పరిష్కారం పోర్టల్లో నమోదు చేసి సమస్య పరిష్కారమయ్యే వరకు కృషి చేస్తామన్నారు. గ్రామంలోని రైతులు ల్యాండ్ పూలింగ్ ప్రక్రియలో తాము ఎదుర్కొంటున్న సమస్యల గురించి కమిషనర్ కి వివరించారు. గ్రామకంఠాలు, నెగోషియేటెడ్ సెటిల్మెంట్ పాలసీ, ఇ13 రహదారి నిర్మాణంలో ఎదుర్కొంటున్న సమస్యలు, స్థానికంగా మౌలిక వసతుల అభివృద్ధి తదితర అంశాలపై రైతులు, స్థానికులు చెప్పిన పలు సమస్యలను సావధానంగా విన్న కమిషనర్ కొన్ని సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. స్థానిక రైతులు వెల్లడించిన అంశాలపై క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే సిఆర్డిఏ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. రాజధాని గ్రామాలలో రూ.904 కోట్లతో మౌలికవసతులు అభివృద్ధి చేసేలా %ణా=% సిద్ధం చేస్తున్నామన్నారు. రైతులకిచ్చిన రిటర్నబుల్ ప్లాట్లలో సాధ్యమైనంత త్వరగా అభివృద్ధి పనులు పూర్తి చేసి రైతులకు అందజేస్తామన్నారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సిఆర్డిఏ సామాజిక సంక్షేమ విభాగం ఆధ్వర్యంలో జాబ్ మేళాలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, స్థానిక యువత వాటిని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ గారు సూచించారు. గ్రామదర్శినిలో సిఆర్డిఏ కమిషనర్ గారు సమస్యలను పరిష్కరించే విధానంపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. రిటర్నబుల్ ప్లాట్లు పొందిన రైతులు రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కమిషనర్ కోరారు.

రాజధాని అభివృద్ధి కొరకు భూసమీకరణ కింద భూములు అందజేయని పక్షంలో



భూసేకరణ విధానం అమలు చేస్తామని కమిషనర్ పేర్కొన్నారు. అమరావతి నిర్మాణంలో రైతులు, భూయజమానులు ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని కమిషనర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

కమిషనర్ , సిఆర్డిఏ అధికారుల విజ్ఞప్తికి గ్రామస్తుల నుంచి సానుకూల స్పందన లభించింది. గ్రామసభలో డైరెక్టర్- ల్యాండ్స్(క్యాపిటల్ సిటీ) వసంతరాయుడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. శేషిరెడ్డి, సామాజిక సంక్షేమ విభాగ గ్రూప్ డైరెక్టర్ వి.రాములు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే(ఎల్.ఏ) ఎస్.రవీంద్రప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్ జగన్

● గూగుల్పై జగన్వి గాలి మాటలు ● వాటిని అతని కుటుంబం కూడా నమ్మదు ● పార్ట్ టైమ్ విజిటర్గా మారి ప్రభుత్వంపై విషం చిమ్మడం హాబీ అయ్యింది ● జగన్ చేసిన ఆరోపణల్లో ఒక్క ఆధారం కూడా లేదు : మంత్రి అనగాని సత్యప్రసాద్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి రెండు గంటల సేపు ప్రెస్ మీట్ పెట్టి ఒక్క ఆధారం చూపకుండా రాష్ట్ర ప్రజల సమయాన్ని వృథా చేశారని రెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. అందుకు జగన్ సిగ్గుపడాలని అన్నారు. నిజం చెపితే తల వెయ్యి చెక్కలు అవుతుందని జగన్ కు శాపం ఉన్నట్లు ఉందని అన్నారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి జీవితమంతా అబద్ధాలు చెప్పడంతోనే సాగిందని, వైసీపీ పార్టీ అబద్ధాల పునాదులపై పుట్టిన పార్టీ అని తీవ్రంగా విమర్శించారు. లండన్ నుంచి వచ్చి బెంగళూరులో విశ్రాంతి తీసుకుని, 'పార్ట్ టైం విజిటర్' లా తాడేపల్లికి వచ్చి, ఒక్క ఆధారం కూడా లేకుండా ఎవరో ఇచ్చిన స్క్రిప్టును రెండు గంటలు చదివారని ఎద్దేవా చేశారు. గూగుల్ తీసుకురావడంలో తమ ప్రమేయం ఉందని చెప్పుకోవడం 'హాస్యాస్పదమని ఈ మాటలు ఆయన కుటుంబ సభ్యులు కూడా నమ్మరని విమర్శించారు. బాబాయ్ హత్య జరిగినప్పుడు మొదట గుండెపోటు అని చెప్పి, తర్వాత సీబీఐ విచారణ కోరి, 2019లో అధికారంలోకి వచ్చాక పట్టించుకోలేదన్నారు. జగన్ అనుచరులే చేశారని సీబీఐ నిర్ధారిస్తే అధికారులను విచారణకు రానివ్వకుండా తరిమేశారని, ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి కూడా సొంత బాబాయ్ కేసులో హంతకులను శిక్షించలేకపోయారని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు గారి ఇంట్లో 'పింక్ డైమండ్' ఉందని కోర్టులో అఫిడవిట్ వేసి తర్వాత అసలు లేదని వారి నాయకులే చెప్పి, కోర్టు నుంచి విత్డ్రా చేసుకోవడం అబద్ధాల రాజకీయాలకు నిదర్శనం అని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో కల్తీ మద్యం తయారు చేస్తూ సొమ్ము చేసుకున్నారని దీని కారణంగా దాదాపు 30 వేల మంది మరణించారని, 3 లక్షల మంది ఆసుపత్రి పాలయ్యారని నివేదికలు ఉన్నాయని ఆధారాలతో సహా చూపిస్తున్నామని తెలిపారు. 'కల్తీకి బ్రాండ్ అంబాసిడర్ జగన్మోహన్ రెడ్డి అని ఘాటుగా విమర్శించారు. బలహీన వర్గాలను వేధించడం జగన్ డీఎన్ఏలో ఉందని, గతంలో జరిగిన అనేక కేసుల్లో (ఉదా: సుధాకర్ బాబు నుంచి సలామ్ వరకు) తప్పు చేసిన వారిని కాపాడారని ఆరోపించారు. జగన్ మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలపై కోపం ఉందని, పెట్టుబడులు, ఉద్యోగాలు రాకుండా రాష్ట్రంలో అనిశ్చితిని సృష్టించేందుకు అబద్ధాలు చెప్తున్నారని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు నాయుడు (యూఏఈ), నారా లోకేష్ (ఆస్ట్రేలియా) డబుల్ ధమకాలా పర్యటనలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం, యువతకు ఉద్యోగాల కోసం పెట్టుబడులు తీసుకురావడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. కానీ జగన్ రెడ్డి లండన్ కు ఎందుకు వెళ్లాడో...ఎక్కడెక్కడ తిరిగాడో ఎవ్వరికీ తెలియదని, తన ఆస్తులు కాపాడుకోవడానికి వెళ్లడేమోననే అనుమానం కల్గుతుందని అన్నారు. సిబీఐకి తన తప్పుడు ఫోన్ నెంబర్ ఎందుకిచ్చారో జగనే చెప్పాలని అన్నారు. నకిలీ మద్యంపై ఉక్కుపాదం మోపుతున్నామని, తప్పు చేసిన జయచంద్రారెడ్డి, జనార్ధన్ రావు ఎవరైనా శిక్షార్హులేనని అని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఉన్న '%జీ% బ్రాండ్స్' (సెలబ్రేట్, గ్రీన్ ఛాయిస్, రాయలసీమ, ఛాంపియన్, ఓల్డ్ టైమర్) చెక్ చేయించగా వాటిలో 'వాల్కెనిన్' అనే ప్రమాదకర రసాయనం ఉన్నట్లు తేలిందని, దీని వల్లే గతంలో 30 వేల మరణాలు సంభవించాయని ఆరోపించారు. క్యూఆర్ కోడ్ను స్కాన్ చేస్తే మద్యం ఎక్కడ తయారవుతుందో, డిస్టిలరీ వివరాలు వస్తాయని, ఈ విధానం ద్వారా నకిలీ మద్యాన్ని అరికడతామని వివరించారు. గంజాయి రహిత, డ్రగ్స్ రహిత, నకిలీ మద్యం లేని రాష్ట్రంగా చేయాలని పనిచేస్తున్నామని తెలిపారు. మోదీ గారి ఆశీస్సులు, పవన్ కళ్యాణ్ గారి ఆలోచనలు, చంద్రబాబు నాయుడు గారి కృషి, లోకేష్ గారి పర్యటనల ద్వారా పెట్టుబడిదారులు వస్తున్నారని, విశాఖపట్నం ఐటీ హబ్గా, తిరుపతి ఎలక్ట్రానిక్ హబ్ గా, బెంగళూరు/ఓర్వకల్లు ఏరోస్పేస్ జోన్గా అభివృద్ధి చేయాలనే తపనతో ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. ఆధారాలు లేకుండా బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని, లేదంటే తప్పుడు ప్రచారం చేసే పత్రికలపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలో అర్గనైజ్డ్ గా ఎక్కడ జూదం జరుగుతున్నా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రేపల్లెలో గానీ, ఇంకెక్కడైనా, ఎవరు తప్పు చేసినా గానీ కూటమి ప్రభుత్వం వదలి పెట్టదని అన్నారు. రేపల్లెలో జూదంపై 2022లో తాను అప్పటి సీఎం జగన్ కు లేఖ రాస్తే ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. రేపల్లె నియోజకవర్గ ప్రజలు తనను కుటుంబ సభ్యుడిగా చూస్తారని, 'రేపల్లె డాన్' అనే మాటలు అవాస్తవమని అలాంటి పనులు తాను చేయనని పేర్కొన్నారు. తాను చంద్రబాబు నాయుడు గారి శిష్యుడిగా రాష్ట్ర అభివృద్ధిలో భాగమవుతానని స్పష్టం చేశారు.

# సిఎస్తో నీతి ఆయోగ్ సిఇఓ భేటీ

● తీర ప్రాంతాల్లో మరింత అభివృద్ధి ● పూర్వోదయ పథకం అమలులో ఏపీ ఫస్ట్ ● వేగంగా విశాఖపట్నం గ్రోత్ హబ్ పనులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పూర్వోదయ పథకం మరియు విశాఖపట్నం గ్రోత్ హబ్ పై గురువారం ఎపి సచివాలయంలో నీతి ఆయోగ్ సిఇఓ బివిఆర్ సుబ్రహ్మణ్యం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తో సమావేశమై చర్చించారు. ఈసందర్భంగా నీతి ఆయోగ్ సిఇఓ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దేశ తూర్పు తీరంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రపదేశ్ ముందుందని పూర్వోదయ పథకం ద్వారా తీరప్రాంతంలో మరింత అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో పలు ఓడరేవులు ఉన్నప్పటికీ ప్రత్యేకంగా ఒక కంటైనర్ మెగాపోర్టు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆదిశగా తగిన ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి సూచించారు. అదే విధంగా రానున్న చీఫ్ సెక్రటరీల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి తీసుకుంటున్న వినూత్న పథకాలపై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చేందుకు వీలుగా తగిన నివేదికను సిద్ధం చేసుకోవాలని సిఎస్ విజయానంద్ కు ఆయన సూచించారు. అనంతరం విశాఖపట్నం, అమరావతి, తిరుపతి గ్రోత్ కారిడార్ల ఏర్పాటు తద్వారా జరిగే అభివృద్ధి ప్రయోజనాలపై ఆయన చర్చించారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ విశాఖపట్నం గ్రోత్ హబ్ పనులు వేగవంతం చేసేందుకు ప్రత్యేకంగా ఒక అధికారిని ఇన్చార్జిగా నియమించడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులను వేగవతంగా ముందుకు తీసుకువెళ్ళడం తోపాటు అనేక నూతన ప్రాజెక్టులు, పరిశ్రమలు ఏర్పాటు అయ్యేలా ప్రభుత్వం పెద్దఎత్తున ప్రయత్నాలు చేస్తోందని వివరించారు. కేంద్రం నుండి వివిధ ప్రాజెక్టులు, పథకాలకు సకాలంలో తగిన నిధులు మంజూరు అయ్యేలా కృషి చేయడం జరుగుతోందని కేంద్రం నుండి తగిన నిధులు మంజూరు అయ్యేలా నీతి ఆయోగ్ సిఫార్సు చేయాలని సిఎస్ విజయానంద్ నీతి ఆయోగ్ సిఇఓ సుబ్రహ్మణ్యంకు విజ్ఞప్తి చేశారు. కాగా పూర్వోదయ అనేది దేశ తూర్పుతీరంలోని ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా, పశ్చిమ బెంగాల్, ఝార?ండ్, బీహార్ ఐదు రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఒక వినూత్న పథకం. ఇది సాంస్కృతిక వారసత్వం మరియు సహజ వనరులను ఉపయోగించుకోవడం, కొత్త మౌలిక సదుపాయాలను సృష్టించడం, ఉపాధిని సృష్టించడం మరియు స్థిరమైన ఆర్థికవృద్ధిని ప్రోత్సహించడం ద్వారా తూర్పు భారతదేశాన్ని జాతీయ పురోగతికి కీలకమైన చోదకంగా మార్చాలనే లక్ష్యంతో పూర్వోదయ పథకాన్ని చేపట్టడం జరిగింది. దీనిద్వారా పెద్దఎత్తున రహదారులు వంతెనలు, విమానాశ్రయాలు, విద్యుత్ ప్లాంట్లు వంటి ముఖ్యమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టడం జరుగుతుంది. ఈ ప్రాజెక్టులు ప్రాంతీయ కనెక్టివిటీని మెరుగుపరచడానికి, పారిశ్రామికాభివృద్ధికి మరింత దోహద చేస్తాయి. అంతేగాక పూర్వోదయ విద్యా మరియు నైపుణ్య-అభివృద్ధి సంస్థలను బలోపేతం చేయడానికి ప్రాధాన్యత ఇస్తుంది. అర్హత కలిగిన శ్రామిక శక్తిని సిద్ధం చేయడానికి ఐఐటి ఇతర నైపుణ్య-శిక్షణా కేంద్రాల్లో సామర్థ్య విస్తరణ కూడా దోహదపడుతుంది. సూర్వోదయ పథకం వ్యవసాయం మరియు అనుబంధ రంగాల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు, ఉద్యోగ అవకాశాలు, నైపుణ్యాభివృద్ధిని పెంపొందిస్తుంది. అంతేగాక పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుకు మద్దతు ఇవ్వడం తోపాటు పెట్టుబడులను ప్రోత్సహిస్తూ వ్యవసాయం, మత్స్య సంపద వంటి రంగాల్లో విలువ జోడింపును ప్రోత్సహిస్తుంది. సమతుల్య ప్రాంతీయ అభివృద్ధి సమ్మిళిత వృద్ధిని



ప్రోత్సహిస్తుంది మరియు భారతదేశం అంతటా ఆర్థిక అసమానతలను తగ్గిస్తుంది. మెరుగైన కనెక్టివిటీ మరియు పారిశ్రామిక సామర్థ్యం తూర్పు రాష్ట్రాలను ఎగుమతులు మరియు స్థిరమైన ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రాలుగా ఉంచుతాయి. అదే విధంగా తూర్పు భారతదేశంలో స్థిరమైన అభివృద్ధి వైపు పూర్వోదయ ఒక ముఖ్యమైన ముందడుగా చెప్పవచ్చును.

సమానమైన వృద్ధిని సృష్టించడం మరియు తూర్పు భారత దేశాన్ని శక్తివంతమైన ఆర్థిక శక్తి కేంద్రంగా మార్చడంలో కీలకపాత్ర పోషిస్తుంది. మౌలిక సదుపాయాలు, విద్య మరియు ఆర్థిక సాధికారతలో కొనసాగుతున్న పెట్టుబడులతో 2047 నాటికి వికసిత్ భారత్ అనగా అభివృద్ధి చెందిన భారతదేశంగా మారే ప్రయాణంలో పూర్వోదయ పథకం తూర్పు తీర ప్రాంతంలో ఒక కీలక పాత్ర పోషించనుంది.

ఈసమావేశంలో నీతి ఆయోగ్ అదనపు సిఇఓ పార్ధసారధి రెడ్డి, రాష్ట్ర ఆర్థిక, ప్రణాళికల శాఖల ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్, విద్యాశాఖ కార్యదర్శి కె.శశిధర్, ఆర్థికశాఖ కార్యదర్శి వినయ్ చంద్, ప్రణాళికాశాక జెఎస్ అనంత శంకర్, నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండి జి.గణేశ్ కుమార్ పాల్గొన్నారు.

## ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులు పెట్టండి

● రాష్ట్రంలో కోకో ఉత్పత్తి బాగుంది...చాక్లెట్ పరిశ్రమ స్థాపించండి ● అబుదాబీ పారిశ్రామిక వేత్తలతో వరుస భేటీల్లో సీఎం చంద్రబాబు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : యూఏఈలోని రెండోరోజు పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు అబుదాబిలోని వివిధ పారిశ్రామికవేత్తలతో వన్ టూ వన్ సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టడానికి ఏయే ప్రాంతాలు అనుకూలంగా ఉంటాయనే అంశాలను పారిశ్రామికవేత్తలకు వివరించారు. ఫుడ్ ప్రాసెసింగ్, ఎనర్జీ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. అపెక్స్ ఇన్వెస్ట్మెంట్స్, మస్దార్, అగ్తియా గ్రూప్, లులు గ్రూప్ వంటి సంస్థలకు చెందిన ప్రతినిధులతో సీఎం చంద్రబాబు విడివిడిగా భేటీ అయ్యారు. ఎనర్జీ రంగంలో పెట్టుబడులు పెట్టాలని అపెక్స్ ఇన్వెస్టిమెంట్ ఛైర్మన్ ఖలీఫా ఖౌరీ, మస్దార్ సీఈఓ మొహమ్మద్ జమీల్ అల్ రమాహీని ముఖ్యమంత్రి కోరారు. విశాఖలో అతి పెద్ద గూగుల్ డేటా సెంటర్ వస్తున్న నేపథ్యంలో గ్రీన్ ఎనర్జీపై ఫోకస్ పెట్టామని అపెక్స్, మస్దార్ సంస్థల ప్రతినిధులకు సీఎం వివరించారు. ఈ క్రమంలో బ్యాటరీ స్టోరేజ్ రంగంలో పెట్టుబడులపై అపెక్స్ ప్రతినిధులు చర్చించారు. సూపర్ కెపాసిటర్స్ రంగంలో పేరొందిన అపెక్స్ సంస్థను ఆ రంగంలో పెట్టుబడులు పెట్టాలని సీఎం ఆహ్వానించారు. ఈ మేరకు సూపర్ కెపాసిటర్ ఉత్పత్తులను రాష్ట్రానికి పంపాలని అపెక్స్ ప్రతినిధులను సీఎం కోరిన మీదట...సూపర్ కెపాసిటర్ ప్రొడెక్టును పంపేందుకు అపెక్స్ ప్రతినిధులు అంగీకరించారు. ఇక ఆతిథ్య రంగంలోనూ పెట్టుబడులు పెట్టాలని ఎపెక్స్ సంస్థను సీఎం ఆహ్వానించారు. సౌర, పవన, గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టాలని మస్దార్ సీఈఓను చంద్రబాబు ఆహ్వానించారు. ఇక అగ్తియా గ్రూప్ సీఈఓతో సల్మీన్ అలమేరీ, లులు గ్రూప్ ఛైర్మన్ యూసఫ్ అలీతో జరిపిన వేర్వేరు భేటీల్లో ఫుడ్ ప్రాసెస్ రంగంలో పెట్టుబడులు పెట్టాలని ఆ రెండు సంస్థలను సీఎం ఆహ్వానించారు. ఏపీలో కోకో ఉత్పత్తి బాగుంటుందని... తమ దగ్గర చాక్లెట్ పరిశ్రమ పెట్టే అంశంపై ఆలోచన చేయాలని ముఖ్యమంత్రి అగ్తియా గ్రూప్ కు సూచించారు. అలాగే గల్ఫ్ దేశాల నుంచి పారిశ్రామిక వేత్తలను తీసుకుని విశాఖ పెట్టుబడుల సదస్సుకు రావాలని సీఎం ఆహ్వానించారు.

## ఫార్మసీ, పారామెడికల్ కోర్సుల్లో పాఠ్య ప్రణాళికల అభివృద్ధి

● గ్రామీణ ఆరోగ్య సంరక్షణ, తాగునీటి సరఫరాపై ఉమ్మడి పరిశోధనలు ● టాస్మానియా యూనివర్సిటీ ప్రతినిధులతో మంత్రి నారా లోకేష్ భేటీ



ఆస్ట్రేలియా (మెల్బోర్న్): యూనివర్సిటీ ఆఫ్ టాస్మానియాను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. మంత్రి లోకేష్ కు యూనివర్సిటీ డిప్యూటీ వైస్ ఛాన్సలర్ (అకడమిక్) ప్రొఫెసర్ నటాలీ బ్రౌన్, స్కూల్ ఆఫ్ ఫార్మసీ అండ్ ఫార్మకాలజీ అధిపతి ప్రొఫెసర్ గ్లెన్ జాకబ్సన్ లు లోకేష్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టాస్మానియా విశ్వవిద్యాలయ డిప్యూటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నటాలి బ్రౌన్ మాట్లాడుతూ... తమ యూనివర్సిటీకి టాస్మానియా, హెూబర్ట్, లాన్సెస్టన్, సిడ్నీలలో క్యాంపస్ లు ఉన్నాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా టాప్ 2% లో టాస్మానియా ఉంది, యూనివర్సిటీలో మొత్తం 40వేలమందికి పైగా విద్యనభ్యసిస్తుండగా, అందులో 15వేలమంది అంతర్జాతీయ విద్యార్థులు. ఆస్ట్రేలియా క్లైమటిక్ యాక్షన్ (ది ఇంపాక్ట్ ర్యాంకింగ్), మెరైన్/అంటార్కిటిక్ సైన్స్, ఓషనోగ్రఫీలో ప్రపంచవ్యాప్తంగా తమ యూనివర్సిటీ నెం.1 స్థానంలో ఉందని చెప్పారు. ఫార్మసీ, నర్సింగ్ గ్రామీణ ఆరోగ్యం, వ్యవసాయ రంగాల్లో వివిధ కోర్సులు నిర్వహిస్తున్నాం. గత ఏడాది మా యూనివర్సిటీలో 1500 మంది భారతీయ విద్యార్థులు ఐటి, ఇంజనీరింగ్, హెల్త్ సైన్స్, బిజినెస్ కోర్సుల్లో చేరారు. భారతీయ విద్యార్థులకు టాస్మానియన్ ఇంటర్నేషనల్ స్కాలర్ షిప్ లు అందిస్తున్నాం. రెన్యువబుల్ ఎనర్జీ, వాతావరణ స్థితిస్థాపకతపై ఐఐటిలతో కలసి ఉమ్మడి ప్రాజెక్టులు చేపట్టాం. భారతీయ విశ్వవిద్యాలయాలతో కలసి ఇంజనీరింగ్ క్రెడిట్ ట్రాన్స్ ఫర్స్ వంటి పాత్ వే కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. భారతీయ విద్యార్థులకు టాస్మానియన్ పరిశ్రమల్లో ఇంటర్న్ షిప్ కల్పిస్తున్నాం. మా యూనివర్సిటీలో విద్యనభ్యసించిన 5వేలమందికిపైగా పూర్వవిద్యార్థులు ఇన్ఫోసిస్, టిసిఎస్, అపోలో హాస్పటల్స్ వంటి సంస్థల్లో కీలకస్థానాల్లో పనిచేస్తున్నారు. నర్సింగ్ విద్యకు సంబంధించి కేరళలతో పలు భారత రాష్ట్రాలతో అవగాహన ఒప్పందాలు చేసుకున్నామని డిప్యూటీ వైస్ ఛాన్సలర్ నటాలీ బ్రౌన్ తెలిపారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా (ఆస్ట్రేలియాలో అమలు చేస్తున్న కఠిన అక్రిడేషన్ వ్యవస్థల తరహాలో) ఆంధ్రప్రదేశ్ లో ఫార్మసీ, పారామెడికల్ కోర్సుల్లో పాఠ్య ప్రణాళికల అభివృద్ధికి సహకారం అందించండి. ఆయా కోర్సులకు సంబంధించిన శిక్షణలో డిజిటల్ హెల్త్ టూల్స్ (ఏఐ, టెలిమెడిసిన్) అనుసంధానించండి. ఆంధ్రప్రదేశ్ లోని వైద్య కళాశాలలు, స్కిల్ యూనివర్సిటీకి టాస్మానియా వర్సిటీ ఫార్మా/ హెల్త్ కే నెట్ వర్క్ ను అందించి పరిశ్రమ భాగస్వామ్యాలకు సహకరించండి. గ్రామీణ ఆరోగ్య సంరక్షణ, తాగునీటి సరఫరాపై ఎపిలోని గిరిజన ప్రాంతాలు, టాస్మానియా మారుమూల కమ్యూనిటీలపై దృష్టిసారిస్తూ ఉమ్మడి పరిశోధనలు నిర్వహించండి. ఎపిలోని నర్సింగ్, ఫార్మసీ విద్యార్థుల కోసం స్టూడెంట్/ఫ్యాకల్టీ ఎక్స్చేంజి కార్యక్రమాలు చేపట్టండి. ఎపిలో జర్మన్ భాష ఆధారిత నర్సింగ్ ప్రోగ్రామ్ మాదిరిగా ఆస్ట్రేలియా మా విద్యార్థుల ప్లేస్ మెంట్ కోసం స్కిల్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ లను నిర్వహించండి. ఆస్ట్రేలియా అర్హతలకు అనుగుణంగా ఎపి ఫార్మసీ విద్యార్థుల స్కిల్ సర్టిఫికేషన్స్ ను బెంచ్ మార్కు చేయాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు.

## భారీ వర్షాలపై జిల్లాల కలెక్టర్లతో హెూం మంత్రి టెలి కాన్ఫరెన్స్




ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత టెలి కాన్ఫరెన్స్ను నిర్వహించారు. ఆగ్నేయ తూర్పు మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్లకు వివరించారు. ఏపీ ఎస్డిఎంఏ ఎండి ప్రకార్ జైన్ నేతృత్వంలో పూర్తి అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో మరో నాలుగు రోజులపాటు విస్తారంగా వర్షాలు పడే సూచన ఉన్న నేపథ్యంలో సంబంధిత అధికారులను పూర్తి అప్రమత్తం చేయాలన్నారు. వర్ష ప్రభావిత ప్రాంతాలలో ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు సమాచారాన్ని స్వీకరించాలని తెలిపారు. మండల కేంద్రాలలో కంట్రోల్ రూమ్స్ లో రెవెన్యూ ఇరిగేషన్ ఆర్డబ్ల్యూఎస్ విద్యుత్ శాఖ అధికారులను ఉంచాలని ఆదేశించారు. ఎక్కడైనా గండ్లు పడే అవకాశం ఉందనుకుంటే ఇసుక బస్తాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రమాదకరమైన పరిస్థితులు రాకముందే పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. సహాయ చర్యలకు ఎన్డీఆర్ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అధికారులు పూర్తిస్థాయిలో వారికి సహకరించాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పొంగి పొర్లే వాగులు కాలువలు రోడ్డు దాటే ప్రయత్నం చేయరాదని సూచించారు.

సూర్య
విజయవాడ
శుక్రవారం
24 అక్టోబర్ 2025
4
సంపాదకీయం
editpage@suryaa.com

## ఎట్టకేలకు ట్రంప్ దిగాడా?

భారతదేశం మరియు అమెరికా మధ్య భారతీయ వస్తువులపై సుంకాలను 16 శాతం వరకు తగ్గించేందుకు జరుగుతున్న వాణిజ్య చర్చల వార్తలు, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరించిన 'సుంకాల యుద్ధం' విధానం నుండి ఆయన వెనక్కి తగ్గుతున్న సంకేతంగా పరిగణించవచ్చా అనే ప్రశ్న ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఈ తగ్గింపు ప్రతిపాదన కేవలం ఆర్థికపరమైన నిర్ణయంగా కాకుండా, అమెరికా యొక్క ప్రస్తుత భౌగోళిక రాజకీయ వ్యూహాలలో భాగమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నిర యం వెనుక చైనాతో పెరుగుతున్న శత్రుత్వం, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారతదేశం యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యత మరియు అంతర్జాతీయ కూటములలో మార్పులు వంటి కీలక అంశాలు దాగి ఉన్నాయి..'భారతదేశం మరియు చైనా రెండూ అమెరికాకు భారీగా ఎగు మతులు చేస్తున్నాయి, దీనిద్వారా ఆసియా దేశాలకు లాభం చేకూరుతున్నప్పటికీ, అమెరికాకు మాత్రం వాణిజ్య లోటు పెరిగి నష్టమే ఎక్కువగా కలుగుతోంది. భారతదేశం చైనా రెండింటితో అమెరికా యొక్క వాణిజ్య సంబంధాలను పరిశీలిస్తే, ఈ రెండు ఆసియా దేశాలకు మాత్రమే గణనీయమైన వాణిజ్య మిగులు (ఎగుమతులు ఎక్కువగా ఉండటం) లభిస్తోంది తప్ప, అమెరికాకు ఆర్థికంగా ఎటువంటి ప్రయోజనం చేకూరడం లేదనే విషయం స్పష్టమవుతోంది. ఈ ఆర్థిక అసమానత, సుంకాలపై అమెరికా యొక్క కఠినమైన వైఖరికి, మరియు ప్రస్తుత భారతదేశానికి అనుకూలంగా సుంకాలను తగ్గించాలనే ఆలో చనకు మూలకారణం.చైనా వాణిజ్య గణాంకాలు ఈ అసమతుల్యతకు పెద్ద ఉదాహరణ. భారతదేశం మరియు చైనా రెండింటితో అమెరికా యొక్క వాణిజ్య సంబంధాలను నిశితం గా పరిశీలిస్తే, ఈ రెండు ఆసియా దేశాలకు మాత్రమే గణనీయమైన ఆర్థిక ప్రయోజనం చేకూరుతోందనే విషయం స్పష్టమవుతోంది. చైనాతో అమెరికాకు $295.4 బిలియన్ల భారీ వస్తు వాణిజ్య లోటు ఉంది యు ఎస్ బ్యూరో ఆఫ్ ఎకనామిక్ ఎనాలిసిస్ ప్రకారం). దీనికి కారణం, 2024లో చైనా నుండి అమెరికాకు ఎగుమతులు భారీగా $ 525.65 బిలియన్లుగా ఉండగా (సి ఈ ఐ సి డేటా ప్రకారం) అమెరికా నుండి చైనాకు దిగుమతులు కేవలం $230.25 బిలియన్లు (సుమారు) మాత్రమే (టిఈవీ వాణిజ్య లోటు గణాంకాల ఆధారంగా లెక్కించబడింది). ఈ సంఖ్యలు అమెరికన్ డాలర్లు పెద్ద మొత్తంలో చైనా ఆర్థిక వ్యవస్థకు తరలిపోతున్నాయని, తద్వారా అమెరికన్ ఉత్పాదక రంగంపై తీవ్ర ప్రతి కూల ప్రభావం పడుతోందని నిరూపిస్తున్నాయి. అదేవిధంగా, భారతదేశంతో కూడా అమెరికాకు లోటే ఉంది. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో, భారతదేశం అమెరికాకు $ 86.51 బిలియన్ల వస్తువులను ఎగుమతి చేయగా, అమెరికా నుండి కేవలం $ 45.69 బిలియన్ల వస్తువులను మాత్రమే దిగుమతి చేసుకుంది (ఐబీఈఎఫ్ & భారత ప్రభుత్వ వాణిజ్య శాఖ సమాచారం). దీని ఫలితంగా, భారతదేశం సుమారు $40.82 బిలియన్ల వాణిజ్య మిగులును సాధించింది.. ఈ గణాంకాలు అమెరికాకు తన అతిపెద్ద వ్యూహాత్మక ప్రత్యర్థి అయిన చైనా మరియు ముఖ్య భాగస్వామి అయిన భారతదేశం రెండింటితోనూ ఆర్థికంగా నష్టమే తప్ప, తక్షణ ప్రయోజనం లేదని స్పష్టం చేస్తున్నాయి. అందుకే అమెరికా, కేవలం వాణిజ్య లోటును పట్టించుకోకుండా, చైనా వ్యతిరేక కూటమిని బలోపేతం చేయ డానికి, భారతదేశానికి సుంకాల ఉపశమనం వంటి వ్యూహాత్మక వెసులుబాటు ఇవ్వడానికి సిద్ధమవుతోంది. ఈ గణాంకాలు అమెరికా తన మిత్రదేశమైన భారతదేశంతో కూడా వాణిజ్య లోటును ఎదుర్కొంటోందని రుజువు చేస్తున్నాయి. అంటే, రెండు ప్రధాన ఆసియా దేశాలైన చైనా మరియు భారతదేశం, తమ ఎగుమతుల ద్వారా అమెరికా మార్కెట్ నుండి ఆర్థికంగా లాభపడుతున్నాయే తప్ప, అమెరికాకు మాత్రం ఆయా దేశాల నుండి ఆశించినంత ప్రయోజనం దక్కడం లేదు.-చైనాను తన అతిపెద్ద శత్రువుగా పరిగణిస్తున్న దున, అమెరికా ఆర్థిక ప్రయోజనాలను పూర్తిగా పట్టించుకోకుండా, భారతదేశంతో వాణిజ్య సంబంధాలలో కొంత వెసులుబాటు కల్పించడం అనేది, చైనాకు వ్యతిరేకంగా భారతదేశాన్ని ఒక బలమైన వ్యూహాత్మక భాగస్వామిగా మార్చుకోవాలనే ప్రయత్నంలో భాగమే. అంటే, ఈ సుంకాలను తగ్గించడం వల్ల అమెరికాకు తక్షణ ఆర్థిక ప్రయోజనం లేనప్పటికీ, చైనాను నిలువరించడం అనే పెద్ద లక్ష్యం కోసం ఆర్థిక నష్టాన్ని భరించడానికి సిద్ధంగా ఉంది.ఈ పరిణామాన్ని అర్థం చేసుకోవడానికి, గతంలో అనుసరించిన కిస్సింజర్ విధానాన్ని గుర్తుచేసుకోవాలి. 1970లలో, అప్పటి అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిస్సింజర్ చొరవతో, అమెరికా తన శత్రుదేశమైన చైనాతో సత్సంబంధాలు ఏర్పరచుకోవడానికి ప్రయత్నించింది. ఈ ప్రక్రియలో పాకిస్తాన్ రహస్య మధ్యవర్తిత్వం వహించింది. అప్పటి ఉమ్మడి లక్ష్యం ఏమిటంటే, ఆ సమయంలో అమెరికా కు ప్రత్యర్థిగా ఉన్న సోవియట్ యూనియన్ను (ప్రస్తుత రష్యా) వ్యతిరేకించడం. ఆ వ్యూహం ద్వారా శత్రువుల శత్రువుతో చేతులు కలిపి ఉమ్మడి శత్రువుపై పోరాడారు. అయితే, నేటి ప్రపంచంలో శత్రువులు మరియు మిత్రుల కూటములు పూర్తిగా తిరగబ డ్డాయి. ఇప్పుడు అమెరికాకు చైనా ప్రధాన ప్రత్యర్థిగా మారింది, అదే సమయంలో భారత దేశం రష్యాతో దీర్ఘకాల మిత్రత్వాన్ని కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో, చైనా యొక్క పెరుగుతున్న ప్రభావాన్ని అరికట్టడానికి అమెరికా 'తిరోగమన కిస్సింజర్ కూటమి' వైపు మొగ్గు చూపుతోందా అనే విశ్లేషణలు ఊపందుకున్నాయి.అంటే, ఒకప్పుడు ప్రధాన శత్రువు గా భావించిన రష్యాతో (లేదా రష్యాకు మిత్రదేశంగా ఉన్న భారతదేశంతో) సాన్నిహిత్యం పెంచుకుని, ఉమ్మడి శత్రువైన చైనాను ఎదుర్కోవడానికి అమెరికా ప్రయత్నించ వచ్చు. భారతదేశం, అమెరికా మరియు రష్యా ఈ మూడు దేశాల మధ్య సున్నితమైన వ్యూహాత్మక సమతుల్యత ఉంది. చైనాతో పెరుగుతున్న సరిహద్దు వివాదాల నేపథ్యంలో, భారతదేశానికి అమెరికాతో బంధం ఎంత ముఖ్యమో, రష్యాతో ఉన్న రక్షణ మరియు రాజకీయ అనుబంధం కూడా అంతే కీలకం. ఈ పరిస్థితిని గుర్తించిన అమెరికా, భారతదేశానికి సుంకాల తగ్గింపు వంటి చిన్నపాటి వాణిజ్య అనుకూలతలను చూపడం ద్వారా, భారతదేశాన్ని తన కూటమి వైపు మరింత ఆకర్షించడానికి మరియు రష్యాతో మరింత సన్నిహితంగా ఉండటానికి ప్రయత్నిస్తుండవచ్చు. మొత్తం మీద, భారతీయ వస్తువులపై సుంకాలను తగ్గించాలనే ప్రతిపాదన కేవలం వాణిజ్య నిర్ణయం కాదుబీ ఇది చైనాను నిలువరించడం, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారతదేశాన్ని బలమైన వ్యూహాత్మక భాగస్వామిగా నిలబెట్టడం మరియు రష్యా వైపు భారతదేశం యొక్క మొగ్గును తగ్గించే ప్రయత్నంగా చూడవచ్చు. ఈ చర్య, వాణిజ్య యుద్ధం నుండి ట్రంప్ వెనక్కి తగ్గుతున్న సంకేతం కంటే, ప్రపంచ భౌగోళిక రాజకీయాల వ్యూహాత్మక మార్పుకు మరియు చైనాను ఎదుర్కోవడానికి కొత్త కూటములను నిర్మించాలనే అమెరికా ఆకాంక్షకు ప్రతీకగా కనిపిస్తోంది.అమెరికా ఈ వ్యూహాన్ని కొనసాగించడానికి ప్రధాన కారణం చైనా యొక్క పెరుగుతున్న ప్రభావాన్ని నియంత్రించడమే. భారతదేశంతో వాణిజ్య సంబంధాలను పటిష్టం చేయడం ద్వారా, అమెరికా చైనాపై తన ఆర్థిక ఆధారపడటాన్ని క్రమంగా తగ్గించుకోవాలని చూస్తోంది. భారతదేశాన్ని ఒక కీలకమైన సరఫరా గొలుసు కేంద్రంగా (సప్లై చైన్ హబ్) అభివృద్ధి చేయడానికి అమెరికా మద్దతు ఇవ్వవచ్చు. ఇది చైనాకు దీటుగా ఆర్థిక మరియు పారిశ్రామికంగా భారతదేశం యొక్క స్థానాన్ని బలోపేతం చేయగలదు. అయితే, ఈ ప్రక్రియలో భారతదేశం తన స్వయంప్రతిపత్తి మరియు అలీన విధానాన్ని కాపాడుకోవడం అనేది ముఖ్య సవాలుగా ఉంటుంది. ఈ మొత్తం పరిణామం రష్యా-భారతదేశం సంబంధాలపై కూడా సూక్ష్మమైన ప్రభావాన్ని చూపవచ్చు. అమెరికా భారతదేశానికి వ్యూహాత్మకంగా దగ్గరవ్వడం, పరోక్షంగా రష్యాను చైనాకు వ్యతిరేకంగా ఉంచే అమెరికా వ్యూహానికి బలాన్నిస్తుంది. భారతదేశం రష్యాకు మిత్రదేశం కాబట్టి, భారతదేశాన్ని సంతృప్తిపరచడం ద్వారా, అమెరికా రష్యా యొక్క ఆందోళనలను తగ్గించడానికి మరియు దానిని పశ్చిమ దేశాల వైపు మొగ్గు చూపేలా చేయడానికి ప్రయత్నించవచ్చు. అయినప్పటికీ, రష్యా-భారతదేశం యొక్క చారిత్రక రక్షణ అనుబంధం మరియు చమురు అవసరాల కారణంగా, భారతదేశం రష్యాను పూర్తిగా దూరం చేసుకోకపోవచ్చు. బదులుగా, భారతదేశం ఈ పరిస్థితిని ఉపయోగించుకుని, రష్యా మరియు అమెరికా నుండి గరిష్ట ప్రయోజనాలను పొందడానికి ప్రయత్నిస్తుంది, తద్వారా తన బహుళ-సమతుల్య విదేశాంగ విధానాన్ని మరింత పటిష్టం చేసుకుంటుంది. భారతీయ వస్తువులపై సుంకాలను తగ్గించాలనే ఆలోచన వెనుక ఉన్న ఆర్థిక నష్టాన్ని పక్కన పెడితే, చైనాతో పెరుగుతున్న వ్యూహాత్మక పోటీయే అమెరికా విధానంలో ఈ మార్పునకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. భారీ వాణిజ్య లోటును ఎదుర్కొంటున్నప్పటికీ, అమెరికా కేవలం ఆర్థిక ప్రయోజనాలకు కాకుండా, భౌగోళిక రాజకీయ వ్యూహాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది. రష్యాకు మిత్రదేశంగా ఉన్న భారతదేశానికి దగ్గరవ్వడం ద్వారా, చైనా యొక్క ఆధిపత్యాన్ని అడ్డుకోవడానికి మరియు విశ్వసనీయమైన సరఫరా గొలుసు భాగస్వామిని ఏర్పరచుకోవడానికి అమెరికా ప్రయత్నిస్తోంది. ఈ సంక్లిష్టమైన తిరోగమన కూటమి వ్యూహం, ట్రంప్ పరిపాలనలో భారతదేశానికి చూపబడుతున్న ఈ అనుకూలత కేవలం వాణిజ్యపరమైనది కాదని, చైనాపై పోరాటంలో వ్యూహాత్మక మద్దతును పొందడానికి ఉద్దేశించిన ఒక పెద్ద ఎత్తుగడ అని స్పష్టంగా సూచిస్తోంది.

# ప్రపంచాన్ని ఏలుతున్న మహిళలు

- అత్యున్నత నాయకులుగా, మార్గదర్శకులుగా తమదైన చెరగని ముద్రలు
- అసాధారణ మేధస్సుతో రాజ్యాధికార పీఠాలను అధిరోహించిన నేతలు
- క్లిష్ట సమయాల్లో వారు తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు
- సంక్షోభాలను సమర్థంగా ఎదుర్కొంటూ సంస్కరణల అమలు
- వారి రాజనీతిజ్ఞతకు నిదర్శనాలు అపారమైన నాయకత్వ లక్షణాలు

**తేజస్వి**
**హైదరాబాద్**

ప్రపంచ రాజకీయాలను ప్రభావితం చేసిన అసాధారణ మహిళా నేతలలో భారతదేశం నుండి మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ, యునైటెడ్ స్టేట్స్ వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్ వంటి వారు ఉన్నారు. అలాగే, పొరుగు దేశమైన బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా, శ్రీలంకకు చెందిన ప్రపంచంలోనే మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి సిరిమావో బండారునాయకే మరియు ఐరన్ లేడీగా ప్రసిద్ధి చెందిన బ్రిటన్ మాజీ ప్రధానమంత్రి మార్గరెట్ థాచర్వంటి వారి ప్రయాణం చిరస్మరణీయం. అంతేకాక, యునైటెడ్ స్టేట్స్ మాజీ ప్రథమ మహిళ మరియు విదేశాంగ మంత్రి హిల్లరీ క్లింటన్ కూడా గ్లోబల్ లీడర్‌షిప్‌లో ముఖ్య పాత్ర పోషించారు. ఇక ప్రస్తుత ప్రపంచ నాయకురాళ్లలో, డెన్మార్క్ ప్రధానమంత్రిగా మెట్టే ఫ్రెడెరిక్సెన్ , ఇటలీ ప్రధాన మంత్రిగా జార్జియా మెలోనీ , మరియు లాట్వియా ప్రధానమంత్రిగా ఎవికా సిన్యా తమ దేశాలకు నాయకత్వం వహిస్తున్నారు. ఇటీవలి జపాన్ రాజకీయాలలో, సనాయే తకాచి మొట్టమొదటి మహిళా ప్రధాని కానున్నారు.ఈ నాయకులందరూ తమ అద్భుతమైన ప్రయాణం ద్వారా చరిత్రలో శక్తివంతమైన మహిళా నేతలుగా నిలిచారు.

**ప్రస్తుత మహిళా నేతలు:**

**1)మెట్టే ఫ్రెడెరిక్సెన్**



మెట్టే ఫ్రెడెరిక్సెన్ 2019 నుండి డెన్మార్క్ ప్రధానమంత్రిగా పనిచేస్తున్నారు. ఆమె డెన్మార్క్‌కు అతి పిన్న వయస్కురాలైన ప్రధానిగా గుర్తింపు పొందారు. ఆమె సోషల్ డెమోక్రాటిక్ పార్టీ నాయకురాలిగా, సంక్షేమ వ్యవస్థను బలోపేతం చేయడంపై దృష్టి సారించారు. ముఖ్యంగా వృద్ధుల సంరక్షణ, ఆరోగ్య సంరక్షణ మరియు విద్యా రంగాలలో ప్రభుత్వ సేవలను మెరుగుపరచడానికి ఆమె అనేక సంస్కరణలను అమలు చేస్తున్నారు. ఆమె ప్రభుత్వం తన పాలన యొక్క కేంద్ర బిందువులలో ఒకటిగా వాతావరణ మార్పును ఎంచుకుంది.ఆమె పాలనలో తీసుకున్న అత్యంత ముఖ్యమైన నిర్ణయాలలో, 2030 నాటికి డెన్మార్క్ యొక్క కార్బన్ ఉద్గారాలను 70% తగ్గించాలనే చట్టపరమైన లక్ష్యాన్ని నిర్దేశించడం ప్రధానమైనది. ఈ ప్రతిష్టాత్మకమైన లక్ష్యం సాధన కోసం, ఆమె ప్రభుత్వం అనేక కొత్త పర్యావరణ విధానాలను మరియు గ్రీన్ టెక్నాలజీ పెట్టుబడులను ప్రోత్సహిస్తోంది, ఇది డెన్మార్క్‌ను ప్రపంచ వాతావరణ నాయకులలో ఒకరిగా నిలబెట్టింది. అంతేకాకుండా, ఆమె ప్రభుత్వం కరోనా మహమ్మారిని ఎదుర్కోవడంలో వేగవంతమైన మరియు కఠినమైన చర్యలు తీసుకోవడం ద్వారా సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రదర్శించింది.ఫ్రెడెరిక్సెన్ యొక్క పాలనలో మరో కీలక అంశం, ఆమె సోషల్ డెమోక్రాట్‌గా ఉన్నప్పటికీ, వలస విధానాలలో కఠినమైన వైఖరిని కొనసాగించడం. ఆమె వలసదారుల సంఖ్యను పరిమితం చేయడానికి మరియు డెన్మార్క్‌కు వచ్చిన వలసదారులను వారి స్వదేశాలకు తిరిగి పంపే విధానాలను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకున్నారు. ఈ కఠిన వైఖరి సాంప్రదాయ వామపక్ష విధానాలకు విరుద్ధంగా ఉన్నప్పటికీ, ఆమె ఈ విధానాలను సమర్థించారు, సామాజిక సమతుల్యతను కాపాడటం దీని వెనుక ఉద్దేశమని పేర్కొన్నారు.

**2)జార్జియా మెలోనీ**

జార్జియా మెలోనీ 2022లో ఇటలీకి మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు, ఆమె 'బ్రదర్స్ ఆఫ్ ఇటలీ' అనే సంప్రదా యవాద జాతీయవాద కూటమికి నాయకత్వం వహిస్తున్నారు. ఆమె ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, అధిక ద్రవ్యోల్బణం, పెరిగిన ఇంధన ధరలు మరియు యూరోపియన్ యూనియన్ నుండి లభించే భారీ కోవిడ్ పునరుద్ధరణ నిధుల నిర్వహణ వంటి క్లిష్టమైన ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటోంది. జాతీయ అప్పులను తగ్గించడం మరియు ఇటలీ ఆర్థిక వృద్ధిని స్థిరీకరించడం ఆమె ప్రధాన ఆర్థిక లక్ష్యాలుగా ఉన్నాయి, దీని కోసం ఆమె పన్ను సంస్కరణలు మరియు వ్యయ నియంత్రణపై దృష్టి సారించారు.



> **ప్రపంచ రాజకీయ వేదికపై మహిళలు కేవలం భాగస్వాములుగా కాకుండా, అత్యున్నత నాయకులుగా, మార్గదర్శకులుగా తమదైన చెరగని ముద్ర వేశారు, ఇప్పటికీ వేస్తూనే ఉన్నారు. పురుషాధిక్య సమాజంలో అనేక సవాళ్లను ఎదుర్కొని, తమ సంకల్పం, ధైర్యం, అసాధారణమైన మేధస్సుతో రాజ్యాధికార పీఠాలను అధిరోహించిన ఈ మహిళా నేతల ప్రయాణం ఎందరికో స్ఫూర్తిదా యకం. వారి జీవితాలు కేవలం విజయాల పరంపర మాత్రమే కాదు, సమాన త్వం కోసం, అభివృద్ధి కోసం వారు చేసిన నిరంతర పోరాటానికి, అవిశ్రాంత కృషికి నిదర్శనాలు.సంప్రదాయ హద్దులను చెరిపివేసి, నిరంకుశత్వాన్ని ధిక్కరించి, దేశాల గతిని మార్చిన ఈ మహిళా మూర్తులు - ప్రజల హృదయాల్లో, చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. క్లిష్ట సమయాల్లో వారు తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు, సంక్షోభాలను సమర్థంగా ఎదుర్కొన్న తీరు, సంస్కరణ లను అమలు చేసిన పద్ధతి...వారి రాజనీతిజ్ఞతకు, అపారమైన నాయకత్వ లక్షణాల కు అద్దం పడతాయి.**

విదేశాంగ విధానంలో, ఆమె తన పార్టీ జాతీయవాద సిద్ధాంతా లను పక్కన పెట్టి, ఇటలీ యూరోపియన్‌యూనియన్ మరియు నాటో కూటము లలో బలమైన మరియు విశ్వసనీయ భాగస్వామిగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఉక్రెయిన్‌కు తమ సైనిక మరియు ఆర్థిక మద్దతు కొనసాగుతుందని ప్రకటించడం ద్వారా పశ్చిమ దేశాల కూటమికి తన నిబద్ధతను చాటుకున్నారు. అంతేకాకుండా, అంతర్జాతీయ వేదికపై ఇటలీ యొక్క ప్రయోజనాలను బలంగా వినిపించడానికి ప్రయత్నిస్తున్నారు. దేశీయంగా, ఆమె ప్రభుత్వం వలసల సమస్యపై అత్యంత కఠినమైన వైఖరిని అవలంబిస్తోంది. మధ్యధరా సముద్రం గుండా ఇటలీకి చేరుకునే అక్రమ వలసదారుల ప్రవాహాన్ని నియంత్రించడానికి మరియు వలసదారులను వారి స్వదేశాలకు తిరిగి పంపే విధానాలను ప్రోత్సహించడానికి ఆమె చర్యలు తీసుకుంటున్నారు. ఈ విధానం యూరోపియన్ స్థాయిలో తీవ్ర చర్చకు దారితీసింది, అయితే జాతీయవాద మరియు సంప్రదాయవాద ఓటర్లను సంతృప్తి పరచడంలో ఇది ముఖ్యమైన అంశంగా ఉంది.

**3)ఎవికా సిన్యా**



లాట్వియా ప్రస్తుత ప్రధానమంత్రిగా ఎవికా సిన్యా 2023 సెప్టెంబర్ 15న పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆమె లాట్వియా దేశ చరిత్రలో ఈ అత్యున్నత పదవిని చేపట్టిన రెండవ మహిళగా గుర్తింపు పొందారు. ఆమె 'న్యూ యూనిటీ' (కొత్త ఐక్యత) అనే మధ్య-కుడి పార్టీకి చెందినవారు. ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించడానికి ముందు, ఆమె క్రిశ్యానిస్ కరిన్స్ నేతృత్వంలోని ప్రభుత్వంలో సంక్షేమ శాఖ మంత్రిగా (సామాజిక సంక్షేమ మంత్రి) పనిచేశారు. సంక్షేమ రంగంలో ఆమె అనుభవం, ముఖ్యంగా సామాజిక న్యాయం మరియు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం వంటి అంశాలపై ఆమెకు లోతైన అవగాహనను ఇచ్చింది. ఈ అనుభవంతోనే ఆమె మూడు విభిన్న పార్టీల సంకీర్ణంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగారు.

సిన్యా ప్రభుత్వం యొక్క ప్రధాన ఎజెండాలో లాట్వియా యొక్క జాతీయ భద్రత మరియు రక్షణ సామర్థ్యాన్ని బలోపేతం చేయడం అత్యంత కీలకం. రష్యాకు సరిహద్దు దేశంగా ఉండటం వలన, ప్రాంతీయ స్థిరత్వం మరియు రక్షణకు ఆమె అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.

లాట్వియా 'ఉత్తర అట్లాంటిక్ ఒప్పంద సంస్థ' (నాటో)లో క్రియాశీల సభ్యురాలిగా, తన రక్షణ వ్యయాన్ని పెంచడానికి మరియు సైనిక సంసిద్ధతను మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటోంది. అంతర్జాతీయ వేదికపై, ఆమె రష్యాపై ఆర్థిక ఆంక్షలను గట్టిగా సమర్థించారు మరియు రష్యా దాడికి గురైన ఉక్రెయిన్‌కు నిరంతరంగా మద్దతు ఇస్తున్నారు.

దేశీయంగా, ఎవికా సిన్యా ప్రభుత్వం అనేక ఆర్థిక మరియు సామాజిక సంస్కరణలపై దృష్టి సారించింది. వీటిలో విద్యా వ్యవస్థను ఆధునీకరించడం, ఆరోగ్య సంరక్షణ సేవలను విస్తరించడం, మరియు లాట్వియా ప్రజల జీవన ప్రమాణాలను పెంచడం ముఖ్యమైనవి. ఆమె ప్రభుత్వం సామాజిక సమానత్వం మరియు సమాజంలో పారదర్శకతను పెంచడం కోసం కూడా కృషి చేస్తోంది. సంకీర్ణ భాగస్వాములను సమన్వయం చేసుకుంటూ, స్థిరమైన మరియు ఆధునిక పాలనను కొనసాగించడం, అదే సమయంలో భౌగోళిక రాజకీయ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడం ఆమె ముందున్న ముఖ్య సవాళ్లుగా ఉన్నాయి.

**4)సనై తకాయిచి**



జపాన్ రాజకీయ చరిత్రలో సనై తకాయిచి ఒక అరుదైన ఘనతను సాధించారు. ఇటీవల ఆమె అధికార లిబరల్ డెమోక్రాటిక్ పార్టీ నాయకురాలిగా ఎన్నికై, ఆ దేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ప్రపంచంలోని అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉన్న జపాన్‌లో, రాజకీయాలలో మహిళా ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉంది. అటువంటి పరిస్థితులలో, 64 ఏళ్ల తకాయిచి అత్యున్నత స్థానానికి చేరుకోవడం చరిత్రాత్మక పరిణామం. మాజీ ప్రధానమంత్రి షిగెరు ఇషిబా రాజీనామా చేయడంతో ఏర్పడిన రాజకీయ అనిశ్చితి నేపథ్యంలో, పార్టీ అంతర్గత ఎన్నికల్లో ఆమె వ్యవసాయ శాఖ మంత్రి షింజిరో కోయిజుమితో పాటు ఇతర అభ్యర్థులను ఓడించి విజయం సాధించారు.

తకాయిచి నేపథ్యం మరియు రాజకీయ శైలి ప్రత్యేకమైనవి. ఎలాంటి బలమైన రాజకీయ కుటుంబ నేపథ్యం లేని ఆమె, 1993లో తొలిసారిగా పార్లమెంటుకు ఎన్నికయ్యారు. ఆమె సంప్రదాయవాద భావజాలానికి ప్రసిద్ధి చెందారు. గతంలో దివంగత మాజీ ప్రధాని షింజో అబేతో ఆమెకు సన్నిహిత సంబంధాలు ఉండేవి. ఆమె బ్రిటన్ మాజీ ప్రధాని మార్గరెట్ థాచర్‌ను తన రాజకీయ ఆదర్శంగా తరచుగా పేర్కొంటారు. థాచర్ వలె తకాయిచి కూడా దృఢమైన నాయకత్వ శైలిని ప్రదర్శిస్తారు, అందుకే ఆమెను కొంతమంది విశ్లేషకులు 'ఐరన్ లేడీ 2.0' అని పిలుస్తుంటారు. ఆర్థిక భద్రత మరియు అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖలతో సహా పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ ఆమె అనేక కీలక పదవులను నిర్వహించారు.

తకాయిచి ముందు ప్రస్తుతం అనేక క్లిష్టమైన సవాళ్లు ఉన్నాయి. ఆర్థిక పునరుద్ధరణ, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం మరియు జనాభా వృద్ధాప్యం వంటి దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడం తక్షణ అవసరం. జాతీయ రక్షణ మరియు ఆర్థిక భద్రత విషయంలో ఆమె కఠినమైన వైఖరిని అవలంబిస్తారు. అలాగే ఆమె తన పార్టీలోని అంతర్గత విభేదాలు, ఇటీవల ఎన్నికల్లో నష్టపోయిన మెజారిటీని తిరిగి పొందేందుకు కృషి చేయాల్సి ఉంది. మహిళా ప్రాధాన్యాన్ని పెంచుతానని హామీ ఇచ్చినా, ఆమె సంప్రదాయ భావాలకు కొంతమంది మహిళా వర్గాల నుండి వ్యతిరేకత కూడా ఉంది. ఈ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడంలో ఆమె సామర్థ్యంపైనే అందరి దృష్టి ఉంది.

(మిగతా రేపటి సంచికలో)

# డిజిటల్ చెల్లింపులలో సరికొత్త అధ్యాయం "థంబ్ పే"

బొటనవేలితో ఆర్థిక లావాదేవీలేంటి అని ఆశ్చర్యపోకండి. ప్రభుత్వం మరియు ఇతర చట్ట సంస్థల ఆమోదం పొందిన తరువాత హర్యానాలోని గురుగ్రామ్ ప్రధాన కార్యాలయంగా పుల్కిత్ అహూజ స్థాపించిన ప్రాక్సీ (%ౌతీశీఞస్త్రఎ%) సంస్థ ఈ విప్లవాత్మక డిజిటల్ చెల్లింపుల విధానానికి శ్రీకారం చుట్టనుంది. ప్రాక్సీ యొక్క "థంబ్ పే" (%ఖష్త్రబఎవ్ఖుఎ%) బయోమెట్రిక్స్ ఉపయోగించి సురక్షితమైన ఆధార్-అనుసంధానిత యుపిఐ చెల్లింపులను అందిస్తుంది. గ్రామీణ ప్రాంత వాసులు, వృద్ధులు మరియు బ్యాంకింగ్ సౌకర్యం తక్కువగా ఉన్న భారతీయులకు ఇది చాలా సౌకర్యవంతంగా ఉండనుంది.

**సరళమైన ప్రక్రియ:** : ఢిల్లీకి చెందిన స్టార్టప్ అయిన ప్రాక్సీ ద్వారా బయోమెట్రిక్ చెల్లింపు పరికరం "థంబ్ పే" ఆవిష్కరణతో భారతదేశ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ సరికొత్త ఆవిష్కరణల దశలోకి ప్రవేశిస్తోంది. ఈ పరికరం వినియోగదారులను ఆధార్-అనుసంధానిత యుపిఐ ప్రామాణీకరణ ద్వారా సురక్షితమైన చెల్లింపులు చేసేందుకు ఉపకరిస్తుంది. ఈ ప్రక్రియ స్మార్ట్‌ఫోన్లు, కార్డులు లేదా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసే అవసరాన్ని పూర్తిగా తొలగిస్తుంది. ముఖ్యంగా ఈ అధునాతన విధానం స్మార్ట్‌ఫోన్ వ్యాప్తి లేదా డిజిటల్ అక్షరాస్యత పరిమితంగా ఉన్న ప్రాంతాలలో ఆర్థిక లావాదేవీలను సులభతరం చేస్తుంది.

**భారతదేశంలో డిజిటల్ చెల్లింపులకు కొత్త యుగం:** : భారతదేశం తన వినూత్నమైన, విస్తృతంగా ప్రజాదరణ పొందిన మరియు ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యుపిఐ) వ్యవస్థ ద్వారా డిజిటల్ చెల్లింపులలో తన ఆధిపత్యాన్ని స్థాపించుకుంటోంది. ఇది భారత ప్రభుత్వ చొరవ మరియు పటిష్టమైన డిజిటల్ పబ్లిక్ మౌలిక సదుపాయాల పునాదులపై నిర్మించబడింది. భారత డిజిటల్ చెల్లింపుల విధానం ప్రపంచంలోని రియల్-టైమ్ డిజిటల్ చెల్లింపు లావాదేవీలలో దాదాపు 50 శాతం వాటా కలిగి ఉండడమే కాక ఇతర దేశాలకు ఒక ప్రేరణాత్మక నమూనాగా నిలుస్తోంది. భారతదేశంలో డిజిటల్ చెల్లింపులు గణనీయమైన వృద్ధిని సాధించడానికి ప్రధానంగా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యుపిఐ) ఎంతగానో దోహదపడింది. ఇది ఇప్పుడు ప్రతి నెల బిలియన్ల కొద్దీ లావాదేవీల ప్రక్రియను సమర్థవంతంగా చేపడుతోంది. భారతదేశం రియల్-టైమ్ చెల్లింపుల పరిమాణంలో ప్రపంచంలోనే ముందుంది. భారతదేశంలో యుపిఐ వ్యవస్థ మాత్రమే జూన్ 2025లో 18 బిలియన్లకు పైగా లావాదేవీల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడం దాని భారీ ప్రజాదరణకు నిదర్శనం. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) వంటి అంతర్జాతీయ సంస్థలు నగదు ఆధారిత ఆర్థిక వ్యవస్థల నుండి డిజిటల్ ఆర్థిక వ్యవస్థలకు మారాలని కోరుకునే ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఒక బ్లూప్రింట్గా భారత నమూనాను అధ్యయనం చేయడం ఈ విధానం యొక్క విజయానికి దర్పణం.

**థంబ్ పే పనితీరు:**అయితే, స్మార్ట్‌ఫోన్లు లేని పౌరులు లేదా యాప్లు మరియు క్యూఆర్ కోడ్ల గురించి అంతగా అవగాహన లేనివారు డిజిటల్ చెల్లింపుల సౌలభ్యాన్ని విరివిగా వినియోగించుకోలేకపోతున్నారు. ప్రాక్సీ యొక్క థంబ్ పే ఈ అంతరాన్ని నేరుగా పరిష్కరిస్తుంది. ఆధార్ యొక్క బయోమెట్రిక్ ప్రామాణీకరణ ఫ్రేమ్వర్కును ఉపయోగించడం ద్వారా, ఇది వినియోగదారులు




వారి వేలిముద్ర లేదా బొటనవేలు ముద్రతో చెల్లింపులు చేయడానికి వీలు కల్పిస్తుంది. ఈ ఆవిష్కరణ మరింత సమ్మిళిత నగదు రహిత ఆర్థిక వ్యవస్థ వైపు భారతదేశం యొక్క ప్రయాణాన్ని వేగవంతం చేస్తుంది. థంబ్ పే పరికరం బయోమెట్రిక్ స్కానర్లను ఆధార్ ధృవీకరణతో అనుసంధానించి వాటిని యుపిఐ ప్లాట్ఫామ్లకు జోడిస్తుంది. వినియోగదారుడు థంబ్ పే పరికరం యొక్క బయోమెట్రిక్ రీడర్పై బొటనవేలు లేదా వేలును ఉంచగానే, ఆ పరికరం ఆధార్ యొక్క సురక్షిత బయోమెట్రిక్ డేటాబేస్తో సరిపోల్చుకుని చూసి, సదరు వినియోగదారుని గుర్తింపును ధృవీకరిస్తుంది. ప్రామాణీకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత మాత్రమే యుపిఐ లావాదేవీలు నిజ సమయంలో ప్రాసెస్ చేయబడతాయి. వినియోగదారులకు పూర్తి భద్రతను నిర్ధారించే ఈ పద్ధతి స్మార్ట్‌ఫోన్లపై ఆధారపడటాన్ని తొలగించడంతో పాటు వ్యాపారులు మరియు వినియోగదారులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది.

**టార్గెట్ వినియోగదారులు::** స్మార్ట్‌ఫోన్-అవగాహన ఉన్న పట్టణ భారతీయులలో అధిక శాతం మంది యుపిఐ వ్యవస్థలో బాగా కలిసిపోయినప్పటికీ, థంబ్ పే యొక్క నిజమైన ఉపయోగం గ్రామీణ మరియు అంతగా అభివృద్ధి చెందని పట్టణ ప్రాంత మార్కెట్లలో ఉంది. థంబ్ పే దాదాపు సున్నా శాతం సాంకేతిక సవాళ్ళతో చెల్లింపులను అనుమతించడం ద్వారా ఈ అంతరాన్ని తగ్గిస్తుంది. ఎలాంటి సాంకేతిక మరియు ఇతర సవాళ్లు లేకుండా థంబ్ పే విధానం విస్తృతంగా వినియోగంలోకి వస్తే, రైతులు మరియు రోజువారీ కూలీ కార్మికులు నగదు లేదా స్మార్ట్‌ఫోన్లను తమతో తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు. వృద్ధులు మరియు వయోజనులు ఒక సాధారణ బయోమెట్రిక్ పరికరంపై తమ బొటన వేలు లేదా వేలును ఉంచడం ద్వారా వారి వారి లావాదేవీలను సునాయాసంగా చేసుకోవచ్చు. భారీ యాప్లు లేదా నెట్వర్క్ లపై ఆధారపడాల్సిన పనిలేక పోవడంతో, ఇది వ్యాపారులకు కూడా అత్యంత సౌకర్యవంతంగా ఉంటుంది. ఇటీవలి కాలంలో భద్రత మరియు గోప్యతా పరిగణనలు, డేటా గోప్యత మరియు బయోమెట్రిక్ దుర్వినియోగం గురించి పెరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో, థంబ్ పే కఠినమైన భద్రతా ప్రోటోకాల్లకు కట్టుబడి ఉంటుందని ప్రాక్సీ భరోసా ఇస్తోంది. లావాదేవీలు ఆధార్ యొక్క సురక్షిత ఫ్రేమ్వర్కై ఆధారపడి ఉండడం మరియు వినియోగదారు బయోమెట్రిక్లు పరికరంలో నిల్వ చేయబడవు కనుక ఎన్క్రిప్టెడ్ ధృవీకరణ గుర్తింపు పూర్తి రక్షణను నిర్ధారిస్తుంది. ఈ వ్యవస్థ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ పి సి ఐ) మార్గదర్శకాలతో కూడా అనుసంధానించబడినందున, ఇది సురక్షితమైన మరియు సమగ్ర డిజిటల్ ఫైనాన్స్ కోసం ప్రభుత్వం యొక్క నియమనిబంధనలకు అనుగుణంగా ఉంటుంది. అంతేకాదు, బయోమెట్రిక్ చెల్లింపుల రేసులో థంబ్ పే భారతదేశాన్ని ముందు వరుసలో ఉంచబోతోంది. రాబోయే సంవత్సరాల్లో ప్రపంచవ్యాప్తంగా ఈ మార్కెట్ 5 ట్రిలియన్ డాలర్లకు మించి ఉంటుందని అంచనా. చైనా "పామ్ పే" వ్యవస్థలో ఉపయోగించే ఖరీదైన పామ్-స్కాన్ వ్యవస్థల మాదిరిగా కాకుండా, "థంబ్ పే" భారతదేశం యొక్క ప్రస్తుత ఆధార్ మరియు యుపిఐ మౌలిక సదుపాయాలపై అభివృద్ధి చేయబడడంతో, చైనా పామ్ పే మాదిరిగా డేటాపై రాజీ పడకుండా లేదా వినియోగదారుల నుండి అదనపు డేటాను సేకరించకుండానే డిజిటల్ చెల్లింపు సేవలను అందిస్తుంది.

**స్వల్ప ధరకే "థంబ్ పే" పరికరం:** చిన్న దుకాణాలు, గ్రామీణ మార్కెట్లు మరియు పెద్ద రిటైల్ అవుట్లెట్లలో ఉపయోగించడానికి అనుకూలంగా సాధారణ బ్యాటరీ శక్తితో పనిచేసే "థంబ్ పే" పరికరం రెండు వేల రూపాయల లోపే ఉంటుంది. ఇది ఆధార్-లింక్ చేయబడిన బ్యాంక్ ఖాతాలకు నేరుగా కనెక్ట్ అవుతుంది కాబట్టి, అటువంటి ఖాతా ఉన్న ఎవరైనా ఎటువంటి అదనపు రిజిస్ట్రేషన్ లేకుండా దీనిని ఉపయోగించవచ్చు. ఈ పరికరం ఇప్పటికే పైలట్ ట్రయల్స్ను పూర్తి చేసుకొని %ఖ×ణా×% మరియు %చీూజ×% నుండి ఆమోదం కోసం ఎదురుచూస్తోంది. ఈ రెండు నియంత్రణ సంస్థల నుండి ఆమోదం పొందిన తర్వాత, ప్రాక్సీ బ్యాంకులు మరియు ఫిన్టెక్ సంస్థలతో దశలవారీగా "థంబ్ పే" విధానాన్ని అమలు చేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది.

**ప్రభుత్వం మరియు నియంత్రణ సంస్థల మద్దతు:** "డిజిటల్ ఇండియా" లక్ష్యసాధనలో భాగంగా భారత ప్రభుత్వం చాలా కాలంగా ఆధార్-ఆధారిత చెల్లింపు వ్యవస్థను (ఆధార్ ఏనాబుల్డ్ పేమెంట్ సిస్టం) బ్యాంకులు మరియు ఇతర చెల్లింపు సేవా ప్రదాతల ద్వారా ప్రోత్సహిస్తోంది. థంబ్ పే సరిగ్గా ఈ సూత్రాలపై అభివృద్ధి చేయబడడంతో, ప్రభుత్వ మద్దతు గల చొరవలను సమర్థవంతంగా నిర్వహించి అంతగా సాంకేతిక పరిజ్ఞానం లేని వినియోగదారులకు చక్కని పరిష్కారాన్ని అందించే అవకాశం ఉంటుంది. ఈ నూతన ప్రక్రియ విజయవంతమైతే అల్పాదాయ కుటుంబాలకు జన్ ధన్ యోజన ఖాతాలు, ప్రత్యక్ష ప్రయోజన బదిలీలు (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్), సంక్షేమ పథకాలు, ప్రజా పంపిణీ వ్యవస్థ (పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం) చెల్లింపులకు చాలా సౌలభ్యంగా ఉంటుంది. డిజిటల్ చెల్లింపుల ప్రధాన స్రవంతి వెలుపల ఉన్న లక్షలాది మంది భారతీయులకు సౌకర్యవంతంగా ఉండే ఈ పరికరం విజయవంతమైతే, బయోమెట్రిక్ చెల్లింపు ఆవిష్కరణకు ప్రపంచవ్యాప్త ఉదాహరణగా నిలుస్తుంది.

**యేచన్ చంద్ర శేఖర్**
**8885050822**

## రష్యా, ఉక్రెన్ పోరు ఆగదు

రష్యా, ఉక్రైన్ పోరు ఇప్పట్లో ఆగేటట్లు కనపడటం లేదు. ఒకసారి రష్యా డ్రోన్ లతో దాడి చేస్తే, మరోసారిఉక్రైన్ అటువంటి దాడే చేస్తోంది. ఇలా రెండు దేశా లు దాడులు, ప్రతి దాడులతో పౌర జీవనం స్తంభించి పోతోంది. ఎవరిది పై చేయో అర్థం కావడం లేదు. తాజాగా ఉక్రైన్ రష్యాలోని చమురు ప్లాంట్ పై దాడి చేయడం గమనార్హం. విశ్వం లోనే ఒరేన్ బర్గ్ చమురు శుద్ధి ప్లాంట్ అతి పెద్దది.అటువంటి కేంద్రం పై ఉక్రైన్ డ్రోన్ దాడి చేసింది. వెంటనే రష్యా అప్ర మత్త మైంది. దాదాపు నలభై ఐదు ఉక్రైన్ డ్రోన్ లనుమేము కూల్చి వేశామని రష్యా పేర్కొంది. ఉక్రైన్ చేసిన ఈ దాడిలో కర్మాగారంలో తీవ్ర మంటలు చెలరేగి నష్టం వాటిల్లిందని అక్కడి సమాచారం. అయితే ప్రాణ నష్టం జరగలేదని రష్యా పేర్కొంది.కేవలం దాడులతో అవి ప్రజలను బేంబేలు ఎత్తిస్తున్నాయి. కానియుద్ధం ముంగించే చర్చను చేపట్టకపోవడం, శాంతిచర్చలకు రెండు దేశాలు విముఖత ప్రదర్శించడం, దూరంగా ఉండటం విశ్వాన్ని కలవర పెడుతోంది గతంలో అమెరికా అధ్యక్షుడు నెరపిన శాంతి చర్చలు కొలిక్కి రాలేదు. ఉక్రైన్ అధ్యక్షుడు అమెరికా సందర్శించిన ఫలితం లేదు. కీవ్‌తో జరిపిన ఏ చర్చలలోను ఇది తెగదు.రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ట్రంప్ టెలిఫోన్ సంభాషణలలోనూ,,వర్చువల్ వీడియో సమావేశాలలోనూ యుద్ధం పై పెద్ద ఎత్తున చర్చ సాగింది. కాని పరిష్కారం కనుగొనలేకపోయారు. యుద్ధం వలన రెండు దేశాలు నష్టపోయాయి. భారత్ ఒక్కటే యుద్ధం శ్రేయస్కరంకాదని రెండు దేశాల నేతలకు చెప్పినా లాభం లేకుండ పోయింది.భారత్, రష్యాకు నచ్చచెప్ప వచ్చని ఉక్రైన్ అంటోంది. కాని రష్యాకు,భారత్ యుద్ధ విషయంలోపుతిన్ తో భేటీ అయినా పరిష్కారం దొరకకపోవడం విచారకరం.అమెరికా నుంచి కీవ్ కు ఆయుధాలు వస్తున్నాయని మాస్కో ఆరోపణ. అమెరికా ఆయుధాలు ఇవ్వక పోయింటే ఈ యుద్ధం ఎప్పుడో ముగిసి పోయి ఉండేది. ప్రధానంగా అమెరికా అండ చూసుకొనే ఉక్రైన్ పెట్రేగి పోతోందిఅని మాస్కో ఆరోపిస్తోంది. ఈ యుద్ధాన్ని ఆపుతానని ట్రంప్ ఆశ అడియాస అయింది. అటు రష్యా, ఇటు ఉక్రైన్ రెండు కూడా దెబ్బకు దెబ్బ తీయాలనే ఆలోచనలో ఉన్నాయి. ఇప్పటికే కావాల్సినంత నష్టం జరిగిపోయింది. ఏదైనా కార్యక్రమం చేపట్టినా ప్రమాదం ఎప్పుడుముంచుకు వస్తోందోనని రెండుదేశాలు హడలిపోతున్నాయి. దీని వలన నష్టం పౌరులకే, చాలా వరకు పౌరులే మరణిస్తున్నారు.ఉక్రైన్, రష్యా ఎందుకు ఇంత మంకు పట్టు పడుతున్నారో అర్థం కాని విషయం. ఉక్రైన్ విషయమే తీసుకుంటే అది 'నాటో'లో చేరితే రష్యాకు వచ్చిన నష్టం ఏమిటీ? దాని భద్రత అది చూసుకుంటోంది.ఏమి ఆశించి ఉక్రైన్ పట్టుకొని వేలాడు తొందో రష్యాకే తెలియాలి. ఇక ఉక్రైన్ ను రష్యా పూర్తిగా వదిలి వేయాలి. రష్యా, దాని మిత్ర దేశా ల నుంచి ఉక్రైన్‌కు ఏ ఒప్పందం జరగదు. యుద్ధం వలన జరిగే పునర్ నిర్మాణానికి ఎటువంటి ఆర్థిక సహాయం అందించదు. అది ఎవరితో అంట కాగిన మాకు సంబంధం లేదు అని పుతిన్ గట్టిగా హెచ్చరించాలి.అప్పుడు ఉక్రైన్ దారికి వస్తే సరి. లేకపోతే అసలు ఈ యుద్ధం గురించి దేశాలు మరచిపోవాలి. అవే యుద్ధం చేసి, చేసి అలసి పోయిఒక నిర్ణయానికి వస్తాయి. అంత వరకు ఏ దేశం కూడా రాజీ కుదిర్చాలని చూసినా నిష్ప్రయోజనమే.

**యుద్ధం రష్యా, ఉక్రైన్ దేశాలే ఆపాలి. రెండు కూడా :** కొంతకాలం దాడులు చేయకుండా మౌనంగా ఉంటే చాలు. రష్యా మౌనంగా ఉందని ఉక్రైన్,ఉక్రైన్ మౌనంగా ఉందని రష్యా దాడులు చేయరాదురెండు దేశాలు వివిధ ప్రాంతాల పై దాడి చేయడం శోచనీయం. ఈమధ్య రెండు కూడా డ్రోన్‌ల సహా యంతో దాడి చేయడం ఎక్కువయ్యింది. దీనికి ముగింపు ఏ దేశదౌత్యం పని చేయదు. రష్యా, ఉక్రైన్ దేశాలే ముగింపు పలకాలి. ఇద్దరు నేతలు పరస్పరం ముఖ ముఖి కలవాలి వాటి మధ్యలో భారత్ దౌత్యం నెరపితే ప్రయోజనం ఉంటుంది. భారత్ దౌత్యాన్ని ఉక్రైన్ ఎట్టి పరిస్థితిలోను అంగీకరించదు. అమెరికా దౌత్యాన్ని రష్యా ఒప్పుకోదు. అటువంటప్పుడు మరో దేశాన్ని దౌత్యం నెరపాలి. అది కూడా రష్యా, ఉక్రైన్ దేశాలే ఎన్నిక చేయాలి. అంత వరకు ఈ పోరు ఆగదు. చరిత్రలో దీర్ఘ కాలం కొనసాగిన కొనసాగవచ్చు. ఏ దేశాలు ముందుకు రాకపోతే రష్యా, ఉక్రైన్ దేశాలే తమ సమస్యను పరిష్కరించు కోవాలి. యుద్ధం దీర్ఘ కాలం కొనసాగడం పౌరులు హర్షించరు. సంధి చేసుకోకుండా ఈ యుద్ధ భయం ఏమిటీ మాకు అని పౌరులలో అసంతృప్తి వస్తుంది. అందుకు పౌరులు వలస బాట పట్ట వచ్చు. అప్పుడు కేవలం పుతిన్, జెలెన్ స్కి మాత్రమే మిగిలిన ఆశ్చర్య పోవలసినది లేదు. ముఖ్యంగా సైనికులలో, సైనికాధికారులలో మార్పు రావాలి. యుద్దానికి రెండు దేశాల సైనికులు విముఖత చూపితే యుద్ధం ఆగుతుంది. లేకపోతే రష్యా అంతే, ఉక్రైన్ అంతే. దాడులు, ప్రతి దాడులు కొనసాగుతుంటాయి. **... కనుమ ఎల్లారెడ్డి, 93915 23027.**

## తొలిసారి అడ్వెంచర్ సెగ్మెంట్‌లోకి టీవీఎస్ నుంచి అపాచీ ఆర్‌టిఎక్స్ 300..



ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ టీవీఎస్ మోటార్స్ తమ తొలి అడ్వెంచర్ బైక్‌ను దేశీయ మార్కెట్లో విడుదల చేసింది. 'అపాచీ ఆర్‌టీఎక్స్ 300' పేరిట దీన్ని తీసుకొచ్చింది. ఈ మోటార్ సైకిల్ ధరను రూ.1.99 లక్షలు (ఎక్స్-షోరూం)గా నిర్ణయించింది. ఈ మోడల్‌తో టీవీఎస్ అడ్వెంచర్ సెగ్మెంట్‌లో అడుగుపెట్టింది. కెటిఎమ్ 250 అడ్వెంచర్, యెజ్డి అడ్వెంచర్, రాయల్ ఎన్‌ఫీల్డ్ స్క్రామ్ 440 వంటి బైక్‌లకు ఇది పోటీగా నిలుస్తుంది.అపాచీ ఆర్‌టీఎక్స్ 300లో కొత్తగా అభివృద్ధి చేసిన 299 సీసీ లిక్విడ్-ఆయిల్ కూల్డ్ సింగిల్ సిలిండర్ ఆర్టీ-ఎక్స్‌డి4 ఇంజిన్ ఉంది. ఇది 35.5 హెచ్‌పీ పవర్, 28.5 ఎంఎన్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇందులో 6-స్పీడ్ గేర్ బాక్స్ ఇచ్చారు. బై-డైరెక్షనల్ క్విక్‌షిఫ్టర్, అసిస్ట్%ఢ% స్లిప్పర్ క్లచ్‌లతో వస్తోంది. ఇందులో ఫుల్-కలర్ టీఎఫ్‌టీ డిస్‌ప్లే ఉంది. మ్యాప్ మిర్రరింగ్, గోప్రో కంట్రోల్, కాల్-ఎస్సెమ్మెస్ అలర్ట్‌లు వంటివి పొందొచ్చు. టూర్, ర్యాలీ, అర్బన్, రైన్ వంటి నాలుగు రైడ్ మోడ్‌లు ఇచ్చారు. ఏబీఎస్, ట్రాక్షన్ కంట్రోల్, క్రూయిజ్ కంట్రోల్, టీపీఎంఎస్ వంటి భద్రతా సదుపాయాలు ఉన్నాయి. వైపర్ గ్రీన్, టార్న్ బ్రాంజ్, మెటాలిక్ బ్లూ, లైట్నింగ్ బ్లాక్, పెర్ల్ వైట్ రంగుల్లో లభిస్తుంది. టీవీఎస్ నుంచి తొలి అడ్వెంచర్ బైక్ కావడంతో యూత్‌లో దీనిపై క్రేజ్ నెలకొంది. ఈ మోటార్ సైకిల్ ధర, ఇతర వివరాలు గురించి ఆరాతీస్తున్నారు. దీంతో గూగుల్ ట్రెండ్స్‌లోకి వచ్చింది.
టీవీఎస్ అపాచీ ఆర్‌టీఎక్స్ 300 ఎంజిన్ పనితీరు, సాంకేతికతతో పాటు డిజైన్ పరంగా కూడా ఆకర్షణీయంగా ఉంది. బైక్ ఫ్రేమ్‌ను బలం మరియు లైట్‌వెయిట్ ఉండేలా తీర్చిదిద్దడంతో, ఆఫ్-రోడ్ సవాళ్లను కూడా సులభంగా ఎదుర్కొనే సామర్థ్యం కలిగింది. అలాగే, బైక్ హ్యాండ్లింగ్ మరింత స్టెబుల్‌గా ఉండే విధంగా సస్పెన్షన్ వ్యవస్థను అప్‌గ్రేడ్ చేశారు. దీని ద్వారా ప్రయాణికులకు ఎక్కడైనా, ఏ రహదారిలోనైనా మె-రుగైన రైడింగ్ అనుభవం అందుబాటులోకి వస్తుంది. అలాగే, అద్భుతమైన మైలు రీడింగ్, ఫ్యూయల్ ఎఫిషియెన్సీ కూడా టీవీఎస్ ఈ మోడల్‌లో ప్రధాన ఆకర్షణలుగా నిలుస్తున్నాయి.ఈ మోడల్ మార్కెట్‌లోకి వచ్చి చాలా తక్కువ కాలంలో యూత్ మరియు అడ్వెంచర్ బైక్ ప్రేమికులలో హాట్ టాపిక్‌గా మారింది.టీవీఎస్‌కు ఇది కొత్త సవాలు కావడంతో, కంపెనీ దీన్ని పర్యవేక్షణలో ఉంచి మరిన్ని సాఫ్ట్‌వేర్ అప్‌డేట్లు, సర్వీస్ సదుపాయాలు అందిస్తూ వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరచేందుకు ప్రయత్నిస్తోంది.

## బ్యాంక్ ఆఫ్ బరోడా యువత క్రీడలకు బలమైన తోడ్పాటు



బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రైమ్ వాలీబాల్ లీగ్‌తో భాగస్వామ్యం చేసి అసోసియేట్ స్పాన్సర్‌గా, అధికారిక బ్యాంకింగ్ భాగస్వామిగా నిలిచింది. ఈ భాగస్వామ్యం ద్వారా బ్యాంక్ దేశ యువతతో అనుబంధాన్ని బలోపేతం చేయడంతో పాటు క్రీడా సంస్కృతిని ప్రోత్సహించడంపై దృష్టి పెట్టింది. హైదరాబాద్‌లోని విల్లా మారీ మహిళా కళాశాలలో నిర్వహించిన 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమంలో వాలీబాల్ ఆటగాళ్లు విద్యార్థినులతో చర్చలు జరిపి, ఆటల ద్వారా వారిని ప్రేరేపించారు.ఈ కార్యక్రమానికి విద్యార్థులు, అధ్యాపకులు, క్రీడా మరియు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. మహిళలు క్రీడల్లో పాల్గొనేందుకు ఉత్సాహం కలిగించడం, జట్టు భావన, నమ్మకం, ప్రదర్శన వంటి విలువలను ప్రోత్సహించడం ఈ భాగస్వామ్య ముఖ్య ఉద్దేశ్యం. ప్రైమ్ వాలీబాల్ లీగ్‌లో "బీఓబీ సూపర్ సర్వ్" వంటి ప్రత్యేక విభాగాల ద్వారా బ్యాంక్ యువతతో అనుబంధాన్ని మరింతగా పెంచి భారత క్రీడా వ్యవస్థ అభివృద్ధికి తోడ్పడుతోంది.

## హ్యుందాయ్ లో కొత్త జాతీయ విక్రయాధిపతి నియామకం



హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ (హెచ్‌ఎమ్‌ఐఎల్) జాతీయ విక్రయాల విభాగానికి ఫంక్షన్ హెడ్‌గా శ్రీ సునీల్ వంశాలాల్ చాందానీని నియమించింది. ఆయనకు ఆటోమొబైల్ రంగంలో ఇరువై ఏళ్లకు పైగా అనుభవం ఉంది. వ్యూహాత్మక విక్రయ నాయకత్వం, మార్కెట్ విస్తరణ, వినియోగదారుల నిర్వహణ, బృంద మార్పులు వంటి విభాగాల్లో ఆయనకు విశేష నైపుణ్యం ఉంది. ఈ నియామకం ద్వారా కంపెనీ తన విక్రయ వ్యవస్థను బలపరచి, ప్రధాన మార్కెట్లలో వినియోగదారులతో మరింత బలమైన అనుబంధాన్ని నిర్మించాలనే లక్ష్యాన్ని పెట్టుకుంది. మూల్‌చందానీ గతంలో ప్రముఖ ఆటోమొబైల్ మరియు మొబిలిటీ సంస్థల్లో నాయకత్వ బాధ్యతలు నిర్వహించి, విక్రయ మార్పులు, డీలర్ నెట్‌వర్క్ విస్తరణ, వినియోగదారుల అనుసంధానం వంటి రంగాల్లో విశేష ఫలితాలను సాధించారు. డేటా ఆధారిత వ్యూహాలు, ఛానల్ పనితీరు మెరుగుదల, సృజనాత్మకత ప్రోత్సాహం వంటి అంశాల్లో ఆయన అనుభవం హ్యుందాయ్ భవిష్యత్ వృద్ధికి దోహదం చేస్తుందని కంపెనీ విశ్వాసం వ్యక్తం చేసింది. ఈ నియామకం హ్యుందాయ్ యొక్క ప్రతిభాభివృద్ధి, నూతన ఆవిష్కరణలు, వినియోగదారుల సంతృప్తి పట్ల కట్టుబాటును మరింత బలపరుస్తుంది.

## మక్కాలో "కింగ్ సల్మాన్ గేట్" మహా అభివృద్ధి ప్రాజెక్ట్ ప్రకటింపు



సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్, ప్రధాన మంత్రి, ఆరోయిఎ అల్ హరామ్ అల్ మక్కీ కంపెనీ చైర్మన్ రాయల్ హైనెస్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ మక్కాలో "కింగ్ సల్మాన్ గేట్" అనే బహుళ వినియోగ అభివృద్ధి ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. అల్ మస్జిద్ అల్ హరామ్‌కు ఆనుకుని ఉన్న 12 మిలియన్ చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్ట్ మక్కా నగరాభివృద్ధిలో ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలవనుంది. ఇది యాత్రికుల అనుభవాన్ని మెరుగుపరచడం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సేవా నాణ్యత పెంపు వంటి లక్ష్యాలతో రూపుదిద్దుకుంటోంది. దాదాపు 9 లక్షల ప్రార్థన స్థలాలతో కూడిన ఈ ప్రాజెక్ట్ నివాస, వాణిజ్య, ఆతిథ్య, సాంస్కృతిక అనుభవాలను కలిపిన మిశ్రమ వినియోగ కేంద్రంగా అభివృద్ధి చేయబడుతోంది. వేగవంతమైన రవాణా సౌకర్యాలతో మక్కా చేరువను సౌలభ్యాన్ని పెంచుతూ, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటం ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యం. 2036 నాటికి 3 లక్షలకుపైగా ఉద్యోగాలను సృష్టించి సౌదీ విజన్ 2030 లక్ష్యాలకు మద్దతు ఇవ్వనుంది. పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ (పిఐఎఫ్) ఆధీనంలోని రువా అల్ హరామ్ అల్ మక్కీ కంపెనీ ఈ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేస్తూ, మక్కాను ప్రపంచ స్థాయి రియల్ ఎస్టేట్ అభివృద్ధి కేంద్రంగా నిలబెడుతుందని కట్టుబడి ఉంది.

## ప్రతిభాభివృద్ధి ద్వారా వ్యాపార మార్పు పిఎంఐ ఇండియా ప్రేరణ



ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ (పిఎంఐ) భారత అనుబంధ సంస్థ ఐపిఎం ఇండియా తన ప్రముఖ కార్యక్రమం లీగ్రో టాలెంట్ గ్రో బిజినెస్ (టిజిటిబి)ని విస్తరించింది. ఈ కార్యక్రమం ఉద్యోగులు తమ వృత్తి అభివృద్ధిని స్వయంగా నిర్వహించుకునేలా ప్రోత్సహిస్తుంది. "కెరీర్ ఓనర్‌షిప్ (గ్రోత్ మోడల్" ద్వారా ఉద్యోగులు తమ ఆశయాలు, బలాలు, అభివృద్ధి అవకాశాలను అర్థం చేసుకోవడంలో సహాయపడుతుంది. ఇది నిరంతర అభ్యాసాన్ని, చురుకుదనాన్ని ప్రోత్సహిస్తూ, వేగంగా మారుతున్న వ్యాపార పరిస్థితులకు సన్నద్ధత కలిగించే వాతావరణాన్ని ప్రేరేపిస్తుంది. దీనిని తోడ్పడే "వీయస్" డిజిటల్ కోచింగ్ వేదిక వ్యక్తిగత అభివృద్ధి అవకాశాలను అందరికీ అందుబాటులోకి తెస్తుంది. ఈ వేదిక ద్వారా ఉద్యోగులు కోచ్‌లను వ్యూహాత్మకంగా అవకాశం పొందుతారు, తద్వారా సహకార అభ్యాస సంస్కృతి పెరుగుతోంది. ఇప్పటికే 53% పాల్గొనికతో, ఈ కార్యక్రమం నాయకత్వం, వ్యాపార అవగాహన, సేవా నాయకత్వం వంటి రంగాల్లో ప్రభావం పెంచుతోంది. సంస్థ అధికతి నవీన్ కర్ మరియు పీపుల్ అండ్ కల్చర్ డైరెక్టర్ కింగ్షక్ దాస్ పేర్కొన్నట్లుగా, ఈ దృక్పథం ఉద్యోగుల ప్రతిభను, సార్థక నాయకత్వాన్ని, మరియు భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దే లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తోంది.

## మారుతి సుజుకి జిమ్నీ- గ్లోబల్ విజయానికి భారత ముద్ర



మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ ప్రకటించిన ప్రకారం, దేశంలో తయారైన జిమ్నీ 5-డోర్ ఎస్‌యువి ఎగుమతులు 1 లక్ష యూనిట్ల మైలురాయిని దాటింది. 2023లో ప్రారంభమైన ఈ మోడల్ ప్రస్తుతం జపాన్, మెక్సికో, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, చిలీ వంటి 100కి పైగా దేశాలకు ఎగుమతి అవుతోంది. జపాన్‌లో "జిమ్నీ నోమాడ్" పేరుతో 2025 జనవరిలో ప్రవేశించిన వెంటనే 50,000 ఆర్డర్లు రావడం దీని గ్లోబల్ ఆదరణను స్పష్టంగా చూపిస్తుంది. ఫ్రాంక్స్ తర్వాత ఇది మారుతి సుజుకి నుండి అత్యధికంగా ఎగుమతి అయ్యే రెండవ మోడల్‌గా నిలిచింది. జిమ్నీ 5-డోర్ ప్రత్యేకమైన లాడర్-ఫ్రేమ్ చాసిస్ మరియు సుజుకి యొక్క ఆల్‌గ్రిప్ ప్రో సిస్టమ్‌తో రూపొందించబడింది, దీని వల్ల ఇది కఠినమైన భూభాగాల్లోనూ అద్భుత ప్రదర్శన చేస్తుంది. 1.5 లీటర్ పెట్రోల్ ఇంజిన్ ఆధారంగా దీని పనితీరు స్థిరత్వం, సరళత, మరియు విశ్వసనీయతను నిర్వహిస్తుంది. మారుతి సుజుకి సిఇఓ హిసాషి టకేఉచి మాట్లాడుతూ, "జిమ్నీ 5-డోర్ 1 లక్ష ఎగుమతులు మైలురాయిని సాధించడం భారత ఆటోమొబైల్ పరిశ్రమ ప్రతిభకు సంకేతం. 'మేక్ ఇన్ ఇండియా ఫర్ ది వరల్డ్' తత్వాన్ని ప్రతిబింబించే ఈ విజయంతో భారతదేశం ప్రపంచ స్థాయి వాహన తయారీ కేంద్రంగా ఎదుగుతోందని గర్వంగా ఉంది" అన్నారు.

## స్వల్ప లాభాల్లో ముగిసిన సూచీలు

### సెన్సెక్స్ 130.06 పాయింట్లు, నిఫ్టీ 22.80 పాయింట్ల లాభం

### డాలరుతో 87.86గా రూపాయి మారకం విలువ



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప లాభాల్లో ముగిశాయి. త్రైమాసిక ఫలితాలు, విదేశీ మదుపర్ల కొనుగోళ్లు, పండగ వేళ వ్యాపారంతో సూచీలు ఈ ఉదయం ఉవ్వెత్తున ఎగిశాయి. ఈ క్రమంలో చాలా రోజుల తర్వాత నిఫ్టీ మళ్లీ 26వేల మార్కు దాటింది. యూఎస్ ఫ్యూచర్ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాల నేపథ్యంలో మదుపర్లు గరిష్ఠాల వద్ద లాభాల స్వీకరణకు దిగారు. దీంతో సూచీలు మోస్తరు లాభాలకు పరిమితమయ్యాయి. =సెన్సెక్స్ ఉదయం 85,154.15 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,426.34) భారీ లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 85,290.06 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 130.06 పాయింట్ల లాభంతో 84,556.40 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 22.80 పాయింట్ల లాభంతో 25,891.40 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.86గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టీసీఎస్, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు రాణించాయి. ఎటర్నల్, అల్ట్రాటెక్ సిమెంట్, భారతీ ఎయిర్‌టెల్, అదానీ పోర్ట్స్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టాలు చవిచూశాయి. రష్యన్ చమురు సంస్థలపై అమెరికా ఆంక్షల వేళ బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర మళ్లీ 65 డాలర్లపైన కొనసాగుతోంది. బంగారం 4109 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## బయోకాన్ బయాలాజిక్స్‌కు హెల్త్ కెనడా ఆమోదం

### యెసింటెక్ బయోసిమిలర్ విజయవంతం

బయోకాన్ బయాలాజిక్స్ లిమిటెడ్ (బిబిఎల్), బయోకాన్ లిమిటెడ్ అనుబంధ సంస్థ, తన బయోసిమిలర్ ఔషధం యెసింటెక్™ మరియు యెసింటెక్™ఐ.వి. కు హెల్త్ కెనడా అనుమతిని పొందింది. ఈ ఔషధం ప్రముఖ ఇమ్యూనాలజీ చికిత్స స్టెలారా కి బయోసిమిలర్‌గా అభివృద్ధి చేయబడింది. అక్టోబర్ 17న మంజూరైన ఈ అనుమతితో యెసింటెక్ కెనడాలో మధ్య అక్టోబర్ నాటికి వాణిజ్యంగా అందుబాటులోకి రానుంది. ఈ ఔషధం మధ్యస్థం నుండి తీవ్రమైన ప్లాక్ సోరియాసిస్, సోరియాటిక్ ఆర్థరైటిస్, క్రోన్స్ వ్యాధి, మరియు అల్సరేటివ్ కొలైటిస్ వంటి ఆటోఇమ్యూన్ వ్యాధుల చికిత్సకు ఉపయోగపడుతుంది.
బిబిఎల్ సిఇఓ శ్రీహాస్ తాంబే మాట్లాడుతూ, "హెల్త్ కెనడా ఆమోదం మా గ్లోబల్ బయోసిమిలర్ ప్రాప్యతను విస్తరించడంలో ఒక కీలక దశ. ఇది యునైటెడ్ స్టేట్స్‌లో విజయవంతమైన ప్రారంభం తర్వాత ఉత్తర అమెరికాలో మా స్థితిని బలపరుస్తుంది," అన్నారు. కెనడా అధిపతి రామి అయాద్ మాట్లాడుతూ, "యెసింటెక్ కెనడా రోగులకు సరసమైన, విశ్వసనీయ చికిత్సను అందిస్తుంది. ఇది రోగుల ఫలితాలను మెరుగుపరచడమే కాకుండా ఆరోగ్యరంగంలో ఖర్చు తగ్గింపుకు దోహదం చేస్తుంది," అన్నారు.యెసింటెక్ పూర్తిగా మానవ ఐజిజి1కె మోనోక్లోనల్ యాంటీబాడీ ఆధారంగా తయారు చేయబడింది, ఇది ఐ.ఎల్.-12 మరియు ఐ.ఎల్.-23 సైటోకైన్‌లను లక్ష్యంగా చేసుకుంటుంది. ఫేజ్3 స్టెల్లార్-2 అధ్యయనం ప్రకారం, యెసింటెక్ మరియు స్టెలారా మధ్య ప్రభావం, భద్రత, మరియు ఇమ్యూనోజెనిసిటీ పరంగా ఎటువంటి క్లినికల్ తేడాలు లేవని నిర్ధారించబడింది. ఈ ఆమోదంతో బయోకాన్ బయాలాజిక్స్ "మేక్ ఇన్ ఇండియా, ఫర్ ది వరల్డ్" లక్ష్యానికి మరొక విజయాన్ని చేర్చుకుంది.

## మైక్రోసాఫ్ట్ లో కీలక మార్పులు

### కంపెనీ సీఈవో సత్య నాదెళ్ల



ప్రపంచం కృత్రిమ మేధస్సుకు అనుగుణంగా మారుతున్న నేపథ్యంలో టెక్నాలజీలో తమ కంపెనీ కీలక పాత్ర పోషిస్తోందని ప్రముఖ టెక్ సంస్థ మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్యనాదెళ్ల పేర్కొన్నారు. కంపెనీ ఉద్యోగులకు ఆయన ఓ లేఖ రాశారు. అందులో పలు కీలక అంశాలను ప్రస్తావించారు.సంస్థ స్థాపించి 50 ఏళ్లు పూ-ర్తయినా ఇప్పటికీ టెక్నాలజీలో దూసుకుపోతుందన్నారు. కొత్త తరం ఆవిష్కరణల్లో తాము ముందుకుసాగుతున్నామని.. ఇప్పుడు దీన్ని మరింత వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమతుల్యతను సాధించడం కష్టతరమైన పని అని, ఏళ్ల పాటుగా కొన్ని కంపెనీలు మాత్రమే దీన్ని చేయగలిగాయన్నారు. విజయం సాధించాలంటే దశాబ్దాల పాటు ఆలోచిస్తూనే ఉండాలన్నారు. భవిష్యత్తుపై దృష్టిసారించాలని, నిరంతరం మనల్ని మనం మెరుగుపరుచుకునేలా ఉత్సుకతను నింపుకోవాలన్నారు. ఈ సందర్భంగా లక్ష్యాలను సాధించే క్రమంలో భద్రత, నాణ్యత, ఏఐ ఆవిష్కరణ వంటివి తమ ప్రాధాన్యమన్నారు. తమ కంపెనీ సేవలు ప్రపంచానికి కీలకమైనవని వ్యాఖ్యానించారు. ఏఐ మౌలిక సదుపాయాల రంగంలో అగ్రగామిగా కొనసాగుతున్నామన్నారు.
కృత్రిమ మేధకు గిరాకీ అదుర్స్
అనేక దేశాల్లో కొత్త డేటా సెంటర్లను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రస్తుతం 70 ప్రాంతాల్లో 400 కంటే ఎక్కువ డేటా సెంటర్లను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. గత నెలలో విస్కాన్సిన్‌లో ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన ఏఐ డేటా సెంటర్‌ను ప్రకటించామన్నారు. మన చుట్టూ ఉన్న ప్రపంచం బాగుంటే.. మనం కూడా బాగుంటామనే దాన్ని మైక్రోసాఫ్ట్ విశ్వసిస్తోందన్నారు. భూమి మీద ఉన్న ప్రతిఒక్కరికీ ప్రయోజనం చేకూర్చే సాంకేతికతను సృష్టించాలని నిబద్ధతతో కృషి చేస్తున్నామన్నారు. ప్రజలు విశ్వాసం కలిగిన సాంకేతికతను కోరుకుంటున్నారని వివరించారు. అందుకే బాధ్యతాయుతమైన ఏఐ ఆవిష్కరణలను, సురక్షిత సాంకేతికతను నిర్మించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. ఇక, ఉద్యోగాలు సృష్టించేందుకు, ఆర్థిక అవకాశాలను ప్రోత్సహించడంతో సహా ప్రపంచవ్యాప్తంగా సైబర్ భద్రత, డిజిటల్ స్థిరత్వం బలోపేతానికి అంకితభావంతో ఉన్నామన్నారు.

## సిలికాన్ వ్యాలీలో పెరుగుతున్న "సె*క్స్ వార్‌ఫేర్"..

### టెక్ కంపెనీల రహస్యాలపై సరికొత్త గూఢచర్యం..-అందమైన యువతులతో ఆపరేషన్..



టెక్ కంపెనీల రహస్యాలను, ట్రేడ్ సీక్రెట్లకు సంబంధించిన రహస్యాలను సేకరించడానికి కొత్త తరహా "గూఢచర్యం" జరుగుతోంది. ముఖ్యంగా అమెరికా సిలికాన్ వ్యాలీకి సంబంధించిన పలు కంపెనీల వివరాలను సేకరించడానికి చైనీస్, రష్యన్లు "సెలిక్స్ వార్‌ఫేర్"ను ప్రారంభించారు.
అందమైన, ఆకట్టుకునే మహిళల్ని వాడుకుని, ఉద్యోగుల నుంచి వివరాలను రాబడుతున్నారు. వారితో సంబంధాలు కొనసాగించడంతో పాటు, కొన్ని సార్లు వారిని వివాహం చేసుకుని, పిల్లల్నికని జీవితాంతం వారి నుంచి కంపెనీ సీక్రెట్లను తెలుసుకుంటున్నారు. నిఘా నిపుణులు ఈ తరహా గూఢచర్యాన్ని "సెలిక్స్ వార్‌ఫేర్"గా పిలుస్తున్నారు. అమెరికా సాంకేతిక ఆధిపత్యాన్ని ఈ తరహా గూఢచర్యం సవాల్ చేస్తోంది.
చైనాలో పెట్టుబడులు పెట్టే యూఎస్ కంపెనీలకు సలహాలు ఇచ్చే పామిర్ కన్సల్టింగ్ చీఫ్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ జేమ్స్ ముల్వెనాన్ ఈ తరహా చర్యల్ని స్వయంగా చూసినట్లు చెప్పారు. " నాకు ఆకర్షణీయమైన యువతి నుంచి లింక్డ్ ఇన్ రిక్వెస్ట్‌లు వస్తున్నాయి" అని చెప్పారు. వర్జీనియాలో ఇటీవల జరిగిన బిజినెస్ మీటింగ్‌లో ఇద్దరు అందమైన చైనీస్ యువతులు ప్రయత్నించారని ముల్వెనాన్ చెప్పారు.
సెక్స్ ఆధారిత గూఢచర్యం ముప్పులో ఒక భాగం మాత్రమే, చైనా యూఎస్ వ్యాపార ప్రణాళికల్ని సేకరించడానికి అమెరికాలో స్టార్టప్ గేమ్స్ నిర్వహిస్తోందని నిపుణులు చెబుతున్నారు. గతంలో ఒక ప్రాజెక్టు వివరాలను తెలుసుకునేందుకు అమెరికన్ ఏరోస్పేస్ ఇంజనీర్‌ను రష్యన్ మహిళ వివాహం చేసుకున్న కేసును అమెరికన్ ఇంటెలిజెన్స్ అధికారి వివరించారు.
మేధో సంపత్తి దొంగతనం సంవత్సరానికి %వి%600 బిలియన్ల వరకు ఖర్చవుతుందని, ఇది ఎక్కువగా చైనా నునంచి జరుగుతోందని నిపుణులు చెబుతున్నారు. స్టార్టప్స్ చైనీస్ పెట్టుబడిదారులతో తమ ప్రణాళికల్ని షేర్ చేసుకుంటే, రహస్యాలను కోల్పోయే అవకాశం ఉండటంతో పాటు చైనాకు వెళ్లాల్సి వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.
కొరియా, ఇజ్రాయిల్ వంటి మిత్రదేశాలు కూడా నిశ్శబ్దంగా నిఘాను సేకరిస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయి.

## మళ్లీ పెరుగుతున్న ఐటీ లేఆఫ్స్



దేశీయ ఐటీ రంగంలో మరోసారి తొలగింపులు మొదలయ్యాయి. ఇటీవలి లేఆఫ్స్ ధోరణిని గమనిస్తే ఈ విషయం స్పష్టమవుతుంది. అయితే, గతంలో మాదిరిగా కాకుండా ఐటీ సేవల సంస్థలు తమ ఉద్యోగులను సాంప్రదాయ కోణంలో కాకుండా సంస్థ పునర్నిర్మాణం, వర్క్‌ఫోర్స్ ఆప్టిమైజేషన్, సంస్థ పురోగతి వంటి అంశాల కారణంగా తొలగిస్తున్నట్టు చెబుతున్నాయి.
దేశీయ అతిపెద్ద ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్) ఈ ఏడాది జూలైలో సుమారు 12,000 మందిని తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇందుకు ప్రధానంగా కంపెనీని పునర్నిర్మాణంలో భాగంగా తీసుకున్నదని వివరణ ఇచ్చింది. ఈ క్రమంలోనే మరో గ్లోబల్ కన్సల్టింగ్ దిగ్గజం యాక్సెంచర్ కూడా ఒకే త్రైమాసికంలో 11,000 కంటే ఎక్కువ ఉద్యోగుల కోతను ప్రకటించింది. ఏఐ యుగంలో కొత్త ఉద్యోగాల కోసం ఈ తొలగింపులు తీసుకున్నప్పటికీ, రానున్న రోజుల్లో నియామకాలు చేపట్టాలనే ఉద్దేశం ఉందని కంపెనీ స్పష్టం చేసింది.
ఈ లేఆఫ్స్‌ను ఖర్చులు, పెరుగుతున్న నైపుణ్య-అవసరాలు, ఆటోమేషన్, ఏఐ అడాప్టేషన్ వంటి ఒత్తిళ్లు ప్రభావితం చేస్తున్నాయి.
అనేక సంస్థలు సంస్థాగత నిర్మాణాన్ని సరళతరం చేస్తున్నాయని, అన్వసర ఖర్చులను తగ్గించుకునే ప్రయత్నాల్లో భాగంగా జరుగుతున్నాయి. ఏఐ, క్లౌడ్ వంటి కొత్త టెక్నాలజీపై ఎక్కువ దృష్టి సారిస్తున్నాయని, అందుకే ఉద్యోగులను సైతం తొలగించే పని పెట్టుకున్నాయని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. కారణం ఏదైనపటికీ ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా 80,000 కంటే ఎక్కువ టెక్ ఉద్యోగాలు ప్రభావితమవుతాయని అంచనా.

## భారత వృద్ధి అంచనాలను పెంచిన డెలాయిట్




దేశవ్యాప్తంగా డిమాండ్ బలపడటం, ప్రభుత్వ సంస్కరణల నేపథ్యంలో భారత వృద్ధి రేటును సవరిస్తున్నట్టు డెలాయిట్ ఇండియా తెలిపింది. గురువారం సంస్థ విడుదల చేసిన 'ఇండియా ఎకనమిక్ ఔట్‌లుక్' నివేదికలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారత ఆర్థికవ్యవస్థ 6.7-6.9 శాతం మధ్య వృద్ధిని నమోదు చేయనుందని అభిప్రాయపడింది. ఇది గతంలో అంచనా వేసిన 6.3 శాతం కంటే ఎక్కువ. వినియోగ గిరాకీ పెరగడం, సంస్కరణలు వృద్ధి స్థిరత్వాన్ని కొనసాగించడం వల్ల ఇతర దేశాల కంటే భారత్ బలంగా ఎదుగుతుందనే సంకేతాలిస్తోందని నివేదిక తెలిపింది. వృద్ధికి దేశీయ డిమాండ్, అనుకూల పాలసీ విధానాలు, జీఎస్టీ 2.0 నిర్మాణాత్మక సంస్కరణలు మద్దతిచ్చే అవకాశం ఉంది. కొనుగోలు శక్తి మెరుగుపడటంతో ద్రవ్యోల్బణం తగ్గుతుందని, తద్వారా ఖర్చులూ తగ్గుతాయని నివేదిక వివరించింది. వినియోగ వ్యయంలో గణనీయమైన పెరుగుదల వల్ల ఈ ఏడాది పండుగ త్రైమాసికంలో డిమాండ్ అధికంగా నమోదయ్యే అవకాశం ఉందని డెలాయిట్ ఇండియా ఆర్థికవేత్త రుమ్కి మజుందార్ అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలోనూ ఇదే స్థాయి వృద్ధికి అవకాశం ఉంది. కానీ వాణిజ్యం, పెట్టుబడులకు సంబంధించిన అనిశ్చితుల వల్ల వృద్ధిపై కొంత ఒత్తిడి ఉండే ఉండవచ్చని నివేదిక పేర్కొంది.
డెలాయిట్ ఇండియా నివేదిక ప్రకారం, దేశంలోని ప్రధాన సెక్టార్లలో గణనీయమైన అభివృద్ధి చిహ్నాలు కనిపిస్తున్నాయి. ప్రత్యేకంగా సేవల రంగం, తయారీ పరిశ్రమలు మరియు వ్యవసాయం రంగాల్లో అభివృద్ధి ఆశాజనకంగా ఉండటంతో సమగ్ర ఆర్థిక వ్యవస్థపై ఇది సానుకూల ప్రభావం చూపుతుంది. ప్రభుత్వ చర్యలు, ప్రత్యేకించి మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటలైజేషన్ పెంపుదల, మరియు ఎంఎస్ఎంఈ ల పట్ల మద్దతు వంటి సంస్కరణలు వృద్ధి వేగాన్ని మరింత ప్రేరేపిస్తాయి. ఇక గ్లోబల్ ఎకానమీతలు, ముఖ్యంగా చైనా-అమెరికా వాణిజ్య సంబంధాలు, అంతర్జాతీయ ధరల మార్పులు వంటి అంశాలు భారత ఆర్థిక వ్యవస్థపై కొంత ప్రభావం చూపవచ్చు. అయినప్పటికీ, దేశీయ వినియోగం మరియు అంతర్గత మార్కెట్ శక్తి ఈ ప్రతికూలతలను కొంతవరకు తగ్గిస్తుందని డెలాయిట్ అభిప్రాయపడుతోంది. మౌలిక సదుపాయాలు, వ్యాపార మోహమాటాలు పెరుగుదలతో పాటు, పెట్టుబడులకు సంబంధించిన ప్రోత్సాహకాలు కూడా దేశీయ ఆర్థిక వృద్ధికి తోడ్పడతాయని విశ్లేషణ ఉంది.భారత ప్రభుత్వ తాజా పథకాలు, ముఖ్యంగా 'అత్మనిర్భర్ భారత్' ఉద్యమం, తయారీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడం, దేశీయ మరియు విదేశీ పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణాన్ని కల్పించడం ద్వారా ఆర్థిక వ్యవస్థలో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి. దీని ద్వారా ఉపాధి అవకాశాలు పెరగడం, ఆదాయం వృద్ధి సాధించడం, మరియు పేదరికం తగ్గడం వంటి సామాజిక ప్రయోజనాలు కూడా ఎదురుచూడవచ్చని నివేదిక ఆశాభావంగా పేర్కొంది. మొత్తం మీద, భారత ఆర్థిక వ్యవస్థ రాబోయే సంవత్సరాలలో మరింత బలపడే దిశగా ఉంది.

## క్రీడా ఉత్సవంలో కోకా-కోలా - స్థానిక వీరుల సత్కారం




కోకా-కోలా ఇండియా, అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి)తో తన ఎనిమిదేళ్ల భాగస్వామ్యాన్ని జరుపుకుంటూ, 2025 మహిళల ప్రపంచకప్ సందర్భంగా దేశవ్యాప్తంగా అభిమానులను ఉత్తేజపరుస్తోంది. నవి ముంబై, గువాహటి, ఇండోర్, విశాఖపట్నం నగరాల్లో జరిగే ఈ టోర్నమెంట్‌లో సంస్థ చల్లని పానీయాలతో అభిమానులకు త్రాగునీటి సౌకర్యం అందిస్తోంది. ఈ భాగస్వామ్యం మహిళా క్రీడల ప్రోత్సాహానికి, సమాజంలో మహిళల శక్తివంతతకు, మరియు భారత క్రీడా పర్యావరణాన్ని బలపరచడానికి సంస్థ కట్టుబడి ఉందని ప్రతిబింబిస్తుంది.'లోకలీ యువర్స్' కార్యక్రమం ద్వారా కోకా-కోలా ఇండియా తమ సరఫరా వ్యవస్థలో కీలకమైన కిరాణా దుకాణదారులు, పంపిణీ భాగస్వాములు, బాట్లింగ్ సంస్థలను గౌరవిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా స్థానిక ఉపాధిని పెంపొందించడం, ఆదాయ వృద్ధి సాధించడం, మరియు ఆతిథ్య నగరాల్లో స్థిరమైన ప్రభావాన్ని సృష్టించడం లక్ష్యంగా ఉంది. సంస్థాధికారులు సుందీప్ బజోరియా, కరన్ ఆచ్వల్, వినయ్ నాయర్, అనంత్ అగర్వాల్ వంటి నాయకులు ఈ టోర్నమెంట్ మహిళలకు ప్రేరణగా, సమాజానికి శక్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. కోకా-కోలా క్రీడలతో ఉన్న దీర్ఘకాల బంధం ప్రజలను ఏకం చేస్తూ, ప్రతి ఆటను తాజా అనుభూతిగా మార్చుతోంది.

## హోంలేన్ కోకాపేట్‌లో కొత్త స్టూడియో ప్రారంభం



హోంలేన్, దేశంలో అగ్రగామి హోమ్ ఇంటీరియర్స్ సంస్థ, హైదరాబాద్‌లోని కోకాపేట్‌లో తన ఏడవ అనుభవ కేంద్రాన్ని ప్రారంభించింది. ఈ కొత్త స్టూడియోతో హోంలేన్ నగరంలోని ప్రీమియం గృహ యజమానులకు వ్యక్తిగత డిజైన్, నాణ్యమైన మెటీరియల్స్, పారదర్శక ధరలు, సౌకర్యవంతమైన చెల్లింపు విధానాలు, మరియు వేగవంతమైన డెలివరీతో ఒకే చోట పరిష్కారం అందిస్తోంది. సంస్థ 2026 ఆర్థిక సంవత్సరానికి ముందుగా హైదరాబాద్‌లో 10 స్టూడియోలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 64 స్టూడియోలు నిర్వహిస్తున్న హోంలేన్, 2026 నాటికి 100ం స్టోర్ల మైలురాయిని చేరుకోవాలని యోచిస్తోంది.హోంలేన్ సిఓఓ తనుజ్ చౌధరి మాట్లాడుతూ, "కోకాపేట్ స్టూడియో ప్రారంభం హైదరాబాద్ ప్రజలకు కొత్త అనుభవాన్ని అందించే దిశలో మరో అడుగుగా నిలుస్తుంది. ఇది ఆధునికత, శైలీ, మరియు సాంకేతికత కలయికతో గృహాల రూపాన్ని మార్చబోతుంది" అన్నారు. హోంలేన్ లక్స్ క్యాటలాగ్ ద్వారా వినియోగదారులు ప్రీమియం స్థాయి సేవలను పొందవచ్చు ు డిజైన్ నుంచి ఫర్నిచర్, లైటింగ్, వాస్తు సలహా వరకు ప్రతి అంశం నిపుణుల పర్యవేక్షణలో ఉంటుంది. అంతేకాకుండా, హోంలేన్ రూపొందించిన "స్పేస్‌క్రాఫ్ట్" 3D విజువలైజేషన్ సాధనం ద్వారా వినియోగదారులు తమ ఇంటి రూపకల్పనను ప్రత్యక్షంగా చూడగలరు, తక్షణ ధర అంచనా పొందగలరు, మరియు ఆమోదం తరువాత తయారీ ప్రక్రియకు నేరుగా అనుసంధానించగలరు. 45 రోజుల డెలివరీ హామీ, 10 సంవత్సరాల వారంటీతో హోంలేన్ నాణ్యత, పారదర్శకత, మరియు విశ్వసనీయతకు కొత్త ప్రమాణాలు సృష్టిస్తోంది.

## శక్తివంతమైన ఆర్డర్ల తో కెపిఐఎల్ ప్రగతి

కల్పతరు ప్రాజెక్ట్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (కెపిఐఎల్) 2,332 కోట్ల రూపాయల విలువైన కొత్త ఆర్డర్లు పొందింది. ఈ ఆర్డర్లు ప్రధానంగా విదేశీ శక్తి ప్రసార విభాగం మరియు భారతదేశంలోని భవన నిర్మాణ విభాగంలో ఉన్నాయి. ఆర్థిక సంవత్సరం 26లో ఆర్డర్ ప్రవాహం సుమారు 15,000 కోట్లకు చేరింది, ఇది గత ఏడాది కన్నా సుమారు 25% వృద్ధిని సూచిస్తుంది.

కెపిఐఎల్ తన అంతర్జాతీయ శక్తి ప్రసార మార్కెట్లో ఆధిక్యతను మరింత బలోపేతం చేసుకోగా, భారతదేశంలో భవన నిర్మాణ విభాగంలో తన సామర్థ్యాలు పెంచుతోంది. స్థిరమైన ఆర్డర్ పుస్తకం, విశ్వసనీయ ట్రాక్ రికార్డ్, మరియు మంచి టెండర్ అవకాశాలతో కెపిఐఎల్ భవిష్యత్ త్రైమాసికాల్లో కూడా వృద్ధి సాధించనున్నట్లు స్పష్టం చేసింది.

## ఆంధ్రప్రదేశ్‌లో క్రెడిట్‌బీ తో ఆర్థిక సాధికారత

ఆంధ్రప్రదేశ్‌లో క్రెడిట్‌బీ అనేది దీపావళి వేడుకలను రా జీ వ డ కం ం డా జ ర ం వ ్ క ం నే లా కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తోంది. దేశవ్యాప్తంగా 5.59 కోట్ల మంది వినియోగదారులకు సేవలు అందిస్తున్న క్రెడిట్‌బీ, ఆంధ్రప్రదేశ్‌లోనే 45 లక్షల పైగా కస్టమర్లకు రూ. 7,650 కోట్ల రుణాలను అందించి ప్రజల ఆర్థిక అవసరాలను తీర్చుతోంది. ముఖ్యంగా 25-34 ఏళ్ల యువతలో డిజిటల్ క్రెడిట్ పట్ల భారీ ఆసక్తి ఉండటం, యువ ప్రొఫెషనల్స్ తమ ఆకాంక్షలను నెరవేర్చుకోవడానికి ఈ సౌకర్యాన్ని ఉపయోగిస్తున్నారు.కంపెనీ మెట్రో నగరాల నుంచి మిగతా పట్టణ ప్రాంతాలకు సేవలను విస్తరించి, సులభమైన, సురక్షితమైన రుణాల ద్వారా ప్రజలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడంలో కృషి చేస్తోంది. దీపావళి సందర్భంగా 'హర్ తరక్కీ మే సాథ్' ప్రచారం ద్వారా కుటుంబాల ఆర్థిక పురోగతికి క్రెడిట్‌బీ ఒక విశ్వసనీయ భాగస్వామిగా నిలవడం, పర్సనల్ లోన్, బిజినెస్ లోన్ వంటి పథకాల ద్వారా వేడుకలను సులభతరం చేయడంపై దృష్టి పెట్టింది.

### ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ హెచ్1ఆర్థిక సంవత్సరం26లో 10.7% వృద్ధి సాధించింది



ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ ఈ ఆర్థిక సంవత్సరం మొదటి సగంలో భారతీయ సాధారణ బీమా పరిశ్రమ కంటే వేగంగా ఎదిగింది. కంపెనీ యొక్క గ్రాస్ రాయితీ ప్రీమియం రూ. 7,376 కోట్లు నమోదు చేసి 10.7% వృద్ధి సాధించింది, పరిశ్రమ వృద్ధి 7.3%గా ఉండగా ఇది ఎక్కువ. ప్రత్యేకంగా ఆరోగ్య, మోటారు, వ్యక్తిగత ప్రమాద విభాగాలలోనూ మార్కెట్ షేర్ బాగా పెరిగింది. కంపెనీ యొక్క నికర లాభం రూ. 422 కోట్లు ఉండగా, నష్టం నిష్పత్తి 86.1% నుండి 79.6%కి మెరుగైంది.ఎండీ %ఢ% సీఈఓ నవీన్ చంద్ర ఝా ప్రకారం, ఎస్బిఐ జనరల్ తన విస్తృత పంపిణీ నెట్‌వర్క్, బలమైన డిజిటల్ వ్యవస్థల ద్వారా వినియోగదారుల అవసరాలకు మించిపోయే సేవలందిస్తూ దేశంలో వేగంగా పెరుగుతున్న ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటిగా నిలిచింది. సిఎఫ్ఓ జితేంద్ర అత్రా సూచించినట్లుగా, బహుముఖ్యమైన వ్యాపార విభాగాలలో ఉన్న శక్తివంతమైన వృద్ధి, సాంకేతికతలో పెట్టుబడులు కంపెనీని భవిష్యత్‌కు సిద్ధంగా ఉంచుతూ, సుస్థిరమైన అభివృద్ధి కోసం దోహదం చేస్తుంది.

## మళ్ళీ దూసుకుపోతున్న బంగారం ధరలు



నిన్న ఒక్కరోజే రూ.9వేలు తగ్గిన బంగారం ధరలు నేడు మాత్రం మళ్ళీ దూసుకుపోయాయి. నిన్నటితో పోల్చితే నేడు రూ.2 వేలు పెరిగింది. హైదరాబాద్ లో 10 గ్రాముల 24 క్యారెట్స్ గోల్డ్ ధర రూ.1,27,210 కి చేరింది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,14,650 కి చేరింది. ఇక వెండి ధరలు రూ.3 వేలు పెరిగి కేజీకి రూ.1,59,500 కి చేరింది. అయితే ఇన్వెస్టర్స్ లాభార్జన కోసం అమ్మివేయడం, అమెరికా డాలర్ బలోపేతం కావడం, అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు కాస్త తగ్గడం వల్ల నిన్నటి వరకు బంగారం, వెండి ధరలు దిగి వచ్చినా.. రానున్న పెళ్లిళ్ల సీజన్ దృష్ట్యా... దేశీయంగా గిరాకీ పెరగడంతో మళ్ళీ ధరలు ఊపందుకుంటున్నాయి. అటు అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు బంగారం ధర 4,121 డాలర్లుగా ఉండగా... ఔన్సు వెండి ధర 49.18 డాలర్లకు చేరింది.తదుపరి రోజుల్లో కూడా పెళ్లిళ్ల సీజన్ కొనసాగుతుండటంతో దేశీయ మార్కెట్లో బంగారం మరియు వెండి పట్ల డిమాండ్ కొనసాగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు స్థిరపడటం, ముఖ్యంగా అమెరికా డాలర్ ముడత తగ్గడం కారణంగా ధరల్లో మరింత స్థిరత్వం ఉండే అవకాశం ఉంది. ఇన్వెస్టర్ల ఆసక్తి కూడా బంగారం, వెండి మార్కెట్‌పై ప్రభావం చూపుతూ, ఈ ధరలను మెల్లగా మరింత పెంచే అవకాశం కనిపిస్తోంది.



"ఊహ అనేది ఒక స్థితి కాదు:
అది మానవ ఉనికి."
విలియం బ్లేక్



"ప్రేరణ కోసం వేచి ఉండకండి.
ఒకరు పని చేస్తున్నప్పుడు అది
వస్తుంది."
హెన్రీ మాటిస్సే



"ఎవరూ చూడనప్పుడు కూడా, మీ
చేతిపనులను మెరుగుపరుచుకుంటూ
ఉండటానికి మీరు తగినంత శ్రద్ధ
వహించినప్పుడు మీరు సృజనాత్మకంగా
మారతారు."
పాబ్లో పికాసో

# ప్రధాని ప్రోత్సాహంతో అనేక విజయాలు

- మోదీ నాయకత్వంలో ఒక్క ఏడాదిలోనే 200కి పైగా కీలక మైలురాళ్లు
- చివరి దశకు చేరుకున్న గగన్‌యాన్ ప్రాజెక్ట్
- మరో 85-90 పనులు పూర్తి దాదాపు అయ్యాయని స్పష్టీకరణ
- మూడో లాంచ్ ప్యాడ్‌ను తమిళనాడులో రూ. 400 కోట్లతో నిర్మాణానికి ఆమోదం
- ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాంక్లేవ్ 2025 లో ఇస్రో ఛైర్మన్ వెల్లడి



న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత అంతరిక్ష రంగం 2025లో అద్భుత పురోగతిని సాధించిందని ఇస్రో ఛైర్మన్ వీ నారాయణన్ అన్నారు. ఈ ఒక్క ఏడాదిలోనే ఏకంగా 200కిపైగా కీలక మైలురాళ్లను అధిగమించామని తెలిపారు. బెంగళూరులో ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాంక్లేవ్ 2025 కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రూ. 400 కోట్లతో మూడో లాంచ్ ప్యాడ్‌ను తమిళనాడులో నిర్మించేందుకు ఆమోదం పొందామని వెల్లడించారు. ప్రయోగాల సామర్థ్యాన్ని పెంచేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు."ప్రధాని మోదీ నేతృత్వంలో జనవరి నుంచి ఇప్పటి వరకు దాదాపు 200కి పైగా కీలక మైలురాళ్లను సాధించాం. జనవరి 6న ఆదిత్య ఎల్ 1 మిషన్ నుంచి సేకరించిన 10 టెరాబైట్ల సాంకేతిక డేటాను విడుదల చేశాం. ఆ తర్వాత ఫిబ్రవరిలో మరికొంత డేటాను రిలీజ్ చేశాం. ఇప్పటి వరకు ఆదిత్య మిషన్ నుంచి దాదాపు 15 టెరాబైట్ల డేటాను ప్రచురించాం. తొలిసారిగా ఆర్బిట్ డాకింగ్ ప్రయోగం స్పేడెక్స్‌ను జనవరి 16న చేపట్టాం. గంటకు 28,400కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే రెండు ఉపగ్రహాలను డాకింగ్ చేశాం. అల్గారిథమ్స్, కెమెరాలతో పాటు వివిధ వ్యవస్థలను ఉపయోగించి ఈ రెండు శాటిలైట్లను విజయవంతంగా డాకింగ్ చేశాం. ఫలితంగా ప్రపంచంలోనే స్పేస్ డాకింగ్ చేసిన నాలుగో దేశంగా భారత్ రికార్డ్ సృష్టించింది. జనవరి 29న జీఎస్ఎల్వీ- ఎఫ్ 15 మిషన్ ప్రయోగించాం. ఇది శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి చేసిన వందో ప్రయోగం. అని ఇస్రో ఛైర్మన్, వీ. నారాయణన్ అన్నారు. గగన్‌యాన్ ప్రాజెక్ట్ ప్రస్తుతం చివరి దశకు వచ్చిందని, దాదాపు 85–90 పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. వీటిపై ప్రస్తుతం అంతర్గత పరీక్షలు, సాఫ్ట్‌వేర్ పనితీరును పరిశీలిస్తున్నామని చెప్పారు. దీనికంటే ముందుగా మూడు మానవ రహిత మిషన్లు చేపడతామని వెల్లడించారు. బ్లూబర్డ్ కమ్యూనికేషన్ ఉపగ్రహం ఇస్రోకు అందిందని, ప్రయోగానికి సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. దీని లాంచ్ తేదీ ప్రధాని మోదీ సరైన సమయంలో ప్రకటిస్తారని, ఈ ఏడాది చివరి నాటికి లక్ష్యంగా పెట్టుకున్నామని గుర్తు చేశారు. చంద్రయాన్ 4 మిషన్ ప్రయోగానికి సన్నాహ దశలో ఉన్నామని, దీని ద్వారా సామర్థ్యాన్ని మరింత పెంచుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. గగన్‌యాన్, చంద్రయాన్, బ్లూబర్డ్ ప్రాజెక్టులు అంతరిక్ష, శాస్త్ర, సాంకేతిక రంగంలో భారత ఆత్మనిర్భరతను చాటుతాయని చెప్పారు.శాస్త్ర, సాంకేతిక రంగాల వారు ఒకే వేదికపై కలిసేందుకు ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాంక్లేవ్ 2025 ఎంతగానో ఉపయోగపడుతుందని ఇస్రో ఛైర్మన్ నారాయణన్ అన్నారు. పరస్పర ఆలోచనలు పంచుకుని కలిసి పని చేస్తూ వచ్చే రెండు దశాబ్దాలకు మన విజన్‌ను రెడీ చేయాలని సూచించారు. గగన్ యాన్, చంద్రయాన్ లాంటి ప్రాజెక్టులు



సాధించడం కేవలం ఇస్రో ఘనత మాత్రమే కాదని, ఇందులో భారత సాంకేతిక వ్యవస్థ ఉమ్మడి కార్యాచరణ, సామర్థ్యం కనిపిస్తుందని తెలిపారు. ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాంక్లేవ్ 2025కార్యక్రమాన్ని శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖ నిర్వహిస్తుంది. ఇందులో స్పేస్ డిపార్ట్‌మెంట్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ, డీఆర్డీఓ లాంటి సంస్థలు భాగస్వామ్యం అవుతాయి. ఇందులో 40కి పైగా సాంకేతిక స్టార్టప్ సంస్థలు వారి ఆవిష్కరణలను ప్రదర్శిస్తాయి.

# మీ ఆంక్షలు బెడిసి కొడతాయి

**అమెరికాకు రష్యా హెచ్చరిక!**



మాస్కో : ఉక్రెయిన్- రష్యా యుద్ధాన్ని తెరదించేందుకుగాను మాస్కోపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఒత్తిడిని తీవ్రతరం చేశారు. ఈ క్రమంలోనే రష్యాకు చెందిన రెండు అతిపెద్ద చమురు కంపెనీలు రోస్నెఫ్ట్, లుకోయిల్‌పై ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. అయితే.. రష్యా దీన్ని తీవ్రంగా ఖండించింది. ఈ ఆంక్షలు బెడిసికొడతాయని రష్యా విదేశాంగశాఖ ప్రతినిధి మరియా జఖరోవా హెచ్చరించారు. చర్యలు కొనసాగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు."రష్యా చమురు సంస్థలపై అమెరికా విధించిన ఆంక్షలు మాస్కో కన్నా.. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థనే ఎక్కువగా దెబ్బతీస్తాయి. జాతీయ ప్రయోజనాల విషయంలో రష్యా ను రాజీ పడేలా చేయడంలో ఇటువంటి చర్యలు సఫలీకృతం కావు. పాశ్చాత్య ఆంక్షలను తట్టుకుని నిలబడే సామర్థ్యాన్ని పెంపొందించుకున్నాం. ఆర్థిక, ఇంధన రంగాల్లో మరింత బలపడతాం. శాంతి చర్చలను కొనసాగించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ విషయంలో పెద్ద అడ్డంకులేమీ లేవు. మీడియా లీక్‌లు, రాజకీయ దురుద్దేశంతో కూడిన ప్రకటనలు కన్నా.. దౌత్యమార్గాల ద్వారా ఇవి జరగాలి. పరస్పర గౌరవం, వాస్తవికతతోకూడి ఉండాలి" అని జఖరోవా చెప్పారు.ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపు వ్యవహారం, శాంతి ప్రక్రియపై మాస్కోకు నిబద్ధత లేకపోవడం వల్లే ఈ ఆంక్షలు విధించినట్లు అమెరికా ఆర్థికశాఖ తెలిపింది. తమ నిర్ణయం ఆ దేశ చమురు రంగంపై ఒత్తిడి పెంచుతుందని, దీనివల్ల రష్యా ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం పడుతుందని వ్యాఖ్యానించింది. ఇవి అపారమైన ఆంక్షలని ట్రంప్ సైతం పేర్కొన్నారు. ఈ చర్యలకు ఇదే సరైన సమయమని చెప్పారు. అయితే, ఇవి ఎక్కువకాలం ఉండవని, ఈలోపు యుద్ధ సమస్య పరిష్కారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నూతన సీజేఐ నియామక ప్రక్రియ షురూ

- జస్టిస్ సూర్యకాంత్‌కు అవకాశం
- నవంబరు 23న పదవీ విరమణ చేయనున్న సీజేఐ జస్టిస్ గవాయ్



న్యూఢిల్లీః భారత ప్రధాన న్యాయమూర్తి ఎంపిక ప్రక్రియను ప్రభుత్వం గురువారం ప్రారంభించింది. ప్రస్తుత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పదవీ కాలం నవంబర్ 23న ముగియనున్న నేపథ్యంలో తదుపరి సీజేఐ కోసం కసరత్తు చేపట్టింది. ఈ నేపథ్యంలో తదుపరి సీజేఐ పేరును సిఫారసు చేయాలని సీజేఐ జస్టిస్ గవాయ్‌ను కోరుతూ కేంద్ర న్యాయశాఖ లేఖ రాసింది. గురువారం సాయంత్రం లేదా శుక్రవారం నాటికి పేరును పంపాలని కోరింది. నిబంధనల ప్రకారం ప్రస్తుత సీజేఐ తర్వాత సీనియర్గా ఉన్న సుప్రీంకోర్టు న్యాయమూర్తికి తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా అవకాశం లభిస్తుంది. ఈ మేరకు తగిన సమయంలో కేంద్ర న్యాయ శాఖకు ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి సిఫారసు చేయాల్సి ఉంటుంది.సాధారణంగా %జజీ×% పదవీ విరమణకు నెల ముందే ఈ ప్రక్రియ ప్రారంభమవుతుంది. జస్టిస్ గవాయ్ తర్వాత జస్టిస్ సూర్యకాంత్ సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తిగా ఉన్నారు. ఆయనకే %జజీ×%గా అవకాశం దక్కనుంది. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియమితులైతే నవంబరు 24న ఆయన బాధ్యతలు చేపడతారు. ఆయన దాదాపు 15నెలల పాటు అంటే 2027 ఫిబ్రవరి 29 వరకూ సీజేఐగా కొనసాగుతారు.జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హరియాణాలోని హిసార్లో మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 1981లో అక్కడి ప్రభుత్వ పోస్ట్రాడ్యుయేట్ కాలేజీలో గ్రాడ్యుయేషన్, 1984లో రోహ్తక్లోని మహర్షి దయానంద్ యూనివర్సిటీలో లా డిగ్రీ పట్టా అందుకున్నారు. అనంతరం హిసార్లోనే న్యాయవాద వృత్తి మొదలుపెట్టారు. 1985లో పంజాబ్ హరియాణా హైకోర్టులో ప్రాక్టీసు చేయడం కోసం ఛండీగడ్కు వెళ్లారు. ఆ తర్వాత 2000 జులై 7న అత్యంత పిన్నవయస్సులో హరియాణా అడ్వొకేట్ జనరల్గా నియమితులయ్యారు. 2004 జనవరి 9న పంజాబ్ హరియాణా హైకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం 2018 అక్టోబరు 5న హిమాచల్ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2019 మే 24న సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి అందుకున్నారు. దీంతో పాటు 2024 నవంబరు 12 నుంచి సుప్రీంకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్గా పనిచేస్తున్నారు.

సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్పై దాడికి యత్నం : కాగా, ఇటీవలె ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్పై దాడికి యత్నించారు. ఓ కేసు విచారణ సమయంలో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్పై న్యాయవాది కిశోర్ తన కాలి బూటుతో దాడికి ప్రయత్నించారు. అయితే, భద్రతా సిబ్బంది అప్రమత్తమై దాన్ని అడ్డుకొని ఆయన్ను బయటకు తరలించారు. ఈ క్రమంలో సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించేది లేదంటూ న్యాయవాది నినాదాలు చేశారు. ఈ ఘటనతో సుప్రీం కోర్టులో ఒక్కసారిగా గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. అయితే, ఈ ఘటనను ప్రధాని నరేంద్ర మోదీతో పాటు పలు రాజకీయ పార్టీల నేతలు, న్యాయవాదుల సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.

# సంఘ్ స్వయంసేవకులకు మీనన్ సార్ స్ఫూర్తిదాయకం

**శ్రద్ధాంజలి సభలో మోహన్ భాగవత్**



తిరువనంతపురం :కేరళ ప్రాంత మాజీ సంఘచాలక్ పీ.ఈ.బీ. మీనన్ శ్రద్ధాంజలి సభ కేరళలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆరెస్సెస్ సరసంఘచాలక్ మోహన్ భాగవత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మోహన్ భాగవత్ మాట్లాడుతూ మీనన్ సంఘ్ ను ఓ ఉద్యమంగా కాకుండా ఓ ఆధ్యాత్మిక సాధనగా చూశారన్నారు. మనం వ్యక్తులుగా ఎలా వుండాలో, సంఘ్ ను కుటుంబంలా ఎలా చూసుకోవాలో, స్వయంసేవకులు సంఘ్ కార్యాన్ని ఎలా చేయాలో కూడా చేసి చూపించారన్నారు.ఆయన చూపిన విలువలు మనతోనే ఎప్పటికీ నిలిచి వుంటాయని, వాటిని ఎప్పటికీ నెమరువేసుకోవడానికి, జ్ఞాపకాలుగా చెప్పుకోవడానికి ఉపయోగపడతాయన్నారు. మీనన్ ఆలస్యంగా సంఘ్ లోకి వచ్చినప్పటికీ, వచ్చినప్పటి నుంచీ సంఘ కార్యంలో పూర్తిగా మునిగిపోయారన్నారు.కేరళలోని సంఘ్ స్వయంసేవకులకు మీనన్ సార్ స్ఫూర్తిదాయకమని మోహన్ భాగవత్ నొక్కి చెప్పారు. అనేక సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు నాయకత్వం వహించారని, అందుకే మీనన్ సర్ ను కేరళీయులు ఎప్పటికీ గుర్తుంచుకుంటారన్నారు.కేరళ ప్రాంత సంఘచాలక్ గా పనిచేసిన మీనన్ (88) ఈ నెల తొమ్మిదో తేదీన కన్నుమూశారు. వృత్తిరీత్యా సుప్రసిద్ధ చార్టర్డ్ అకౌంటెంట్. అయితే.. అందరూ ఈయనను మీనన్ సర్ అని పిలుచుకుంటారు. ఈ నెల 9 న అమృత ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ లో కన్నుమూశారు.దేశంలో ఎమర్జెన్సీ విధించిన సమయంలో అప్పటి సంఘ ప్రచారక్ మాధవ్ జీ ద్వారా మీనన్ కి సంఘ పరిచయం ఏర్పడింది .ఆ తర్వాత 1978 లో సంఘ శిక్షావర్గలో పాల్గొన్నారు. అదే యేడాదిలో ఆలువా జిల్లా సంఘచాలక్ గా బాధ్యతలు చెప్పారు. ఆ తర్వాత 1987 లో ఎర్నాకులం విభాగ్ సంఘచాలక్ అయ్యారు.1997లో, మీనన్ సర్ సహ ప్రాంత సంఘచాలక్గా బాధ్యతలు స్వీకరించి 2003 వరకు కొనసాగారు. ఆ తర్వాత ప్రాంత సంఘచాలక్ గా బాధ్యతలు స్వీకరించి, 2021 వరకూ కొనసాగారు. తదనంతరం ఆరోగ్య కారణాల రీత్యా వైదొలిగారు.

# వికాసానికి వినాశనానికి మధ్య పోరు

- పరాన్నజీవి పార్టీగా మారిన కాంగ్రెస్
- 'భూమికి ఉద్యోగం కుంభకోణం'లో ఆర్జేడీ ప్రమేయం ఉంది
- రంగ్దారీ జంగల్‌రాజ్, దాదాగిరీలకు వారి పాలన ప్రతీక
- బిజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా



పట్నా: బిహార్ ఎన్నికలను ఎన్డీయే 'వికాసానికి', ఇండియా కూటమి 'వినాశనానికి' మధ్య జరుగుతున్న పోరుగా భాజపా అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా పేర్కొన్నారు. భాగస్వామ్య పక్షాలను అంతం చేసే పరాన్నజీవి పార్టీగా కాంగ్రెస్పై విరుచుకుపడ్డారు. లాలూ ప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ఆర్జేడీ.. రంగ్దారీ (దోపిడీ), జంగ్రాజ్ (ఆటవిక పాలన), దాదాగిరీ (దౌర్జన్యం)లకు ప్రతీక అని విమర్శించారు. బిహార్లోని ఔరంగాబాద్లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు.తను పట్నాలోనే పుట్టానని, బిహార్లోనే 20 ఏళ్లు గడిపానని.. ఆర్జేడీ చీకటి యుగం గురించి తనకు తెలుసని కేంద్ర మంత్రి నడ్డా పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తామని, వలసలను అడ్డుకుంటామని తేజస్వీ యాదవ్ ఇచ్చిన హామీలు.. 'భూమికి ఉద్యోగం కుంభకోణం'లో ఆర్జేడీ ప్రమేయాన్ని గుర్తుచేస్తున్నాయన్నారు. మాజీ గ్యాంగ్స్టర్ షహబుద్దీన్ తనయుడు ఒసామాకు రఘునాథ్పూర్ నుంచి టికెట్ ఇవ్వడంపై మండిపడ్డారు. బిహార్ విషయంలో ఆ పార్టీకి ఎంత శ్రద్ధ ఉందో ఇది తేటతెల్లం చేస్తోందన్నారు.

**ఆర్జేడీవి తప్పుడు వాగ్దానాలు:** రవిశంకర్ ప్రసాద్ తేజస్వీ యాదవ్ ఆచరణలో సాధ్యం కాని హామీలు ఇస్తున్నారని భాజపా ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. "2.6 కోట్ల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని తేజస్వీ చెబుతున్నారు. దీనికి రూ.12 లక్షల కోట్లు అవసరం అవుతాయి. రాష్ట్ర మొత్తం బడ్జెట్ దాదాపు రూ.3 లక్షల కోట్లు. మరి ఎక్కడి నుంచి ఉద్యోగాలు కల్పిస్తారు?" అని ఓ మీడియా సమావేశంలో ప్రశ్నించారు. ఓటర్లకు ఆర్జేడీ తప్పుడు వాగ్దానాలు ఇస్తోందని, ఆ పార్టీని రాష్ట్ర ప్రజలు విశ్వసించరని చెప్పారు.

విడుదల కానున్నాయి. మరోవైపు అనేక అంతర్జాతీయ విమానాల్లో పవర్ బ్యాంకుల వాడకంపై నిషేధం అమల్లో ఉంది. దీని ప్రకారం డొమెస్టిక్ ఫ్లైట్స్ లో కూడా నిషేధం విధించే అవకాశాలే ఎక్కువ ఉన్నట్టు సమాచారం.

# ఆర్ ఎస్ ఎస్ పథ సంచలన్‌పై కర్నాటక హైకోర్టు తీర్పు

బెంగళూరుః రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కి కర్నాటక హైకోర్టులో భారీ ఊరట లభించింది. పథ సంచలన్ (రూట్ మార్చ్) నిర్వహించే పూర్తి హక్కు ఆరెస్సెస్ కి వుందని హైకోర్టు కలబురగి బెంచ్ తేల్చి చెప్పింది. శాంతి భద్రతలను బూచిగా చూపించి, దాని ముసుగులో సమావేశమయ్యే ప్రాథమిక హక్కును కూడా ఏకపక్షంగా తీసేయ లేమని తేల్చి చెప్పింది. రాజకీయ కారణాలతో, వ్యతిరేకత కారణంగానో, చట్టబద్ధమైన, శాంతియుత కార్యక్రమాలను అణచివేయవద్దని హైకోర్టు ధర్మాసనం తేల్చి చెప్పింది.ఆరెస్సెస్ నేత అశోక్ పాటిల్ దీనిపై ఓ రిట్ పిటిషన్ ను దాఖలు చేయగా కర్నాటక హైకోర్టు ధర్మాసనం స్వీకరించి, విచారణ జరిపింది. పథ సంచలన్ మార్గాన్ని వివరిస్తూ కొత్త దరఖాస్తును జిల్లా కలెక్టర్ కి సమర్పించాలని ఆదేశించింది. అలాగే ఈ దరఖాస్తును పక్షపాతం లేకుండా పరిగణనలోకి తీసుకోవాలని కూడా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీనిపై ఆరెస్సెస్ కార్య శతాబ్ది సందర్భంగా దేశంలో ప్రతి చోటా పథ సంచలన్ జరపాలని ఆరెస్సెస్ నిర్ణయించింది. ఇందులో భాగంగా చిత్తాపూర్ తహశీల్దార్ కి కూడా స్థానిక ఆరెస్సెస్ కార్యకర్తలు పథ సంచలన్ విషయంపై దృష్టికి తీసుకెళ్లారు. కానీ తహసీల్దార్ శాంతిభద్రతల దృష్ట్యా అనుమతి కుదరదని అన్నారు. దీంతో సమస్య తలెత్తింది.హిందూ ఐక్యతకు, జాతీయ సమగ్రత, క్రమశిక్షణతో, శాంతియుతంగా పథ సంచలన్ నిర్వహిస్తోంది సంఘ్. సంఘ్ నిర్వహించే పథ సంచలన్ విషయంలో ఎక్కడా ఎప్పుడూ ఎలాంటి సమస్యలు తలెత్తలేదు. దీని విషయంలో సంఘ్ స్వయంగా తగు జాగ్రత్తలు తీసుకుంటూనే వుంటుంది. రాజ్యాంగ వ్యవస్థలపై అత్యంత నమ్మకం కారణంగా పథ సంచలన్ విషయంపై వ్యవస్థను సంప్రదించింది. కానీ శాంతి భద్రతల నెపంతో అనుమతి నిరాకరించారు.ఆరెస్సెస్ పక్షాన న్యాయవాది అరుణ్ శ్యామ్ వాదిస్తూ, పథ సంచలన్ అనుమతి కోసం సక్రమంగా తాము సంప్రదించామని, ఈ నెల 13 న పోలీసులకు కూడా సమాచారం ఇచ్చామన్నారు. అదే రకంగా 17 వ తేదీన ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కి అధికారికంగా కూడా దరఖాస్తు చేసుకున్నామని పేర్కొన్నారు. అన్ని సక్రమంగా వున్నా.. సరైన కారణాలను చూపించకుండానే అధికారులు అనుమతి నిరాకరించారని పేర్కొన్నారు.దీంతో జస్టిస్ ఎం.జి.ఎస్.



కమల్ ముందు అత్యవసర విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఏ కారణాల రీత్యా తిరస్కరించారో చెప్పాలని కోర్టు కోరింది.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ "ఓ సమూహం నినాదాలు చేయకుండా, నిరసనలు లేకుండా శాంతియుతంగా నడవడానికి అనుమతి అవసరమా? ఏ నిర్దిష్టమైన చట్టం కింద ఆ హక్కును తిరస్కరించవచ్చో చెప్పండి" అంటూ సూటిగా ప్రశ్నించారు.ఆర్ఎస్ఎస్ పథ సంచలన్ ను నవంబర్ 2న నిర్వహిస్తామని పిటిషనర్ కోర్టుకు తెలియజేశారు, ఇటీవలి నెలల్లో కర్ణాటక అంతటా 250 కి పైగా మార్గ సంచాలన్లను ఒక్క శాంతిభద్రతల సమస్య కూడా లేకుండా విజయవంతంగా నిర్వహించారని పిటిషనర్ న్యాయమూర్తి దృష్టికి తీసుకొచ్చారు.

# వియత్నాం హిందూ దేవాలయానికి యునెస్కో గుర్తింపు



న్యూఢిల్లీః ఇప్పటి వరకు హిందూ దేవాలయాలు అంటే మొదట గుర్తుకు వచ్చేది భారతదేశం. అలాంటిది వియత్నాం దేశంలో ఉన్న హిందూ దేవాలయానికి యునెస్కో వారసత్వ గుర్తింపు వచ్చింది. వాస్తవానికి ఇప్పటికీ వియత్నాంలో భారీ హిందూ దేవాలయాల అవశేషాలు ఉన్నాయి. ఈ దేశంలో శివుడు, విష్ణువు, గణేషుడు, బ్రహ్మ విగ్రహాల అవశేషాలు కనిపిస్తాయి. ఈ దేశంలో హిందూ విస్తారమైన ప్రాంగణాల్లో విస్తరించి ఉన్న దేవాలయాల శిథిలాలు కనిపిస్తున్నాయి. ఈ దేశంలోని హిందూ దేవాలయానికి యునెస్కో వారసత్వ గుర్తింపు వచ్చింది.

**మై సన్‌ఆలయానికి ప్రత్యేక గుర్తింపు..**

ఈ దేశాన్ని ఒకప్పుడు హిందూ రాజులు పరిపాలించారు. ఆ సమయంలో ఈ రాజులు అక్కడ దేవాలయాలను నిర్మించారు. పర్వతాల మధ్య ఉన్న ఒక భారీ ఆలయ సముదాయం అవశేషాలను ఇప్పుడు యునెస్కో వారసత్వ ప్రదేశంగా గుర్తించింది. దీనికి మై సన్ అని పేరు పెట్టారు. ప్రపంచవ్యాప్తంగా వేలాది మంది పర్యాటకులు దీని నిర్మాణ శైలిని చూసి ఆశ్చర్యపోతున్నారు. ఈ దేవాలయంలో ఒక ప్రత్యేకమైన శివలింగం ఉంది. ఇది ప్రపంచంలో మరెక్కడా కనిపించని అరుదైన శివలింగం అని పర్యాటకులు చెబుతున్నారు.వియత్నాం చరిత్ర ప్రకారం.. దేశాన్ని హిందూ రాజులు 4వ శతాబ్దం నుంచి 13వ శతాబ్దం వరకు పరిపాలించారు. ఆ సమయంలో ఈ ప్రాంతాన్ని చంపా సామ్రాజ్యం అని పిలిచేవారు. అప్పుడు ఇక్కడ హిందూ సంస్కృతి అభివృద్ధి చెందింది. ఈ చంపా సామ్రాజ్యంలో శివుడిని విశేషంగా పూజించేవారు. నిజానికి హిందూ రాజులు పర్వతాలు, నది చుట్టూ ఈ చంపా రాజ్యాన్ని స్థాపించారు. వారు ఈ మైసన్ ప్రదేశాన్ని వారి తమ మతపరమైన, రాజకీయ రాజధానిగా చేసుకున్నారని చరిత్రకారులు చెబుతున్నారు. ఈ రాజ్యాన్ని క్రీ.శ. 192లో చంపా రాజు భద్రవర్మన్ స్థాపించారు. చంపా రాజులు భారతీయ సంస్కృతిచే బాగా చరిత్రకారులు అభిప్రాయపడుతున్నారు.ఈ రాజులు తమను తాము భద్రవర్మన్, హరివర్మన్, విక్రమవర్మన్ వంటి సంస్కృత పేర్లతో పిలుచుకున్నారు. వీళ్ల రాజ్యంలో అధికారిక భాషగా సంస్కృతం ఉండేది. వారు భారతీయ దేవతలను, ముఖ్యంగా శివుడు, విష్ణువు, కృష్ణుడిని అధికారిక మతంగా అభివర్ణించి ఆరాధించారు. మై సన్లోని చాలా ఆలయాలు శివుడికి అంకితం చేయబడ్డాయి. ఈ ఆలయాలను భద్రేశ్వర అని పిలుస్తారు. దీని అర్థం "రాజు దేవుడు" అని చెబుతారు. వియత్నంలో నిర్మిణించిన ఈ ఆలయాలు అన్ని కూడా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, దక్షిణ భారత శైవ దేవాలయాల నిర్మాణం నుంచి ప్రేరణ పొంది నిర్మించినట్లు కనిపిస్తున్నాయి. దేవాలయాలలో కనిపించే శివలింగం, నంది, త్రిమూర్తి శిల్పాలు పది శతాబ్దాల క్రితం వియత్నాంలో హిందూ మతం, దాని మతపరమైన ఆచారాలు ఉన్నాయని సూచిస్తున్నాయి.

**మైసన్‌ఆలయ ప్రత్యేకతలు..**

పర్వతాల మధ్య ఉన్న ఈ మైసన్ శివాలయాలు.. తూర్పు వైపు తెరిచి ఉన్న ఆలయ ద్వారాల ద్వారా ఉదయం మొదటి సూర్య కిరణాలు శివలింగంపై పడే విధంగా నిర్మించబడ్డాయి. ఈ ఆలయం మేరు పర్వతం ఆకారంలో కనిపిస్తున్నాయి. ఈ దేవాలయాల ఆకారం భారతీయ పర్వత మేరును పోలి ఉంటాయని చరిత్రకారులు చెబుతున్నారు. ఈ దేవాలయాలు ఎర్ర ఇటుకలతో నిర్మించారని, ఈ శిఖర ఆకారపు దేవాలయాలు విష్ణువు అవతారాలు, అప్సరసలు, యుద్ధ దృశ్యాలతో సహా హిందూ పురాణాల నుంచి ప్రేరణ పొంది నిర్మించినట్లు కనిపిస్తున్నాయి. మైసన్ దేవాలయాల వద్ద జరిపిన తవ్వకాలలో బయటపడిన అనేక సంస్కృత శాసనాలు చంపా రాజులు సంస్కృతాన్ని మతపరమైన, పరిపాలనా భాషగా స్వీకరించారని సూచిస్తున్నాయి. ఈ శాసనాలు హిందూ ఆరాధన ఆచారాలు, రాజుల దాతృత్వం "మహేశ్వర," "నారాయణ," "లక్ష్మి" వంటి దేవతల పేర్లను ప్రస్తావించాయి.

**సహాయం చేసిన భారత్..**

మైసన్ ఒక మతపరమైన ప్రదేశం మాత్రమే కాదు, వియత్నాం గడ్డపై భారతదేశం %-% వియత్నాం సాంస్కృతిక కలయికకు నిదర్శనం. ఇండియా-వియత్నాం మధ్య శతాబ్దాల నాటి సంబంధాన్ని ఈ దేవాలయం వెల్లడిస్తుంది. భారతదేశ రాజులు ఇక్కడ తమ సామ్రాజ్యాలను స్థాపించి, ఇండియాతో నిరంతర వాణిజ్యం జరిపించే వారు. అలాగే చంపా సామ్రాజ్యంలో భారతీయ హిందూ ఆలోచన, నిర్మాణ సంప్రదాయాలు, చేతి పనులను ప్రోత్సహించే వారు. ఈ స్థలాన్ని సంరక్షించడంలో భారతదేశం వియత్నాంకు సహాయం చేసిందని ఈ వారసత్వ ప్రదేశంలో ప్రదర్శించిన శిలాఫలకాల ద్వారా రుజువు అవుతుంది.

**వియత్నాంలో ఈ ప్రదేశం ఎక్కడ ఉంది..**

వియత్నాం మైసన్ హెరిటేజ్ సైట్ క్వాంగ్ నామ్ ప్రావిన్స్‌లోని డుయోయ్ ఫు కమ్యూనల్, డుయోయ్ సుయెన్ జిల్లాలో ఉంది. ఈ ఆలయాలు ఒక విశాలమైన ప్రాంగణంలో ఉన్నాయి. వీటిని 1999లో యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తించింది. పర్వతాలు, అడవులతో అందమైన లోయలో ఉన్న ఈ ప్రదేశానికి ప్రయాణం నిజంగా ఆకర్షణీయంగా ఉంటుందని పర్యాటకులు చెబుతున్నారు. ఈ లోయ సుమారు రెండు కిలోమీటర్ల వెడల్పుతో, రెండు పర్వత శ్రేణుల మధ్య ఉంది. ఈ పర్వతాల మధ్య థు బోన్ నది ప్రవహిస్తుంది. మైసన్ దేవాలయాల వద్ద జరిపిన తవ్వకాలలో బయటపడిన అనేక సంస్కృత శాసనాలు చంపా రాజులు సంస్కృతాన్ని మతపరమైన, పరిపాలనా భాషగా స్వీకరించారని సూచిస్తున్నాయి. ఈ శాసనాలు హిందూ ఆరాధన ఆచారాలు,వియత్నంలో నిర్మిణించిన ఈ ఆలయాలు అన్ని కూడా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, దక్షిణ భారత శైవ దేవాలయాల నిర్మాణం నుంచి రాజుల దాతృత్వం "మహేశ్వర," "నారాయణ," "లక్ష్మి" వంటి దేవతల పేర్లను ప్రస్తావించాయి.ఈ ప్రదేశం వియత్నాంలోని ప్రసిద్ధ పర్యాటక నగరం డా నాంగ్ నుంచి దాదాపు 68–70 కిలోమీటర్ల దూరంలో ఉంది. అనేక యుద్ధాలలోప్రేరణ పొంది నిర్మించినట్లు కనిపిస్తున్నాయి. ఈ ప్రదేశం తీవ్రంగా నష్టపోయింది. వియత్నాం యుద్ధం (1955–1975) సమయంలో అమెరికన్ బాంబు దాడి ముఖ్యంగా ఆలయ సముదాయంలోని అనేక దేవాలయాలను ధ్వంసం చేశాయి. భారత పురావస్తు సర్వే అనేక ఆలయ సముదాయాల పరిరక్షణను పూర్తి చేసింది. వాటి పునర్నిర్మాణం, పరిరక్షణ, నిర్వహణ కోసం భారతదేశం యుఎస్ డాలర్లు4.8 మిలియన్లకు పైగా ఆర్థిక సహాయం అందించింది.

# విమానాల్లో పవర్ బ్యాంకులు నిషేధం!



న్యూఢిల్లీ : దేశీయ విమానాల్లో( ఇకపై పవర్ బ్యాంకులను నిషేధించనుంది కేంద్ర పౌర విమానయాన శాఖ. అయితే ఇటీవల ఇండిగో డొమెస్టిక్ ఫ్లైట్ లో ఓ ప్యాసింజర్ పవర్ బ్యాంకు నుంచి మంటలు వచ్చాయి.దీనిపై త్వరలోనే మార్గదర్శకాలు విడుదల కానున్నాయి. వెంటనే అప్రమత్తం అయిన విమాన సిబ్బంది మంటలను ఆర్పివేయగా.. పెను ప్రమాదం తప్పినట్లయింది. ఈ క్రమంలో దేశీయ విమాన సర్వీసుల్లో పవర్ బ్యాంకులను నిషేధించే అంశాన్ని డీజీసీఏ పరిశీలిస్తోంది. లేదా తక్కువ పవర్ సామర్థ్యం ఉన్నవాటిని మాత్రమే అనుమతించే విషయాన్ని కూడా పరిశీలిస్తున్నట్టు తెలిపింది. దీనిపై త్వరలోనే మార్గదర్శకాలు విడుదల కానున్నాయి. మరోవైపు అనేక అంతర్జాతీయ విమానాల్లో పవర్ బ్యాంకుల వాడకంపై నిషేధం అమల్లో ఉంది. దీని ప్రకారం డొమెస్టిక్ ఫ్లైట్స్ లో కూడా నిషేధం విధించే అవకాశాలే ఎక్కువ ఉన్నట్టు సమాచారం.

# రక్షణ రంగానికి ఊతం

**రూ.79 వేల కోట్ల ప్రతిపాదనలకు ఆమోదం**




న్యూఢిల్లీ భారత త్రివిధ దళాల సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా రక్షణశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రూ.79 వేల కోట్ల వ్యయంతో ఆయుధాలు, సైనిక పరికరాల కొనుగోలుకు పచ్చజెండా ఊపింది.శాంతి పరిరక్షక కార్యకలాపాలు, విపత్తుల వేళ సహాయక చర్యల వంటి వాటిని నిర్వహించడంలో కూడా తోడ్పడతాయి.అనంతరం ఆయుధాల కొనుగోలుకు సంబంధించి ఇది రెండో ప్రధాన నిర్ణయం. అంతకుముందు రూ.67 వేల కోట్ల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు.ఎల్పీడీలు అనేవి ఒక రకమైన యుద్ధ నౌకలు. భారీ సైనిక పరికరాలు, బలగాలను స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఏఎల్డబ్ల్యూటీల ద్వారా.. సంప్రదాయ, అణు, చిన్నపాటి జలాంతర్గాములను టార్గెట్ చేసుకోవచ్చు. నాగ్ క్షిపణి వ్యవస్థ , టార్పిడోలు, ఎలక్ట్రానిక్ నిఘా వ్యవస్థల వంటివి ఇందులో ఉన్నాయి. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో సమావేశమైన డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ సంబంధిత ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది.డీఏసీ ఆమోదించిన ప్రతిపాదనల్లో ల్యాండింగ్ ప్లాట్‌ఫాం డాక్స్ , అడ్వాన్స్ లైట్‌వెయిట్ టార్పిడోలు , 30 ఎంఎం నేవల్ సర్ఫేస్ గన్స్ (ఎన్ఎస్జీ), ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్ఫ్రారెడ్ సెర్చ్, ట్రాక్ సిస్టమ్, హై మొబిలిటి వెహికల్స్, కొలాబరేటివ్ లాంగ్ రేంజ్ టార్గెట్ సాచురేషన్/డిస్ట్రక్షన్ సిస్టమ్ వంటివి ఉన్నాయి. 'ఆత్మనిర్భర్ భారత్'కు ఇది మరింత ఊతమిస్తుందని రక్షణశాఖ తెలిపింది. 'ఆపరేషన్ సిందూర్' అనంతరం ఆయుధాల కొనుగోలుకు సంబంధించి ఇది రెండో ప్రధాన నిర్ణయం. అంతకుముందు రూ.67 వేల కోట్ల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు.ఎల్పీడీలు అనేవి ఒక రకమైన యుద్ధ నౌకలు. భారీ సైనిక పరికరాలు, బలగాలను తరలించేందుకు ఇవి ఉపయోగపడతాయి. శాంతి పరిరక్షక కార్యకలాపాలు, విపత్తుల వేళ సహాయక చర్యల వంటి వాటిని నిర్వహించడంలో కూడా తోడ్పడతాయి. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఏఎల్డబ్ల్యూటీల ద్వారా.. సంప్రదాయ, అణు, చిన్నపాటి జలాంతర్గాములను టార్గెట్ చేసుకోవచ్చు. నాగ్ క్షిపణి వ్యవస్థతో శత్రువుల వాహనాలు, బంకర్లను ధ్వంసం చేయొచ్చని రక్షణశాఖ వెల్లడించింది.



"ఆలోచనలు కుందేళ్ళ లాంటివి. మీరు ఒక జంటను పొందుతారు మరియు వాటిని ఎలా నిర్వహించాలో నేర్చుకుంటారు మరియు త్వరలో మీకు ఒక డజను ఉంటుంది."

- జాన్ స్టెయిన్బెక్



"మీరు ఇంతకు ముందు లేనిదాన్ని తయారు చేసినప్పుడు ప్రపంచం ఎల్లప్పుడూ ప్రకాశవంతంగా కనిపిస్తుంది."

- నీల్ గైమాన్



"సృజనాత్మకత అంటే కొత్తగా చేయడం గురించి కాదుబీ అది కొత్త కళ్ళతో చూడటం గురించి."

- మార్సెల్ ప్రౌస్ట్




# జగన్ అబద్ధాలు బహిర్గతం

● పీపీపీతో విద్యార్థులకు న్యాయం! ● లీజు విధానంలో 33 సంవత్సరాలే కాలేజీలు ఇస్తాం

● ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మీడియా సమావేశం వివరాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో వైద్య విద్యను విస్తృతం చేయాలనే దృఢ సంకల్పంతో కూటమి ప్రభుత్వం చంద్రబాబు గారి నాయకత్వంలో కొత్తగా 10 మెడికల్ కాలేజీలను పీపీపీ పద్ధతిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ తెలిపారు. జగన్ రెడ్డి హయాంలో వైద్య విద్య రంగం పూర్తిగా స్థంభించిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో ప్రచార ఆర్భాటాలు తప్ప, జగన్ ఒక్క మెడికల్ కాలేజీని కూడా పూర్తి స్థాయిలో నిర్మించలేకపోయారని దుయ్యబట్టారు. పీపీపీ విధానం దేశవ్యాప్తంగా విజయవంతంగా అమలవుతోందని, రాష్ట్రంలో కూడా అదే నమూనా ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఈ పద్ధతిలో ప్రభుత్వమే కళాశాలలు, ఆసుపత్రులు నడిపిస్తుందని, ప్రైవేటు రంగం కేవలం మౌలిక సదుపాయాల అభివృద్ధికి మాత్రమే సహకరిస్తుందని తెలిపారు. జగన్ ప్రచారం చేస్తున్నట్టుగా భూములు శాశ్వతంగా ప్రైవేటు వారికి ఇస్తున్నారని చెప్పడం అబద్ధమని అన్నారు. జీవో నంబర్ 590 ప్రకారం కేవలం లీజు పద్ధతిలో 33 సంవత్సరాలు మాత్రమే ఇవ్వబడుతుందని, ఆ తర్వాత తిరిగి ప్రభుత్వానికి వస్తాయని నసీర్ అహ్మద్ స్పష్టం చేశారు. రాబోయే రెండు సంవత్సరాల్లో 1750 మెడికల్ సీట్లు అందుబాటులోకి వస్తాయని, అందులో 220 కొత్త సీట్లు చేరనున్నాయని చెప్పారు. వాటిలో 110 సీట్లు కన్వీనర్ కోటాలో మెరిట్ విద్యార్థులకు లభిస్తాయని వెల్లడించారు. అలాగే ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీలకు రిజర్వేషన్ల ప్రకారం అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. జగన్ ప్రభుత్వం కేంద్రం ఇచ్చిన 630 కోట్ల నిధులను సరిగ్గా వినియోగించకపోవడం వల్ల కాలేజీలు పూర్తి చేయలేదని విమర్శించారు. "జగన్ హయాంలో వైద్య విద్య కుంటుపడింది, కానీ కూటమి ప్రభుత్వం విద్యార్థులకు కొత్త అవకాశాలను తెస్తుంది," అని నసీర్ అహ్మద్ అన్నారు. అలాగే మద్యం విషయంలో జగన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ఎద్దేవా చేశారు. "జగన్ మీ పాలనలో ఒక్క బాటిల్కి అయినా క్యూఆర్ కోడ్ పెట్టి అమ్మారా?" అని ప్రశ్నించారు. గతంలో నకిలీ మద్యం వల్ల జంగారెడ్డి గూడెంలో 27 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనను గుర్తుచేశారు. "మద్యం వ్యాపారిగా పనిచేసిన జగన్ రెడ్డి ఈరోజు నీతి వాక్యాలు చెబుతుండటం దురదృష్టకరం," అని మండిపడ్డారు. నకిలీ మద్యం తయారీలో పాల్గొన్న ముఠా మేస్త్రి జోగి రమేష్ జగన్ కు సన్నిహితుడని ఆరోపించారు.

కూటమి ప్రభుత్వం ప్రజల భద్రత కోసం 'సురక్ష యాప్' ద్వారా నకిలీ మద్యం విక్రయాలను అరికట్టే చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్రజల్ని మభ్యపెట్టే జగన్ అబద్ధాలకు ఇక ప్రజలే సమాధానం చెబుతారని నసీర్ అహ్మద్ గారు హితవు పలికారు.



# పెట్టుబడులకు అనుకూల వాతావరణం

● పెట్టుబడిదారులు క్యూ కట్టేలా డబుల్ ఇంజన్ సర్కార్ పాలన ● 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీకి ఊతం

● 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మెన్ లంకా దినకర్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో అనుకూల వాతవరణం ఉన్నందువల్లే పెట్టుబడులు భారీ స్థాయిలో వస్తున్నాయని 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మెన్ లంకా దినకర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సూపర్ ఫాస్ట్ సర్కార్ పాలన ఫలితంగా ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారులు రాష్ట్రం వైపు చూస్తున్నారని, కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ఊతం ఇచ్చేలా పెట్టుబడుల ఆకర్షణ నేడు జరుగుతున్నదని ఆయన తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయంలోని తన చాంబరులో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ 2019 ముందే అదానీ డాటా సెంటర్ అంకురార్పణ జరిగినదని, అయితే 2019 – 24 మధ్య ఒక్క అడుగు ముందుకు పడలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో కేవలం 888.13 మిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను మాత్రమే సాధించడం జరిగిందని, అయితే, నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో ఒక్క గూగుల్ డాటా సెంటర్ నుండి 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి సాధించడం జరిగిందన్నారు. 2024 – 25 సంవత్సరానికి అన్ని రకాల పెట్టుబడులు 4.47 లక్షల కోట్ల రూపాయలు వచ్చినా, అందులో విదేశీ పెట్టుబడులు 233.14 మిలియన్ డాలర్లు మాత్రమే ఉండడానికి గత ప్రభుత్వ పెట్టుబడుల ప్రతికూల వాతావరణమే కారణమన్నారు. 2024 అనంతరం ఒక వైపు కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ జీ నేతృత్వంలోని ప్రభుత్వం సమయోచిత సహాయం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దార్శనికత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి సమన్వయం మరియు పెట్టుబడుల కోసం ఐటీ శాఖ మంత్రి లోకేష్ గారి నిరంతర కసరత్తు కలిసి నేడు ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అతి పెద్ద విదేశీ పెట్టుబడుల గమ్యస్థానంగా అవతరించిందన్నారు. నేడు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమగ్ర అభివృద్ధి ప్రణాళిక తో ముందుకు దూసుకెళ్తున్నాయన్నారు. విశాఖ కేంద్రంగా ఉత్తరాంధ్ర రాష్ట్ర ఆర్థిక రాజధానిగా దేశీయ మరియు విదేశీ పెట్టుబడుల ఆకర్షణ, రాయలసీమలో కోపర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కారిడార్లు, డ్రోన్ పార్క్ వంటి వస్తు తయారీ పరిశ్రమల హబ్ గా మరియు హార్టికల్చర్ జోన్ గా అభివృద్ధి మరియు మధ్య ఆంధ్రలో రాజధాని అమరావతి నిర్మాణం, క్వాంటం వ్యాలీ ఏర్పాటు, రామాయపట్నం మరియు మచిలీపట్నం పోర్ట్ నిర్మాణం మరియు బీపీసీఎల్, ఇండోసోల్ వంటి పరిశ్రమలు ఏర్పాటుతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి ద్వారా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ జీ సహాయ సహకారాలతో దూసుకెళ్తుందన్నారు.రాష్ట్రంలో 18 నెలల కూటమి ప్రభుత్వం 11 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించడం డబుల్ ఇంజిన్ సర్కార్ సాధించిన విజయం అన్నారు. 2047 నాటికి సగటున 15% వృద్ధితో 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా స్వర్ణ ఆంధ్రప్రదేశ్ అవతరించే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోడీ జీ సంకల్పం వికసిత్ భారత్ లో కీలక భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పని చేస్తున్నారన్నారు.

వైజాగ్ నుండి 1 ట్రిలియన్ డాలర్ల జీఎస్డిపి లక్ష్యం అని మంత్రి లోకేష్ అన్నారు, ఆ సంకల్పం సాధ్యమేనన్నారు. ఐటీ మరియు ఐటీ ఆధారిత రంగం, ఫార్మా, హైడ్రో పవర్ వంటి గ్రీన్ ఎనర్జీ, మిట్టల్ వంటి కొత్త ఉక్కు పరిశ్రమలు, ఎగుమతులు మరియు దిగుమతుల కోసం నౌకాయానం, భోగాపురం విమానాశ్రయం మరియు పుష్కలంగా ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించే పర్యాటక రంగం వంటి అన్నిరకాల హంగులు వైజాగ్ సొంతం కారణంగా వారి సంకల్పం సాధ్యమవుతుందన్నారు.

2047 నాటికి స్వర్ణ ఆంధ్రప్రదేశ్ లో " వికసిత్ విశాఖ " లక్ష్యంతో కార్యాచరణకు 15 బిలియన్ డాలర్ల గూగుల్ పెట్టుబడులు ఒక మంచి ప్రారంభం అన్నారు. 2018 – 2019 లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ఆకర్షణలో మన రాష్ట్రం 5 వ స్థానంలో ఉంటే, గత ప్రభుత్వ రివర్స్ పాలనతో 14 వ స్థానంకి చేరుకుందన్నారు. రాబోయే ఒక సంవత్సరంలో మరల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ ని అగ్రస్థానంలో నిలపడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అన్నారు.గత ప్రభుత్వ పాలనలో పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లతో, కియా మోటార్స్ వంటి సంస్థలను గత ప్రజా ప్రతినిధుల బెదిరింపులతో, అమరావతి పైన కుట్రలతో దేశీయ మరియు విదేశీయ పెట్టుబడి దారులు రాష్ట్రం వైపు చూడాలంటే బెంబేలెత్తారన్నారు.

గత పాలనలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ అదమ స్థానంలో నిలిచిందన్నారు. వైజాగ్ లో జరగబోయే పారిశ్రామిక సదస్సులో గూగుల్, మిట్టల్ స్టీల్, హైడ్రో పవర్ వంటి ప్రాజెక్టుల పెట్టుబడుల ఆకర్షణ ఒప్పందాలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేసి చూపుతుందన్నారు.

ప్రధాని నరేంద్ర మోడీ జీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సమన్వయ సహాయ సహకారాలతో రాష్ట్రంలో ఒక వైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దార్శనికతతో, మరో వైపు పెట్టుబడుల ఆకర్షణ కోసం పట్టుదల తో ముందుకు సాగుతున్న విద్య మరియు ఐటీ శాఖ మంత్రి లోకేష్ గారికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జోడీ స్వర్ణ ఆంధ్రప్రదేశ్ ను వికసిత్ భారత్ లో భాగస్వామ్యం చేసేందుకు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు.

# పరాకాష్టకు చేరిన కొలికపూడి, కేశినేని చిన్నీ వివాదం

● కొలికపూడి 5 కోట్ల ఆరోపణలు..! ● రూ.1.80 కోట్లు ఇచ్చినట్లు బ్యాంకు స్టేట్ మెంట్లు చూపుతున్న కొలికపూడి ● కొలికపూడి కోవర్టు అంటూ కేశినేని చిన్నీ ఆరోపణలు ● తీవ్రంగా స్పందించిన పార్టీ, ఇరువురిని కార్యాలయానికి రావాలని పిలుపు



ఏపీస్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విజయవాడ ఎంపీ కేశినేని చిన్నీ, తిరువూరు శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాస్ ల మధ్య వివాదం పరాకాష్టకు చేరుకుంది. ఒకరిపై మరొకరు బాహాటంగా విమర్శలు చేసుకున్నారు. సీటు కోసం తాను ఎంపీ కేశినేనికి రూ.5 కోట్లకు బేరం కుదుర్చుకున్నానని, అందులో రూ.1.80 కోట్లు చెల్లించానని గురువారం ఆరోపించారు. అదేమీ లేదు...తూచ్ అంటూనే ఎంపీ కేశినేని చిన్నీ కొలికపూడిపై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. అతను వైసీపీకి కోవర్టు అని, టీడీపీ రహస్యాలన్నీ ఇతర పార్టీలకు చేర్చుతూ నమ్మక ద్రోహానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేసిన హైకమాండ్ ఇద్దరినీ పిలిపిస్తోంది. గత కొంతకాలంగా ఎంపీ కేశినేని చిన్నితో సాగుతున్న యుద్ధానికి పరాకాష్టగా ఇవాళ ఎమ్మెల్యే కొలికపూడి తన వాట్సాప్ లో సంచలన స్టేటస్ పెట్టారు. అందులో ఆయన పార్టీ టికెట్ కోసం కేశినేని చిన్ని తనను ఐదు కోట్లు డిమాండ్ చేశారని, అరవై లక్షల చొప్పున మూడు విడతలుగా తాను చెల్లించానని తెలిపారు. అందుకు ఆధారంగా తన బ్యాంకు స్టేట్మెంట్ ను కూడా వాట్సాప్ స్టేటస్ లో పెట్టారు. అక్కడితో ఆగకుండా చిన్నికి తాను ఇచ్చిన డబ్బు వివరాలపై శుక్రవారం మాట్లాడుకుందామని కూడా హింట్ ఇచ్చారు. దీనిపై ఎంపీ కేశినేని చిన్ని ఘాటుగా స్పందించారు. నిన్న మొన్నటివరకూ తనను దేవుడు అన్న కొలికపూడి ఇప్పుడు దెయ్యం ఎందుకు అయ్యానో సమాధానం చెప్పాలన్నారు. చంద్రబాబును అవమానించిన వాళ్లకి పదవులు ఎలా ఇస్తామని ప్రశ్నించారు. తాను కోవర్టులకు పదవులు ఇవ్వనని కేశినేని చిన్ని స్పష్టం చేశారు. తాను డబ్బులకు పదవులు ఇచ్చేవాడిని కాదన్నారు. ఎవరు ఎవరి పంచన చేరారో అందరికీ తెలుసన్నారు. కొలికపూడి పదవుల కోసమే ఇదంతా చేస్తున్నారని తేల్చేశారు. ఈ వ్యవహారం అధిష్టానానికి చేరిందని, వాళ్లే చూసుకుంటారని చిన్ని తెలిపారు. మరోవైపు ఎంపీ కేశినేని చిన్నిపై కొలికపూడి ఆరోపణలు, దానికి చిన్ని ఇచ్చిన కౌంటర్ పై టీడీపీ అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇద్దరికీ ఫోన్ చేసి రేపు తమను కలవాలని పార్టీ నేతలు సూచించారు. దీంతో కొలికపూడి, చిన్ని ఇద్దరూ రేపు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి వెళ్లి నేతల్ని కలవబోతున్నారు. గతంలోనూ ఓసారి వీరిద్దరికీ మధ్య మాటల యుద్ధం జరిగినట్లు అధిష్టానం జోక్యం చేసుకుంది. దీంతో అప్పట్లో సద్దుమణిగిన వీరిద్దరూ మళ్లీ గళం విప్పారు.



# అత్యాచారయత్న బాలిక కుటుంబానికి 'మహిళా కమిషన్' అండ

● బాధితురాలితో మాట్లాడి ధైర్యం చెప్పిన కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ ● బాధిత కుటుంబానికి ఆర్థిక ఉపాధి చేయూతకు ప్రభుత్వానికి సిఫార్సు ● బాలికలు, మహిళలపై అఘాయిత్యాలెదురైతే మానవీయకోణంలో బాధితుల్ని ఆదుకోవడం సామాజిక బాధ్యతన్న రాయపాటి శైలజ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మైనర్ బాలికలు, మహిళలపై అఘాయిత్యాలు జరిగినప్పుడు రాజకీయ ప్రస్తావనల్ని పక్కనపెట్టి మానవీయకోణంలో బాధితుల్ని ఆదుకోవడం సామాజిక బాధ్యతని ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ పిలుపునిచ్చారు. కాకినాడ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తుని అత్యాచారయత్న బాధితురాలితో, ఆమె బంధువులతోనూ గురువారం రాయపాటి శైలజ వాట్సప్ వీడియో కాల్ ద్వారా మాట్లాడారు. స్థానిక సీడీపీఓ ఫోన్ ద్వారా మాట్లాడిన బాధితురాలి తల్లి స్థానికంగా తమ కుటుంబానికి ఎదురయ్యే పరిస్థితులను, ఆర్థిక స్థితిగతులను కమిషన్ చైర్ పర్సన్ కు వివరించారు. అయితే, బాధిత విద్యార్థిని ఆరోగ్యంగా కోలుకునే వరకు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని స్థానిక సీడీపీఓ సిబ్బందిని రాయపాటి శైలజ ఆదేశించారు. ఈ కేసులో నిందితుడి ఆత్మహత్య నేపథ్యంలో స్థానికంగా వచ్చే వత్తిళ్ళకు భయపడొద్దని బాధిత విద్యార్థిని తల్లికి ఆమె ధైర్యం చెప్పారు. బాలిక ఆరోగ్యం, చదువు విషయంలో మహిళా కమిషన్ అన్నివిధాలా అండగా ఉంటుందని రాయపాటి శైలజ హామీనిచ్చారు.

ఈ ఘటనపై ప్రభుత్వం నుంచి వేగవంతమైన స్పందన రావడం హర్షణీయమన్నారు. బాధిత కుటుంబానికి సొంతింటితో పాటు ఆర్థిక ఉపాధితోడ్పాటుకు ప్రభుత్వానికి మహిళా కమిషన్ నుంచి సిఫార్సు చేస్తామని కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు.

# ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసే కుట్ర

● ఏపీ సి సి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శ

● రూ.2,700 కోట్లు విడుదల చేయాలని డిమాండ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో చేసిన వైద్యానికి బిల్లుల ఇవ్వాలని ఆసుపత్రులు రోడ్డెక్కడం విచారకరం అని ఏపీసీసీ చీఫ్ షర్మిళా రెడ్డి విమర్శించారు. గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ వైద్యం చేసిన వైద్యశాలలకు 2700 కోట్లు బకాయిలు పెట్టడం దుర్మార్గం అని ఆమె విమర్శించారు. ఇంత జరుగుతున్నా మౌనం వహించడం సీఎం చంద్రబాబు మూర?పు చర్యకు నిదర్శనం అన్నారు. వైద్యం అందక జనం గగ్గోలు పెడుతుంటే చోద్యం చూడటం అత్యంత దారుణంగా ఉందని విమర్శించారు. 15 రోజులుగా సేవలు నిలిపేసి లక్షమంది రోగులను తిప్పి పంపిస్తున్న ప్రభుత్వంలో చలనం రావటం లేదని ఆమె ధ్వజమెత్తారు.సర్జరీలు జరగక పేదలు నానా అవస్థలు పడుతున్నారు. అయినా బిల్లుల చెల్లింపుకు కూటమి ప్రభుత్వానికి మనసు కరగలేదన్నారు.. వారి ఆర్తనాదాలు పట్టటం లేదా అని విమర్శించారు.ఇది ఆరోగ్యశ్రీ ని నిర్వీర్యం చేసి పూర్తిగా చంపే కుట్రనే. పేదోడికి ఉచిత వైద్యం దూరం చేయాలని చూడటమే అన్నారు. వైద్యం కోసం మళ్ళీ ఆస్తులు అమ్ముకోవాలని చెప్పకనే చెప్తున్నారు.బకాయిల చెల్లింపుకు ప్రభుత్వమే బేరసారాలకు దిగడం సిగ్గుచేటుగా ఉన్నది షర్మిలా రెడ్డి విమర్శించారు.చేసిన వైద్యానికి బిల్లులు పెండింగ్ పెట్టడం కూటమి ప్రభుత్వ దిక్కుమాలిన చర్యకు అద్దం పడుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ని కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆరోగ్యశ్రీ బిల్లులు తక్షణమే చెల్లించాలని.మళ్ళీ డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

# మీ మూలధనం మీ హక్కు ప్రత్యేక ప్రచార కార్యక్రమం...

● క్లైమ్ చేయని డిపాజిట్లను ఖాతాదారులు, హక్కుదారులు తిరిగి పొందే విధానంపై అవగాహన....

● ఈ నెల 24 నుండి డిసెంబర్ 31 వరకు ప్రచార కార్యక్రమం...

● స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ (ఎస్ఎల్ బిసి) కన్వీనర్ సివిఎన్ భాస్కరరావు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆర్థిక సేవల విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 24 నుండి డిసెంబర్ 31 వరకు త్రైమాసికంలో 'మీ మూలధనం – మీ హక్కు ( యువర్ మనీ – యువర్ రైట్) ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ కన్వీనర్ సివిఎన్ భాస్కరరావు ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థలలో ఉన్న క్రియిమ్ చేయని (అన్ క్లయిమ్డ్) డిపాజిట్లను వాటి ఖాతాదారులు, హక్కుదారులు తిరిగి పొందే విధానంపై ప్రజలకు ప్రచార కార్యక్రమంలో అవగాహన కల్పిస్తామన్నారు.ఈ నెల 24 వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో అవగాహన శిబిరాలు (క్యాంపులు) నిర్వహించబడతాయన్నారు.

జిల్లాలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న అన్ని బ్యాంకుల జిల్లా స్థాయి అధికారులు, నియంత్రణాధికారులు, ప్రధాన బీమా సంస్థలు, మ్యూచువల్ ఫండ్ మరియు పెన్షన్ ఫండ్ విభాగాల ప్రతినిధులు శిబిరాల (క్యాంపు)లో పాల్గొంటారన్నారు. బ్యాంకులు, బీమా సంస్థలు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి ఖాతాదారులకు వాడుకలో లేని ఖాతాలు, క్లెయిమ్ చేయని డిపాజిట్లు తిరిగి పొందే విధానం పై సమాచారాన్ని అందిస్తాయ న్నారు.

షార్ట్ ఫిల్మ్ ప్రదర్శన ద్వారా కూడా ఆర్థిక అవగాహన కల్పించటం జరుతుందని అన్నారు. వీటితో పాటు తొలి దశలో నెల్లూరు లోను, మూడవ దశలో ఏలూరు, శ్రీకాకుళం జిల్లాలలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయటం జరుతుందని అన్నారు. క్యాంపులలో ప్రజలు విరివిగా పాల్గొని బ్యాంక్ ఖాతాల వివరాలను తెలుసుకోవడమే కాకుండా బ్యాంకులు, ఆర్థిక సంస్థలలో ఉన్న క్లయిమ్ చేయని డిపాజిట్లు అసలైన లబ్దిదారులకు చేరేలా చేసే 'మీ మూలధనం మీ హక్కు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ కన్వీనర్ సి.వి.ఎన్. భాస్కరరావు ఆ ప్రకటనలో తెలిపారు.

## కేశినేని, కొలికపూడి వ్యవహారంపై చంద్రబాబు సీరియస్



అమరావతి: విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వ్యవహారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా పరిగణించారు. కొందరు నేతల వైఖరి, సోషల్ మీడియాలో రచ్చపై సీఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. బహిరంగ విమర్శలు, వివాదాలు సృష్టించే వ్యాఖ్యలపై సీరియస్ అయ్యారు. ఈమేరకు దుబాయ్ నుంచి తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు చంద్రబాబు ఫోన్లో మాట్లాడారు.ఇద్దరు నేతలను పిలిచి మాట్లాడుతానని చంద్రబాబుకు పల్లా శ్రీనివాసరావు చెప్పగా.. వారితో మాట్లాడాల్సిన అవసరం లేదని స్పష్టం చేసినట్టు తెలిసింది. యూఏఈ నుంచి వచ్చాక తానే దృష్టి పెడతానని చెప్పినట్టు సమాచారం. కొందరు నేతలు బాధ్యత లేకుండా ప్రవర్తిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం.. ఎవరైనా క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఏమైనా సమస్యలుంటే పార్టీ అంతర్గత వేదికలపై చర్చించాలని సూచించారు. దుబాయ్ నుంచి సీఎం ఇచ్చిన ఆదేశాలతో శుక్రవారం జరపాల్సిన తిరువూరు పంచాయితీ, ఉమ్మడి కృష్ణా జిల్లా నేతల సమావేశాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు రద్దు చేశారు.

## రూ.6 కోట్లతో వాడపల్లి క్షేత్రానికి ఏటిగట్టు రోడ్డు

● నిధులు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

● కొత్తపేట శాసన సభ్యులు బండారు సత్యానందరావు అభ్యర్థనకు తక్షణ స్పందన



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భక్తుల సౌకర్యార్థం 7 కిలోమీటర్ల మేర ఏటిగట్టు రహదారి నిర్మాణం కోనసీమ తిరుమలగా పేరొందిన పవిత్ర పుణ్యక్షేత్రం వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి 216వ నంబర్ జాతీయ రహదారి నుంచి గోదావరి గట్టు మీదుగా నేరుగా చేరుకునేందుకు వీలుగా నూతన రహదారి నిర్మాణానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆమోదం తెలిపారు. రూ.6 కోట్లు పంచాయతీరాజ్ నిధులు మంజూరు చేశారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే వాడపల్లి క్షేత్రానికి రాకపోకలు సాగించే భక్తుల ప్రయాణ కష్టాలు తీరతాయి. గురువారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో కొత్తపేట శాసన సభ్యులు శ్రీ బండారు సత్యానందరావు గారు.. శ్రీ పవన్ కళ్యాణ్ గారిని కలిసి వాడపల్లి ఏటిగట్టు రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. కోరిన కోర్కెలు తీర్చే దైవంగా పేరున్న వాడపల్లి ఏడు వారాల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయానికి రోజు రోజుకీ భక్తుల రద్దీ పెరుగుతూ వస్తోందని, రావులపాలెం మీదుగా ఉన్న ప్రస్తుత రహదారి ఇరుకుగా ఉండడంతో ట్రాఫిక్ రద్దీతో భక్తులు ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. 216 జాతీయ రహదారి నుంచి ఏటిగట్టు మీదుగా 7 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మిస్తే.. ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు సానుకూలంగా స్పందించి తక్షణం నిధులు మంజూరు చేశారు. ఈ రోడ్డుని అభివృద్ధి చేస్తే భక్తులు గోదావరి తీరాన ప్రయాణించడం ద్వారా ఆధ్యాత్మిక పర్యాటకం అభివృద్ధి చెందుతుందని ఉప ముఖ్యమంత్రివర్యులు చెప్పారు.

## సీఆర్డీఏ కార్యాలయంలో విధులు ప్రారంభం

● ఛాంబర్లు ప్రారంభించిన కమిషనర్, అడిషనల్ కమిషనర్లు అభినందనలు తెలిపిన సిబ్బంది



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతిలోని ఏపీ సిఆర్డిఏ ప్రధాన కార్యాలయంలో తమ ఛాంబర్లలో వేదమంత్రాల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ప్రవేశం చేసిన కమిషనర్ కె.కన్నబాబు ఐఏఎస్ , అడిషనల్ కమిషనర్ ఏ.భార్గవ తేజ ఐఏఎస్ , ఇంజినీర్ ఇన్ చీఫ్ ఆర్.గోపాలకృష్ణారెడ్డి గారు. కమిషనర్, అడిషనల్ కమిషనర్, ఈఎన్సికి శుభాకాంక్షలు తెలియజేసిన అధికారులు, సిబ్బంది.

## కెంపే గౌడ విమానాశ్రయాన్ని సందర్శించిన ఏడీసీ బృందం

● గ్రీనరీ అభివృద్ధికి అవలంబిస్తున్న పద్ధతుల పరిశీలన

● అమరావతిలోనూ ఆ విధానాల అమలుకు చర్యలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బెంగుళూరులోని కెంపే గౌడ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అమరావతి అభివృద్ధి సంస్థ(ఏడీసీ) ఛైర్ పర్సన్మే, నేజింగ్ డైరెక్టర్ డి. లక్ష్మీ పార్థసారథి, ఉద్యానవనం విభాగం అధికారులు గురువారం సందర్శించారు అక్కడ విమానాశ్రయంలో అత్యంత శోభాయమానంగా అభివృద్ధి చేస్తున్న పచ్చదనాన్ని పరిశీలించారు. విమానాశ్రయ అధికారులు ఏడీసీ ప్రతినిధులకు గ్రీనరీ అభివృద్ధికి అవలంభిస్తున్న పద్ధతులను క్షేత్ర స్థాయిలో వివరించారు. విమానాశ్రయ పరిసరాలలో పచ్చదనం అభివృద్ధి మొత్తం డ్రిప్ ఆటో మీషన్ ద్వారా నిర్వహిస్తున్నట్లు వివరించారు.ముఖ్యంగా పూల చెట్లు, మొక్కలు, నీటి కుంటలు, వాటర్ ఫౌంటైన్లు, కారిడార్ల వద్ద గ్రీనరీ అభివృద్ధికి మైక్రో ఇరిగేషన్ వ్యవస్థను ఉపయోగించటం ద్వారా పచ్చదనం పెంచడం సులువుగా ఉండటంతో పాటు అద్భుతమైన లక్ష్యాలను సాధిస్తున్నట్లు ఎయిర్పోర్ట్ ప్రతినిధులు ఏడీసీ బృందానికి వివరించారు. ప్రజా రాజధాని అమరావతిలో గ్రీనరీ అభివృద్ధికి తాము కూడా అత్యధిక పద్ధతులతో ముందుకు వెళుతున్నామని సీఎండీ లక్ష్మీ పార్థసారథి వారు విమానాశ్రయ ప్రతినిధులకు వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నగరాన్ని సందర్శించాలని వారికి ఆహ్వానం పలికారు. ఈ పర్యటనలో ఏడీసీ ఉద్యానవనం విభాగం అధికారులు, నిపుణులు పాల్గొన్నారు.

## వ్యవస్థీకృతంగా నకిలీ మద్యం

● విశాఖలో డేటా సెంటర్కు మా హయాంలోనే అంకురార్పణ

● డేటా సెంటర్ వల్ల ఎలాంటి ఉద్యోగాలు రావు ● ఉద్యోగులకు చేసిందేమీ లేదు ● వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో వ్యవస్థీకృత పద్ధతిలో అక్రమ మద్యం అమ్ముతున్నారని, ఈ రకమైన మద్యం మాఫియా ప్రపంచ చరిత్రలోనే లేదని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆరోపించారు. గురువారం తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. రాష్ట్రంలో నకిలీ మద్యం ఫ్యాక్టరీలు కనిపిస్తున్నాయని, వారు తయారు చేసిన నకిలీ మద్యాన్ని వారి షాపులు, పర్మిట్రూమ్లు, బెల్టుషాపుల్లో అమ్ముతున్నారని తెలిపారు. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం ములకలచెరువుతో పాటు, ఇక్కడ ఇబ్రహీంపట్నంలో మరో నకిలీ మద్యం రాకెట్ బయపడిందని,. అక్కడ 27,224 బాటిళ్లు దొరికాయన్నారు. రాష్ట్రంలో మిగిలిన చోట్ల అనకాపల్లి జిల్లా పరవాడ, అమలాపురం, పాలకొల్లు, ఏలూరు, రేపల్లె, నెల్లూరు నకిలీ మద్యం బయట పడింది. 2020 నవంబరులో విశాఖలో అదానీ డేటా సెంటర్కు బీజం పడగా, 2023, మే 3న దానికి శంకుస్థాపన చేశామని చెప్పారు. అదొక్కటే కాదు. సబ్సీ కేబుల్. అంటే సముద్ర గర్భం నుంచి కేబుళ్ల ఏర్పటు. దాన్ని సింగపూర్ నుంచి తీసుకొచ్చే పనికి అంకురార్పణ కూడా అప్పుడే మొదలైందని చెప్పారు. వాస్తవానికి విశాఖలో 300 మెగావాట్ల అదానీ డేటా సెంటర్కు అవసరమైన అన్ని సమకూర్చింది మా ప్రభుత్వమేనని చెప్పారు. అయితే దాని వల్ల వచ్చే ఉద్యోగాలు చాలా తక్కువ. కానీ, అది ఒక హబ్గా నిలబడుతుంది. ఎందుకంటే డేటా సెంటర్ అనేది ఒక నోడల్ పాయింట్. అలా అది ఒక కీ ఫ్యాక్టర్గా నిలబడుతుందన్నారు. చంద్రబాబుగారి ప్రచారం పీక్కు పెరిగిందన్నారు.

# ప్రపంచ దేశాల ఐక్యతా రాగం

# ఐక్యరాజ్య సమితి



**ప్రపంచంలో శాంతిని నెలకొల్పేందుకు ఐక్యరాజ్య సమితి(ఐరాస) ఏర్పాటైంది. అంతర్జాతీయంగా చట్టబద్ధత, ఆర్థిక, సామాజిక అభివృద్ధి, మానవ హక్కుల కృషి కోసం ప్రపంచ దేశాలు కలిసి ఏర్పాటు చేసుకున్న ఒక అంతర్జాతీయ సంస్థ ఇది. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత ఏర్పాటైన నానాజాతి సమితి రెండో ప్రపంచ యుద్ధ నివారణలో విఫలం చెందింది. దీంతో 1945 అక్టోబర్ 24న 193 దేశాలు కలిసి ఐక్యరాజ్య సమితిని ఏర్పాటు చేశారు. ఐరాసలో ప్రధానంగా 6 అంగాలున్నాయి. ఇందులో ప్రశేశించిన అన్ని దేశాలకు సభ్యత్వం ఉండగా.. భద్రతా మండలిలో మాత్రం 15 దేశాలకు మాత్రం సభ్యత్వం ఉంటుంది. 10 దేశాలు రెండేళ్లకొకసారి ఎన్నిక ద్వారా సభ్యత్వం పొందుతాయి. ఈ రోజు ఐరాస వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మరిన్ని వివరాలలోకి వెళితే....**

## నేడు సమితి ఆవిర్భావ దినోత్సవం

## సమయానుకూలంగా మార్పు చెందని సమితి

## పగటి కలగా మిగులుతున్న సమితి' సంస్కరణ ?

ఐక్యరాజ్య సమితి 1945 అక్టోబరు 24న ఏర్పాటైంది. నాటి నుంచి ఏటా ఆ రోజును ఐక్యరాజ్య సమితి దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మానవ హక్కుల పరిరక్షణ, శాంతిస్థాపన, సామాజిక ప్రగతికి దోహదపడుతున్న ఐక్యరాజ్య సమితిని గౌరవించేందుకే ఈ దినోత్సవం జరుపుతున్నారు. 20వ శతాబ్దం మానవాళిని అతలాకుతలం చేసింది. 1930 నాటి మహామాంద్యం దరిమిలా ఐరోపాలో నియంతలు అధికార పీఠాలు అధిరోహించారు. ఆపై సంభవించిన రెండో ప్రపంచ యుద్ధం, మానవాళి చరిత్రనే రక్తాక్షరాలతో లిఖించింది. అలాంటి పరిస్థితుల్లో ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఒక బహుముఖీన అంతర్జాతీయ సంస్థ అవసరమని ప్రపంచ నాయకు లు భావించారు. ఆ భావనకు ఒక రూపం కల్పించారు. తరవాత అదే ఐక్యరాజ్య సమితిగా ఆవిర్భవించింది. ప్రపంచ శాంతిని ప్రోది చేయ డం, విశ్వసౌభాగ్యానికి పాటుపడటం, ప్రపంచం నుంచి దారిద్ర్యాన్ని పారదోలడమనే మహత్తరలక్ష్యాలతో అది ఏర్పాటైంది. ఐక్యరాజ్య సమితి రెండో సెక్రెటరీ జనరల్‌గా పనిచేసిన డగ్‌హ్యామర్‌్బజోల్డ్ మాటల్లో చెప్పాలంటే– మానవాళిని స్వర్గం వైపు నడిపించేందుకు కాదు, నరకం నుంచి బయటపడేసేందుకే ఐక్యరాజ్య సమితి ఏర్పాటైంది.



### ప్రత్యామ్నాయ శక్తులు

ఆయన ఆ ప్రకటన చేసి దాదాపు ఏడు దశాబ్దాలవుతోంది. ఐక్యరాజ్య సమితి ఏర్పాటైన రోజులకు, ఇప్పటికీ పరిస్థితులు బాగా మారాయి. అమెరికా, సోవియట్ యూనియన్ల మధ్య నలభై ఏళ్లపాటు ప్రచ్ఛన్న యుద్ధం జరిగింది. తరవాత సోవియట్ యూనియన్ పతనమై, విచ్ఛిన్నమైంది. దరిమిలా ప్రపంచ భౌగోళిక, రాజకీయ సమీకరణలు సాంతం మారిపోయాయి. పలు అధికార కేంద్రాలు ఏర్పడ్డాయి. రెండో ప్రపంచ యుద్ధం తరవాత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రాబల్యం వహించిన అమెరికా వెనక్కి తగ్గాల్సివచ్చింది. చైనా, ఐరోపాలు ప్రత్యామ్నాయ ఆర్థిక శక్తికేంద్రాలుగా అవతరించాయి. ప్రపంచీకరణ పుణ్యమా అని తొమ్మిదో దశకం ఆరంభం నుంచి భారత్ సైతం చెప్పుకోదగ్గ శక్తిగా ఆవిర్భవించింది. ఆర్థికపరమైన ఈ పరిణామాలు చైనా, రష్యాల మధ్య వ్యూహాత్మక రాజకీయ సంబంధాలకు దారితీశాయి. భారత్, అమెరికాలు మరింత దగ్గరయ్యాయి. ఈ సమీకర ణలు ప్రపంచంలో సరికొత్త ఆర్థిక, రాజకీయ పరిణామాలకు అంటు కట్టాయి. ఇస్లామిక్ ఉగ్రవాదం రూపేణా మరోవైపు సరికొత్త సవాళ్లు ఎదురయ్యాయి. ఐసిస్, అల్‌ఖైదా, బోకో హరామ్ వంటి ఉగ్రవాద సంస్థలు మనిషి మనుగడనే ప్రమాదంలో పడేశాయి. దాంతో, భారీయె త్తున శరణార్థుల సంక్షోభం తలెత్తింది. అణ్వాయుధాలు కలిగి ఉన్న ఉత్తర కొరియా వంటి దేశాలు అగ్నికి మరింత ఆజ్యం పోస్తున్నాయి. మరోవైపు ఆర్థిక సంక్షోభం తీవ్రమవుతోంది. సామా న్యుడి పొట్టకొట్టి బడా వ్యాపార సంస్థలు కోట్లకు పడగలెత్తుతున్నాయి. అంతర్గతంగాను, వివిధ దేశాల మధ్యా ఆర్థిక అసమానతలు బాగా పెరిగాయి. దాంతో పెద్ద సంఖ్యలో ప్రజానీకం పేదరికం, ఆకలి, దుర్భిక్షం కోరల్లోకి జారుకొంటున్నారు. అమెరికా వంటి కొన్ని సంపన్న దేశాల ఆత్మాశ్రయ ధోరణులు అభివృద్ధి చెందుతున్న, వర్ధమాన దేశాల్లో జనజీవనాన్ని అతలాకు తలం చేస్తున్నాయి. విశ్వమానవాళి ఆర్థిక, ఆహార భద్రతకు, జీవించే హక్కుకూ ముప్పు ఏర్పడింది. ఇలాంటి సమస్యలెన్నో చుట్టుముట్టి, పలు సవాళ్లు ఎదురవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఐక్యరాజ్య సమితిని ఉన్నదున్నట్లు కొనసాగించడం వల్ల ప్రయోజనం ఉంటుందా అన్న ప్రశ్న ఇప్పుడు తలెత్తుతోంది. యథాతథ పరిస్థితి వల్ల లాభం లేదన్నదే దీనికి సమాధానం. ప్రపంచాన్ని అస్తవ్యస్తం చేస్తున్న అనేక సమస్యల్ని సమర్థంగా ఎదుర్కొనలేక, చేతులు ముడుచుకొనే పరిస్థితి తలెత్తడానికి చాలా వరకు ఐక్యరాజ్య సమితి స్వరూప, స్వభావాలు, నిర్వహణ తీరూ కారణమే. ఈ దృష్ట్యా ఐక్యరాజ్య సమితిని తక్షణం సంస్కరించాల్సిన అవసరం ఉంది. ఇందుకు సంబంధించిన అంశాలను చక్కగా అవగతం చేసుకున్నపుడే ఆ సంస్కరణలు ఏ విధంగా ఉండాలన్న దాని మీద అవగాహన ఏర్పడుతుంది. ప్రపంచ సంస్థ అయిన ఐక్యరాజ్య సమితి ప్రస్తుతం కొన్ని తీవ్ర సమస్యలతో సతమతమవుతోంది. పలు 'ప్రోటోకాల్'లు, ఇతర లాంఛనాలతో దాని నిర్వహణ తీరు ముడిపడి ఉండటం మొదటి సమస్య. దీని వల్ల ఈ సంస్థ సామర్థ్యం దెబ్బతింటోం ది. ఐక్యరాజ్య సమితిలో ఒక ఉద్యోగిని నియమించడానికి సగటున 213 రోజులు పడుతున్నట్లు అంచనా. నియామక ప్రక్రియ ఈ విధంగా నత్తనడకన సాగుతుండటంతో ఆర్థికంగానూ, మానవ వనరుల పరంగానూ ఐక్యరాజ్య సమితి ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తోంది. సమితి శాంతిస్థాపన కార్యకలాపాల కోసం కేటాయించే నిధులపైనా, వాటి వ్యయంమీదా సమర్థమైన పర్యవేక్షణ యంత్రాంగం లేదు. ఈ లోపాన్ని వెంటనే చక్కదిద్దాల్సిన అవసరం ఉంది. ఐక్యరాజ్య సమితికి చెందిన వివిధ విభాగాల మధ్య సమన్వయం లేకపోవడం రెండో సమస్య. గడాఫీ హయాములో తీవ్ర మానవహక్కుల అణచివేతకు పాల్పడిన లిబియాను 2003లో ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కమిషన్ అధ్యక్ష పదవికి ఎన్నుకోవడం విడ్డూరం! ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ 2012లో జింబాబ్వే నియంత రాబర్ట్ ముగాబేను తమ పర్యాటక నాయకుడిగా నియమించింది. స్త్రీల హక్కులను అణచివేస్తున్న సౌదీ అరేబియాకు మహిళల స్థితిగతులమీద ఏర్పాటైన ఐక్యరాజ్య సమితి కమిషన్‌లో ఇటీవల చోటుకల్పించారు. ఈ తరహా నిర్ణయాలను గమనించినప్పుడు ఐక్యరాజ్య సమితికి చెందిన వివిధ విభాగాల మధ్య సమన్వయం బొత్తిగా కొరవడిందని స్పష్టమవుతోంది. ఐక్యరాజ్య సమితి విశ్వసనీయతకే విఘాతం కలుగు తోం ది.

### భద్రమైన భవిష్యత్తు కోసం!

ప్రజలు పేదరికంలో మగ్గిపోతున్నారు. ఒంటరితనంతో కుమిలిపోతున్నారు. సంఘర్షణల్లో నలిగిపోతున్నారు. వారి హక్కులకు, గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లుతోంది. అయినప్పటికీ, ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో భవ్యమైన భవితకోసం వారు ఎదురుచూస్తున్నారు. వారికిప్పుడు చేదోడు అవసరం. అందుకోసమే సంస్కరణలు చేపట్టాల్సి ఉంది. మనం మద్దతు ఇచ్చే ప్రజానీకానికి, మనకు మద్దతుగా నిలిచేవారికీ మరింత విస్తృత స్థాయిలో సేవలు అందజేయాల్సి ఉంది. దానికోసమే సంస్కరణలు అవసరం. –ఆంటోనియో గుటెరస్

వర్ధమాన ప్రపంచానికి తన గళం వినిపించే అవకాశం లేకపో వడం ఐక్యరాజ్య సమితి నిర్వహణ తీరులో ప్రధాన లోపం. 1945 నాటికి, నేటికీ ప్రపంచం ఎంతగానో మారిపోయిందన్న వాస్తవాన్ని గుర్తించడానికి ఐక్యరాజ్య సమితి నిరాకరిస్తోందనిపిస్తోంది. సెక్రెటరీ జనరల్ ఎంపికలో తమ మాటా చెల్లుబాటు కావాలని కోరుతున్న దేశాలు ఎన్నో ఉన్నాయి. చాలాకాలంగా వాటి వాదన అరణ్యరోదనే అవుతోంది. మరోవైపు, ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కావాలని బ్రెజిల్, భారత్, జపాన్ ఎప్పటి నుంచో కోరుతున్నాయి. అయినా వాటిని పట్టించుకోవడం లేదు. ఐక్యరాజ్య సమితిని ఇప్పటికైనా సమ్మిళిత సంస్థగా రూపొందించాలి.



'సమితి' ముందుగా తనను తాను మార్చుకోవాలి. సంక్షోభం తలెత్తాక స్పందించడం కాదు, అసలు సంక్షోభమే ఏర్పడకుండా చూడటం లక్ష్యంగా పెట్టుకోవాలి. దీనివల్ల లక్షలాది ప్రాణాలను కాపాడినట్లవుతుంది. ఐక్యరాజ్య సమితి ఆధారపడదగిన సంస్థగానూ రూపొందుతుంది. 'ప్రోటోకాల్'లు, దౌత్యపరమైన లాంఛనాలకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వకుండా క్షేత్రస్థాయిలో ఫలితాల మీదే దృష్టి సారించడం 'సమితి' చేయాల్సిన రెండోపని. దీనివల్ల దాని ప్రాముఖ్యం, ప్రతిష్ఠ మరింత పెరుగుతాయి. భావితరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని తనను తాను మలచుకోవడం 'సమితి' ముందున్న మూడోమార్గం. దీనివల్ల వనరుల సమర్థ వినియోగానికి అది తోడ్పడగలుగుతుంది. నాలుగోపని– విధానపరమైన పొరపాట్లకు అవకాశం లేకుండా వివిధ విభాగాలను సమన్వయపరచడం. అభివృద్ధి చెందుతున్న, వర్ధమాన దేశాల మాటకు మరింత విలువ ఇవ్వాల్సిన అవసరాన్నీ 'సమితి' గుర్తించాలి.

### ఐక్యరాజ్య సమితి సెక్రెటరీ జనరల్

ప్రస్తుత పరిస్థితి అంతటికీ ఐక్యరాజ్య సమితిదే బాధ్యత అని నిందించి ప్రయోజనం లేదు. సభ్యదేశాల మధ్య భౌగోళిక, రాజకీయ సమీకరణలు విపరీతంగా మారిపోయాయి. దీంతో భద్రతా మండలిలో ఏ దేశానికి శాశ్వత సభ్యత్వం కల్పించాలనేది ఎటూ తేలకుండా పోతోంది. వాస్తవంలో, ఐక్యరాజ్య సమితిలో చైనా సభ్యత్వానికి భారత్ అప్పట్లో గట్టి మద్దతు పలికింది. ఇప్పుడు అదే చైనా భద్రతామండలిలో భారత్ శాశ్వత సభ్యత్వానికి అడ్డుపడుతోంది. జపాన్‌కూ చైనా మోకాలడ్డుతోంది. బ్రెజిల్‌కు అర్జెంటీనా, దక్షిణాఫ్రికాకు నైజీరియాలు అడ్డుచక్రం వేస్తున్నాయి. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కలిగి ఉన్న దేశాలు, తమ ప్రాబల్యానికి ఎక్కడ గండి పడుతుందోనన్న భయానుమానాలతో 'సమితి'లో సంస్కరణలను నిరోధిస్తున్నాయి. ఆ దేశాలు అందజేసే నిధులమీదే ఐక్యరాజ్య సమితి అధికంగా ఆధారపడుతోంది. 'సమితి'కి పేదదేశాలు అందజేసే నిధులు చాలా తక్కువ. ఉదాహరణకు 'సమితి'కి అమెరికా ఏటా 300 కోట్ల డాలర్ల నిధులు ఇస్తోంది. 'సమితి' వ్యయంలో దాదాపు 22 శాతానికి అది సమానం. పైగా ప్రపంచం వివిధ ప్రాంతాల్లో 'సమితి' చేపడుతున్న శాంతిస్థాపన కార్యక్రమాలకు అవుతున్న వ్యయంలో 29 శాతం అమెరికానే భరిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఐక్యరాజ్య సమితి తనంతట తానుగా సంస్కరణల కార్యక్రమాన్ని చేపడుతుందనుకోవడం కల మాత్రమే. 'వీటో' అధికారం కలిగి ఉన్న దేశాలు, ముఖ్యంగా అమెరికా నుంచి ఈ సంస్కరణల కార్యక్రమం ప్రారంభం కావలసి ఉంటుంది. ఎన్నో లొసుగులు, లోపాలు ఉన్నప్పటికీ %–% ప్రపంచంలో ఎక్కడ ఏ మూలన ఎలాంటి సమస్యలు, గడ్డు పరిస్థితులు, మానవతా సంక్షోభాలు తలెత్తినా %–% ప్రతి ఒక్కరు సమితివైపు చూస్తుంటారు. పరిస్థితుల్ని 'సమితే' చక్కదిద్దుతుందని ఆశిస్తుంటారు. అందుకే దాన్ని ఆశ్రయిస్తుంటారు. వైరివర్గాలను ఒకే చర్చావేదికమీద కూర్చోబెట్టి శాంతి సామరస్యాలు సాధించడానికి ప్రపంచం మొత్తంమీద ఐక్యరాజ్య సమితిని మించిన అంతర్జాతీయ సంస్థ మరొకటి లేదు మరి! పలుచోట్ల సంఘర్షణలు, యుద్ధాలను నివారించడంలో విఫలమైనప్పటికీ 'సమితి'నే అంతా నమ్మకోవడానికి బలమైన కారణమిదే. సంక్షోభాల్లో కలుగజేసుకొని, వాటి పరిష్కారానికి ప్రయత్నించే చట్టపరమైన హక్కు, యుఎన్ చార్టర్ ద్వారా 'సమితి'కి లభించింది. అందుకే దానిమీద అంతగా ఆధారపడాల్సి వస్తోంది. ప్రపంచానికి ఐక్యరాజ్య సమితి అవసరం ఇదివరకటికన్నా ఇప్పుడే ఎక్కువగా ఉంది.

**బి.వి.రమణ – 73822 44088**



### భారత్ క్రియాశీల పాత్ర

భారతదేశం మొదటినుంచీ ఐక్యరాజ్య సమితిలో క్రియాశీల పాత్ర పోషిస్తోంది. ప్రచ్ఛన్న యుద్ధానంతర కాలంలో భారత్ ప్రాధాన్యం మరింత పెరిగింది. ఐక్యరాజ్య సమితిలో సంస్కరణలు తీసుకురావాలని, దాన్ని మరింత సమ్మిళితంగా రూపొందించి విస్తృత ప్రాతినిధ్యం కలిగిన సంస్థగా తీర్చిదిద్దాలని గట్టిగా కోరుతున్న దేశాల్లో భారత్ ఒకటి.

ఐక్యరాజ్య సమితి సంస్కరణలన్నవి కేంద్ర కార్యాలయానికే పరిమితం కారాదని, మారుతున్న ప్రపంచ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని విస్తృత స్థాయిలో సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని భారత్ వాదిస్తోంది. ఐక్యరాజ్య సమితి శాంతిస్థాపక కార్యకలాపాలకు అత్యధికంగా దళాలు సమకూరుస్తున్న దేశాల్లో భారత్ కూడా ఒకటి. 'సమితి' గడచిన అరవై ఏళ్లలో 71 శాంతిస్థాపక కార్యకలాపాలు చేపట్టింది. వాటిలో 50 కార్యకలాపాలకు భారత్ దాదాపు రెండు లక్షల మంది సైనికులను సమకూర్చింది.

అవసరమైనప్పుడు ఎలాంటి చర్చలు, సంప్రతింపులు లేకుండానే తనంతట తానుగా జోక్యం చేసుకునేందుకు సమితికి అధికారం కల్పిస్తున్న 'జోక్యం హక్కు' మీద భారత్ భయానుమానాలు వ్యక్తం చేస్తోంది. మొత్తమ్మీద ప్రపంచ శాంతి కోసం ఐక్యసమితి చేస్తున్న కృషిలో భారత్ ప్రముఖంగా పాలుపంచుకుంటోంది. వర్ధమాన ఆర్థిక శక్తిగా ఐక్యరాజ్య సమితి బలోపేతమయ్యేందుకు వీలుగా భారత్‌కు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# భారత్‌పై ఆస్ట్రేలియా విజయం

● సిరీస్ కోల్పోయిన టీమ్ఇండియా
● రెండో వన్డే లోనూ భారత్ ఓటమి- 2-0తో సిరీస్ ఆసీస్ కైవవం



ఆస్ట్రేలియా పర్యటనలో భారత్కు వరుసగా రెండో ఓటమి ఎదురైంది. అడిలైడ్ వేదికగా జరిగిన రెండో వన్డేలోనూ టీమ్ఇండియా ఓటమి పాలైంది. ఈ మ్యాచ్లో ఆసీస్ 2 వికెట్ల తేడాతో నెగ్గింది. 265 పరుగుల లక్ష్య టార్గెట్ను ఆసీస్ 8 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కూపర్ కొనోలీ (61 పరుగులు), మ్యాథ్యూ షార్ట్ (74 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. చివర్లో మిచెల్ ఓవెన్ (36 పరుగులు) మెరుపులు మెరిపించాడు. దీంతో ఆసీస్ 46.3 ఓవర్లలోనే టార్గెట్ అందుకుంది. భారత్ బౌలర్లలో అర్షదీప్ సింగ్, హర్షిత్ రానా, వాషింగ్టన్ సుందర్ తలో 2 వికెట్లు దక్కించుకున్నారు. అక్షర్ పటేల్, సిరాజ్ చెరో 1 వికెట్ పడగొట్టాడు సిరీస్ సమార్పణంతాజా ఫలితంతో మూడు వన్డేల సిరీస్ను ఆస్ట్రేలియా ఇంకో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0 తేడాతో దక్కించుకుంది. గత ఆదివారం పెర్త్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్లో 7 వికెట్ల తేడాతో నెగ్గిన ఆసీస్, తాజాగా అడిలైడ్ లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. దీంతో సిరీస్లో వరుసగా రెండో విజయం నమోదు చేసింది. ఇక చివరిదైన నామమాత్రపు వన్డే అక్టోబర్ 25 (శనివారం) జరగనుంది. ఈ మ్యాచ్కు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ వేదిక కానుంది. ఆసీస్ పర్యటనకు వెళ్లిన భారత్ కనీసం ఈ మ్యాచ్లోనైనా నెగ్గి పరువు కాపాడుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు.

ఆదుకున్న రోహిత్, అయ్యర్ : అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 264 పరుగులు చేసింది. ఓపెనర్ రోహిత్ శర్మ (73 పరుగులు) అర్ధ శతకంతో రాణించగా, కెప్టెన్ శుభ్మన్ గిల్ (9) విఫలమయ్యాడు. విరాట్ కోహ్లీ మరోసారి డకౌట్ అయ్యి నిరాశ పర్చాడు. దీంతో భారత్ 17 రన్స్కే 2 కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో రోహిత్, శ్రేయస్ అయ్యర్ (61 పరుగులు) తో కలిసి ఇన్నింగ్స్ను చక్కదిద్దాడు.ఈ ఇద్దరూ భారీ షాట్లకు పోకుండా ఆచితూచి ఆడారు. మూడో వికెట్కు 118 పరుగులు జోడించి జట్టును మంచి స్థితిలో నిలిపారు. ఈ క్రమంలోనే రోహిత్, అయ్యర్ హాఫ్ సెంచరీలు పూర్తి చేశారు. రోహిత్ను స్టార్క్ ఔట్ చేయగా, అయ్యర్ను జంపా పెవిలియన్కు పంపాడు. అక్షర్ పటేల్ (44 పరుగులు) ఆకట్టుకున్నాడు. ఇక కేఎల్ రాహుల్ (11 పరుగులు ), వాషింగ్టన్ సుందర్ (12 పరుగులు), నితీశ్ రెడ్డి (8 పరుగులు) విఫలమయ్యారు.మిడిలార్డర్ తీవ్రంగా నిరాశ పర్చింది. దీంతో భారత్ 40ఓవర్లకే 200 స్కోర్ చేసినా.. వికెట్లు లేకపోవడంతో దెబ్బ తగిలింది. కానీ, చివర్లో పేస్ బౌలర్ హర్షిత్ రానా (24 పరుగులు), అర్షదీప్ సింగ్ (13 పరుగులు) ఫర్వాలేదనిపించాడు. ఈ ఇద్దరూ తొమ్మిదో వికెట్కు 37 పరుగులు జోడించారు. ఇక ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా 4, జెవియర్ బార్ట్లెట్ 3, మిచెల్ స్టార్క్ 2 వికెట్లు పడగొట్టారు.

# చరిత్ర సృష్టించిన రోహిత్ శర్మ

● దాదా ఆల్‌టైమ్ రికార్డ్ బ్రేక్
● అడిలైడ్లో ఒక్క ఇన్నింగ్స్‌లో రికార్డులకు చెక్

అడిలైడ్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో వన్డేలో టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ శర్మ చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్లో అద్భుతమైన ఇన్నింగ్స్తో కెరీర్లో పలు మైలురాళ్లు అందుకున్నాడు. ఆరో ఓవర్లోనే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన జట్టును రోహిత్ హాఫ్ సెంచరీతో ఆదుకున్నాడు. వన్డే కెరీర్లో రోహిత్కు ఇది 59వ హాఫ్ సెంచరీ. ఈ క్రమంలోనే రోహిత్ రికార్డులకెక్కాడు.తొలి బ్యాటర్గాటాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన భారత్కు మొదట్లోనే వరుస ఎదురుదెబ్బలు తగిలాయి. ఇన్నింగ్స్ ఆరో ఓవర్లో కెప్టెన్ శుభ్మన్ గిల్ (8), స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (0) పెవిలియన్ చేరారు. దీంతో భారత్ 17 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ సమయంలో రోహిత్- అయ్యర్తో కలిసి భాగస్వామ్యం నిర్మించాడు.ఈ క్రమంలోనే ఆస్ట్రేలియా గడ్డపై వన్డేల్లో 1000 పరుగులు పూర్తి చేసిన భారత తొలి బ్యాటర్గా రోహిత్ రికార్డ్ సృష్టించాడు. 21 ఇన్నింగ్స్లో రోహిత్ ఈ మైలురాయి అందుకున్నాడు. కాగా, ఈ లిస్ట్లో రోహిత్ తర్వాత విరాట్ కోహ్లీ (802), సచిన్ తెందుల్కర్ (740), మహేంద్ర సింగ్ ధోనీ (648), శిఖర్ ధావన్ (515) ఉన్నారు.అరుదైన ఘనత ఈ మ్యాచ్లో రోహిత్ 97 బంతుల్లో 73 పరుగులు సాధించాడు. ఈ ఇన్నింగ్స్తో వన్డే హిస్టరీలో భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన మూడో బ్యాటర్గా నిలిచాడు. ఇప్పటిదాకా రోహిత్ శర్మ వన్డేల్లో 275 ఇన్నింగ్స్లో 11249 పరుగులు చేశాడు. అతడు మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ (11,221 పరుగులు)ని అధిగమించాడు. ఈ లిస్ట్లో సచిన్ తెందుల్కర్ (18,426 పరుగులు), విరాట్ కోహ్లీ (14,181) టాప్ 2లో ఉన్నారు.వన్డేల్లో అత్యధిక పరుగులు సాధించిన భారత ఆటగాళ్లు

| ప్లేయర్ | మ్యాచ్లు | పరుగులు | అత్యధిక స్కోర్ | 100/50 |
|---|---|---|---|---|
| సచిన్ తెందుల్కర్ | 463 | 18,426 | 200లి | 49/96 |
| విరాట్ కోహ్లీ | 304లి | 14,181 | 183 | 51/74 |
| రోహిత్ శర్మ | 275 | 11249 | 264 | 32/59 |
| సౌరభ్ గంగూలీ | 308 | 11,221 | 183 | 22/71 |
| రాహుల్ ద్రవిడ్ | 340 | 10,768 | 153 | 12/82 |



**హిట్మ్యాన్ వరల్డ్ రికార్డ్! :** కాగా, 2007లో రోహిత్ అంతర్జాతీయ క్రికెట్లో అరంగేట్రం చేశాడు. కానీ 2013లో రెగ్యులర్ ఓపెనింగ్ బ్యాటర్గా ప్రమోషన్ పొందాడు. అప్పట్నుంచి అద్భుతంగా రాణించాడు. తాజా మ్యాచ్తో వన్డేల్లో అత్యధిక పరుగులు బాదిన ఐదో బ్యాటర్గా ఘనత సాధించాడు. 188 మ్యాచ్లో రోహిత్ ఓపెనర్గా ఇప్పటిదాకా వన్డేల్లో 9195 పరుగులు చేశాడు. ఈ క్రమంలోనే అతడు మాజీ క్రికెటర్ గంగూలీ (9146)ని వెనక్కినెట్టాడు.

# లివర్పూల్ ఘన విజయం!



బుధవారం జరిగిన ఛాంపియన్స్ లీగ్లో ఐన్ట్రాచ్ట్ ఫ్రాంక్ఫర్ట్ను 5-1 తేడాతో ఓడించి లివర్పూల్ దారుణమైన పరుగు నుండి తిరిగి పుంజుకుంది. చెల్సి మరియు బేయర్న్ మ్యూనిచ్లకు కూడా సౌకర్యవంతమైన విజయాలు లభించాయి, అయితే రికార్డు స్థాయిలో 15 సార్లు ఛాంపియన్గా నిలిచిన రియల్ మాడ్రిడ్ ఈ సీజన్ టోర్నమెంట్లో జువెంటస్పై 1-0 తేడాతో విజయం సాధించి తన పరిపూర్ణ ప్రారంభాన్ని కొనసాగించింది. "ఇది ఒక ప్రకటన కాదా అని నాకు తెలియదు కానీ ఇది ఒక విజయం మరియు నిర్మించాల్సిన విషయం" అని లివర్పూల్ కెప్టెన్ వర్జిల్ వాన్ డిజ్క్ %ఄచీ% స్పోర్ట్స్తో అన్నారు. "నేను కొంతకాలంగా ఫుట్బాల్ వ్యాపారంలో ఉన్నాను, కాబట్టి ఉపశమనం లేదు. స్పష్టంగా మనం ఆటలను కోల్పోవడంతో నిరాశ చెందాము, కాబట్టి ఇది మనం ఎదుర్కోవాల్సిన, కలిసి ఉండాల్సిన మరియు పని చేస్తూనే ఉండాల్సిన విషయం. "మనం చుట్టూ జరుగుతున్న ప్రతికూల విషయాలలోకి లాగబడము. "నీ ఆటను ఆడటానికి ఏకైక మార్గం ముందున్న పనిపై దృష్టి పెట్టడమే."లివర్పూల్ జర్మనీకి నాలుగు ఆటల పరాజయాలతో ప్రయాణించింది, అందులో ఆదివారం ప్రీమియర్ లీగ్లో మాంచెస్టర్ యునైటెడ్తో జరిగిన స్వదేశీ ఓటమి కూడా ఉంది. దాని ఇటీవలి ఎదురుదెబ్బలలో రెండవ లీగ్-దశ మ్యాచ్లో గలాటసరే చేతిలో ఓటమి కూడా ఉంది.ఫ్రాంక్ఫర్ట్ గలాటసరేను 5-1తో ఓడించింది మరియు ఆ స్కోరు తేడాతో అట్లెటికో మాడ్రిడ్తో కూడా ఓడిపోయింది.రాస్మస్ క్రిస్టెన్సెన్ 26వ నిమిషంలో స్వదేశీ జట్టుకు ఆధిక్యాన్ని అందించాడు, కానీ తొమ్మిది నిమిషాల తర్వాత లివర్పూల్ మాజీ ఫ్రాంక్ఫర్ట్ ఆటగాడు హ్యూగో ఎకిటికే ద్వారా సమం చేశాడు, అతను మైఖేల్ జెట్టెరర్ నాయకత్వంలో తక్కువ ప్రయత్నం చేసి తన ముగ్గురు మాజీ సహచరులను అధిగమించాడు.ఎకిటికే సంబరాలు చేసుకోలేదు కానీ క్షమాపణ చెప్పే సంజ్ఞలో తన చేతులను పైకి లేపాడు.వాన్ డిజ్క్ మరియు ఇబ్రహీమా కొనాటే ఒకరికొకరు ఐదు నిమిషాల వ్యవధిలో కార్నర్లలో హెడ్డింగ్ చేసి లివర్పూల్కు హాఫ్ టైం ఆధిక్యాన్ని అందించారు.ఫ్లోరియన్ విర్ట్జ్ 66వ మ్యాచ్లో తన మొదటి ఛాంపియన్స్ లీగ్ సహాయాన్ని అందించాడు, కోడి గక్పోను ఏర్పాటు చేశాడు. ట్యాప్-ఇన్, మరియు నాలుగు నిమిషాల తర్వాత డొమినిక్ స్జోబోస్జ్లాయ్ లో డ్రైవ్ నుండి 30 మీటర్ల దూరం నుండి వచ్చిన లో డ్రైవ్ కోసం అతను మళ్ళీ అదే చేశాడు.జూడ్ బెల్లింగ్హామ్ సీజన్లో తన మొదటి ఛాంపియన్స్ లీగ్ గోల్ను 57వ నిమిషంలో డెడ్లాక్ను బద్దలు కొట్టాడు.ఈ ఘనతలో ఎక్కువ భాగం వినీషియస్ జూనియర్కు దక్కింది, అతను ఫార్ పోస్ట్ లోపలి నుండి యాంగిల్ డ్రైవ్ వచ్చే ముందు ఎడమవైపుకు తిరిగిన తర్వాత దూరపు పోస్ట్ లోపలి నుండి కోణీయ డ్రైవ్ వచ్చింది. బెల్లింగ్హామ్ వేగంగా స్పందించి దానిని ఇంటికి లాగేసాడు.లీగ్ టేబుల్లో గరిష్టంగా తొమ్మిది పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్న బేయర్న్తో సహా నాలుగు ఇతర క్లబ్లతో మాడ్రిడ్ చేరింది.జువెంటస్ యూరప్లో తన మునుపటి రెండు మ్యాచ్లను డ్రా చేసుకుంది మరియు సెప్టెంబర్ 13 నుండి గెలవలేదు.స్టాంఫోర్డ్ బ్రిడ్జ్లో ప్రీమియర్ లీగ్ జట్టు 10 మంది ఆటగాళ్ల అజాక్స్ను 5-1 తేడాతో ఓడించడంలో చెల్సియా తరపున ముగ్గురు టీనేజర్లు గోల్ చేశారు.గందరగోళంగా ఉన్న మొదటి అర్ధభాగంలో ఐదు గోల్స్, రెడ్ కార్డ్ మరియు మూడు పెనాల్టీలు అన్నీ మార్చబడ్డాయి.అజాక్స్ మిడ్ఫీల్డర్ కెన్నెత్ టేలర్ను 15వ మ్యాచ్లో బయటకు పంపిన తర్వాత ఫకుండో బునానోట్టేపై భయంకరమైన సవాలుకు నిమిషంలోనే, 19 ఏళ్ల మార్క్ గుయు మరియు మోయిసెస్ కైసెడో చెల్సియాను రెండు గోల్స్తో ముందంజ వేశారు. అజాక్స్ తరపున వౌట్ వెఘోర్స్ట్ ఒక గోల్ చేశాడు.కానీ ఎంజో ఫెర్నాండెజ్ మరియు 18 ఏళ్ల ఎస్టేవావో తమ సొంత స్పాట్ కిక్లను కొట్టి చెల్సియాను బ్రేక్లో గట్టిగా నియంత్రణలో ఉంచారు. ఎస్టేవావో ఛాంపియన్స్ లీగ్లో చెల్సియా తరపున అతి పిన్న వయస్కుడైన గోల్ స్కోరర్ అయ్యాడు - గుయు రికార్డును బద్దలు కొట్టిన కొద్దిసేపటికే.హాఫ్టైమ్లో గుయు స్థానంలో వచ్చిన కొద్దిసేపటికే 19 ఏళ్ల టైరిక్ జార్జ్ చెల్సియా తరపున గోల్ చేశాడు.మ్యూనిచ్లో, 17 ఏళ్ల లెన్నార్ట్ కార్ల్ బేయర్న్ తరపున అతి పిన్న వయస్కుడైన ఛాంపియన్స్ లీగ్ గోల్ స్కోరర్ అయ్యాడు, జర్మన్ జట్టు క్లబ్ బ్రగ్గేపై 4-0 తేడాతో విజయం సాధించింది.ఎకిటికే సంబరాలు చేసుకోలేదు కానీ క్షమాపణ చెప్పే సంజ్ఞలో తన చేతులను పైకి లేపాడు.వాన్ డిజ్క్ మరియు ఇబ్రహీమా కొనాటే ఒకరికొకరు ఐదు నిమిషాల వ్యవధిలో కార్నర్లలో హెడ్డింగ్ చేసి లివర్పూల్కు హాఫ్ టైం ఆధిక్యాన్ని అందించారు.ఫ్లోరియన్ విర్ట్జ్ 66వ మ్యాచ్లో తన మొదటి ఛాంపియన్స్ లీగ్ సహాయాన్ని అందించాడు, కోడి గక్పోను ఏర్పాటు చేశాడు. ట్యాప్-ఇన్, మరియు నాలుగు నిమిషాల తర్వాత డొమినిక్ స్జోబోస్జ్లాయ్ లో డ్రైవ్ నుండి 30 మీటర్ల దూరం నుండి వచ్చిన లో డ్రైవ్ కోసం అతను మళ్ళీ అదే చేశాడు.జూడ్ బెల్లింగ్హామ్ సీజన్లో తన మొదటి ఛాంపియన్స్ లీగ్ గోల్ను 57వ నిమిషంలో డెడ్లాక్ను బద్దలు కొట్టాడు.ఈ ఘనతలో ఎక్కువ భాగం వినీషియస్ జూనియర్కు దక్కింది, అతను ఫార్ పోస్ట్ లోపలి నుండి యాంగిల్ డ్రైవ్ వచ్చే ముందు ఎడమవైపుకు తిరిగిన బేయర్న్ తరపున హ్యారీ కేన్, లూయిస్ డియాజ్ మరియు నికోలస్ జాక్సన్ కూడా గోల్స్ చేశారు.ప్రత్యామ్నాయ ఆటగాడు రాబర్టో నవారో తక్షణ - మరియు అద్భుతమైన ప్రభావాన్ని చూపాడు - అతను అథ్లెటిక్ బిల్బావోకు తన విజయాన్ని సాధించడంలో సహాయం చేశాడు. ఈ సీజన్ ఛాంపియన్స్ లీగ్లో తొలి పాయింట్లు, ఖరాబాగ్పై 3-1 తేడాతో తిరిగి విజయం సాధించడం ద్వారా.65వ నిమిషంలో నవారోను 1-1 స్కోరుతో బరిలోకి దింపారు మరియు ఐదు నిమిషాల తర్వాత దూరపు మూలలో ఆహ్లాదకరమైన వంకర ముగింపుతో ఆతిథ్య జట్టుకు ఆధిక్యాన్ని"మనం చుట్టూ జరుగుతున్న ప్రతికూల విషయాలలోకి లాగబడము. "నీ ఆటను ఆడటానికి ఏకైక మార్గం ముందున్న పనిపై దృష్టి పెట్టడమే."లివర్పూల్ జర్మనీకి నాలుగు ఆటల పరాజయాలతో ప్రయాణించింది, అందులో ఆదివారం ప్రీమియర్ లీగ్లో మాంచెస్టర్ యునైటెడ్తో జరిగిన స్వదేశీ ఓటమి కూడా ఉంది. దాని ఇటీవలి ఎదురుదెబ్బలలో రెండవ లీగ్-దశ మ్యాచ్లో గలాటసరే చేతిలో ఓటమి కూడా ఉంది.ఫ్రాంక్ఫర్ట్ గలాటసరేను 5-1తో ఓడించింది మరియుఇబ్రహీమా కొనాటే ఒకరికొకరు ఐదు నిమిషాల వ్యవధిలో కార్నర్లలో హెడ్డింగ్ చేసి లివర్పూల్కు హాఫ్ టైం ఆధిక్యాన్ని అందించారు.ఫ్లోరియన్ విర్ట్జ్ 66వ మ్యాచ్లో తన మొదటి ఛాంపియన్స్ లీగ్ అందించారు.ఎన్కౌంటర్లోకి వెళ్లేటప్పుడు ఆశ్చర్యకరంగా పరిపూర్ణంగా ఉన్న ఖరాబాగ్, లియాండ్రో ఆండ్రేడ్ ద్వారా కేవలం 49 సెకన్ల తర్వాత ఆధిక్యాన్ని సాధించాడు.కానీ గోర్కా గురుజెటా హాఫ్టైమ్కు కొద్దిసేపటి ముందు సమం చేశాడు మరియు పూర్తి సమయం ఎదురుకావడంతో తన జట్టుకు రెండు గోల్స్ సాధించాడు.విక్టర్ ఒసిమ్హెన్ రెండుసార్లు గోల్ చేయడం ద్వారా గలాటసారే బోడో/గ్లిమ్ట్పై 3-1 తేడాతో విజయం సాధించాడు, అయితే స్పోర్టింగ్ లిస్బన్ 10 మంది ఆటగాళ్ల మార్సెయిల్ను 2-1 తేడాతో ఓడించింది.టోటెన్హామ్ మొనాకోతో 0-0తో డ్రాగా ముగిసింది మరియు అట్లాంటా స్లావియా ప్రేగ్తో 0-0తో డ్రాగా ముగిసింది.

# మంధాన ప్రతీక సెంచరీల సంబరం!



మహిళల వన్డే ప్రపంచ కప్లో భాగంగా న్యూజిలాండ్తో జరుగుతున్న కీలక మ్యాచ్లో భారత ఓపెనర్లు అదరగొట్టారు. వైస్ కెప్టెన్ అయిన స్మృతి మంధాన (109బీ 95 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్స్లు) శతకం బాదేసింది. ఆమె 88 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకుంది. వన్డేల్లో ఆమెకిది 14వ శతకం. సుజీ బైట్స్ బౌలింగ్లో మంధాన వెనుదిరిగింది. మరో ఓపెనర్ ప్రతీక రావల్ (122బీ 134 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్స్) కూడా సెంచరీ చేసింది. ప్రతీకను అమేలియా కెర్ ఔట్ చేసింది. 44 ఓవర్లు ముగిసేసరికి భారత్ రెండు వికెట్ల నష్టానికి 293 పరుగులు చేసింది. జెమీమా రోడ్రిగ్స్ (45లి), హర్మన్ప్రీత్ కౌర్ (1లి) క్రీజులో ఉన్నారు.మహిళల వన్డే ప్రపంచ కప్లో భాగంగా న్యూజిలాండ్తో జరుగుతున్న కీలక మ్యాచ్లో భారత్ మంచి స్కోరు చేసేలా కనిపిస్తోంది. టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన టీమ్ఇండియా.. 25 ఓవర్లు ముగిసేసరికి ఒక్క వికెట్టూ నష్టపోకుండా147 పరుగులు చేసింది. స్మృతి మంధాన (75లిబీ 70 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్లు), ప్రతీక రావల్ (58లిబీ 81 బంతుల్లో 8 ఫోర్లు) అర్ధ శతకాలు బాదారు.మహిళల వన్డే ప్రపంచ కప్లో భాగంగా నేడు న్యూజిలాండ్తో భారత్ తలపడుతోంది. ఈ మ్యాచ్ టీమ్ఇండియాకు చాలా కీలకం. సెమీస్కు చేరుకోవాలంటే కివీస్పై భారత్ కచ్చితంగా విజయం సాధించాలి. ఏమాత్రం ఫలితం తారుమారు అయినా న్యూజిలాండ్ ముందుకు దూసుకెళ్లే ప్రమాదం లేకపోలేదు. టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన భారత్కు ఓపెనర్లు స్మృతి మంధాన (31లిబీ 40 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్), ప్రతీక రావల్ (31లిబీ 50 బంతుల్లో 6 ఫోర్లు) శుభారంభం అందించారు. 15 ఓవర్లు ముగిసేసరికి భారత్ వికెట్ నష్టపోకుండా 74 పరుగులు చేసింది.తుది జట్లు భారత్: ప్రతీకా రావల్, స్మృతి మంధాన, హర్లీన్ డియోల్, హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), జెమీమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, రిచా ఘోష్ (వికెట్ కీపర్), స్నేహ్ రాణా, క్రాంతి గౌడ్, శ్రీ చరణి, రేణుకా సింగ్ ఠాకూర్.

# టైటాన్స్‌కు స్టీలర్స్ షాక్!



ప్రోకబడ్డీ లీగ్-2025 సీజన్లో వరుస విజయాలతో దూసుకుపోతున్న తెలుగు టైటాన్స్కు హరియాణా స్టీలర్స్ ఊహించని షాకిచ్చింది. బుధవారం రాత్రి ఢిల్లీ వేదికగా హరియాణా స్టీలర్స్తో జరిగిన మ్యాచ్లో 34%-%45తో తెలుగు టైటాన్స్ పరాజయం పాలైంది.టైటాన్స్ జట్టులో ఆల్రౌండర్ భరత్ (16) ఒక్కడే పోరాడాడు. 17 సార్లు కూతకెళ్లిన అతను 15 పాయింట్లు తెచ్చాడు. ప్రత్యర్థి రెయిడర్ను టాకిల్ చేసి మరో పాయింట్ అందించాడు. సహచరుల్లో డిఫెండర్ అంకిత్ (5) మెరుగ్గా ఆడారు. వీరిద్దరూ మినహా మిగితా అందరూ దారుణంగా విఫలమయ్యారు.స్టీలర్స్ విజయంలో రెయిడర్లు వినయ్ (11), శివమ్ పతారే (8) కీలకపాత్ర పోషించారు. రెయిడింగ్లో చురుగ్గా వ్యవహరించిన ఇద్దరు అదేపనిగా పాయింట్లు తెచ్చిపెట్టారు. డిఫెండర్లలో రాహుల్ 4, నీరజ్, హర్దీప్, కెప్టెన్ జైదీప్ తలా 3 పాయింట్లు సాధించారు.కాగా తెలుగు టైటాన్స్ ఇప్పటికే ప్లే ఆఫ్స్కు అర్హత సాధించింది. ఇక గురువారం జరిగే పోటీల్లో బెంగళూరు బుల్స్తో గుజరాత్ జెయింట్స్‌బీ యూపీ యోధాస్తో యు ముంబాబీ పట్నా పైరేట్స్తో జైపూర్ పింక్పాంథర్స్ తలపడతాయి.

న్యూజిలాండ్: సుజీ బేట్స్, జార్జియా ప్లిమెర్, అమేలియా కెర్, సోఫీ డివైన్ (కెప్టెన్), బ్రూక్ హల్లిడే, మ్యాడీ గ్రీన్, ఇసాబెల్ గేజ్ (వికెట్ కీపర్), జెస్ కెర్, రోస్మేరీ మైర్, లీ తహుహు, ఈడెన్ కార్సెన్.

# పంజాబ్ కింగ్స్‌కి కొత్త స్పిన్ కోచ్ బహుతులే!



ఐపీఎల్ 2026 సీజన్కు ముందు గత సీజన్ రన్నరప్ పంజాబ్ కింగ్స్ కీలక నిర్ణయం తీసుకుంది. సునీల్ జోషి (2023-2025) స్థానంలో భారత మాజీ లెగ్ స్పిన్నర్ సాయిరాజ్ బహుతులేను కొత్త స్పిన్ బౌలింగ్ కోచ్గా నియమించింది. బహుతులే ఇటీవలే రాజస్థాన్ రాయల్స్ స్పిన్ బౌలింగ్ కోచ్ పదని నుంచి వైదొలిగాడు. తదుపరి సీజన్లో బహుతులే రికీ పాంటింగ్ (హెడ్ కోచ్) నేతృత్వంలోని కోచింగ్ బృందంలో చేరతాడు. ఈ టీమ్లో బ్రాడ్ హడ్డిన్, జేమ్స్ హెూప్స్ అసిస్టెంట్ కోచ్లుగా ఉన్నారు. బహుతులే చేరిక శ్రేయస్ బృందానికి అదనపు బలాన్ని ఇస్తుందని పంజాబ్ మేనేజ్మెంట్ భావిస్తుంది. 51 ఏళ్ల బహుతులేకు దేశవాలీ క్రికెట్లో ఘనమైన ట్రాక్ రికార్డు ఉంది. అతను బెంగాల్, కేరళ, విదర్భ, గుజరాత్ జట్లకు కోచింగ్ను అందించాడు. భారత యువ బౌలర్లను తీర్చిదిద్దడంలో సాయిరాజ్ది అందవేసిన చెయ్యిగా చెబుతారు.సాయిరాజ్ చేరికపై పంజాబ్ కింగ్స్ సీఈవో సతీష్ మీనన్ స్పందించాడు. అతని మాటల్లో.. "ముందుగా సునీల్ జోషికి కృతజ్ఞతలు. ఇప్పుడు బహుతులే చేరడం మాకు గర్వకారణం. అతని అనుభవం, వ్యూహాత్మక దృష్టి మా జట్టుకు ఎంతో ఉపయోగపడుతుంది".పంజాబ్ కింగ్స్తో డీల్ ఖరారయ్యాక సాయిరాజ్ కూడా స్పందించాడు. పంజాబ్ కింగ్స్లో చేరడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ జట్టు ప్రత్యేకమైన క్రికెట్ ఆడుతుంది. యువ ప్రతిభను మెరుగుపరచడంలో నా పాత్ర కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని అన్నాడు. కాగా, పంజాబ్ కింగ్స్ గత సీజన్ ఫైనల్లో ఆర్సీబీ చేతిలో ఓటమిపాలై తృటిలో టైటిల్ను చేజార్చుకుంది. శ్రేయస్ అయ్యర్ గత సీజన్లోనే పంజాబ్ కింగ్స్ పగ్గాలు చేపట్టి అద్భుతంగా ముందుండి నడిపించాడు. వ్యక్తిగతంగానూ రాణించాడు. శ్రేయస్ అంతకుముందు సీజన్లో (2024) కేకేఆర్కు విజేతగా నిలిపిన విషయం తెలిసిందే. గత సీజన్ వేలంలో శ్రేయస్ను పంజాబ్ యాజమాన్యం రికార్డు ధర వెచ్చించి సొంతం చేసుకుంది.

# సూర్య సినిమా

## హారర్ కామెడీ జానర్
# "రాజా సాబ్"

రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీ "రాజా సాబ్" నుంచి ప్రభాస్ బర్త్ డే అప్డేట్ వచ్చేసింది. కలర్ ఫుల్ పోస్టర్ తో ప్రభాస్ కు బర్త్ డే విశెస్ తెలియజేశారు మేకర్స్. మేళతాళాలతో ప్రభాస్ ను ఊరి ప్రజలు ఆహ్వానిస్తున్న స్టిల్ తో ఈ పోస్టర్ డిజైన్ చేశారు. ఈ పోస్టర్ లో ప్రత్యేకమైన స్వాగ్, స్టైల్ లో ప్రభాస్ ఆకట్టుకుంటున్నారు. త్వరలో "రాజా సాబ్" ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేయబోతున్నట్లు ఈ సందర్భంగా మేకర్స్ అనౌన్స్ చేశారు. మ్యూజిక్ సెన్సేషన్ తమన్ ఈ సినిమా కోసం క్రేజీ సాంగ్స్ కంపోజ్ చేశారు. సంక్రాంతి సందడిని రెట్టింపు చేసేందుకు జనవరి 9న "రాజా సాబ్" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. హారర్ కామెడీ జానర్‌లో ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా "రాజా సాబ్"ను తెరకెక్కిస్తు న్నారు దర్శకుడు మారుతి. ఈ సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో అన్ కాంప్రమైజ్డ్‌గా నిర్మి స్తున్నారు నిర్మాత టీజీ విశ్వప్ర సాద్. ఇటీవల రిలీజ్ చేసిన "రాజా సాబ్" ట్రైలర్ హ్యూజ్ రెస్పాన్స్ దక్కించు కుంది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ప్రేక్షకు లతో పాటు ట్రేడ్ వర్గాల్లోనూ రాజా సాబ్ క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది. అన్ని వర్గాల ప్రేక్ష కులు రాజా సాబ్ ను ఫస్ట్ డే ఫస్ట్ షో చూసేందుకు వెయిట్ చేస్తున్నారు.





# పూనకాలు తెప్పిస్తున్న ఫౌజీ పోస్టర్

రెబెల్ స్టార్ ప్రభాస్, క్రియేటివ్ ఫిల్మ్ మేకర్ హను రాఘవపూడి దర్శకత్వంలో చేస్తున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా ప్రాజెక్ట్ చప్రభాస్ హను కాన్సెప్ట్ పోస్టర్, ప్రీ-లుక్‌తో భారీ అంచనాలను సృష్టించింది. మేకర్స్ ఈ రోజు టైటిల్ ని రివల్ చేశారు. సక్సెస్ ఫుల్ పాన్-ఇండియా బ్యానర్ మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో టి-సిరీస్ గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్ సమర్పిస్తున్న ఈ చిత్రానికి 'ఫౌజీ' అనే పవర్ ఫుల్ టైటిల్ పెట్టారు. ఫౌజీ టైటిల్ ప్రభాస్ సైనికుడి పాత్రను సూచిస్తుంది. 1940 నేపథ్యంలో సాగే ఈ కథలో కాలి పోయిన బ్రిటిష్ జెండా తిరుగు బాటుకు సంకేతంగా కనిపిస్తోంది. చుట్టూ వ్యాపించిన అగ్నిజ్వాలలు, అందులో దాగి ఉన్న సంస్కృత శ్లోకాలు, కోడ్ లాంటి చిహ్నాలు ఈ కథలోని మిథాలజికల్, హిస్టా రికల్ అంశాలను సూచిస్తున్నాయి. ముఖ్యంగా మహాభారతంలోని కర్ణుడి ప్రతిరూపంగా హీరోను చూపించే తీరు అద్భుతం. పోస్టర్‌లో ఉన్న శ్లోకాలు చెబుతున్న భావం గమనిస్తే.. అతను పద్మవ్యూ హాన్ని ఛేదించిన అర్జునుడిలా, పాండవుల పక్షాన నిలిచే ధర్మయోధుడు. గురువులేని యోధుడు అయిన ఏకలవ్యుడిలా, సహజసిద్ధమైన శౌర్యం కలవాడు. బ్రాహ్మణుడి జ్ఞానం, క్షత్రియుడి ధర్మం రెండూ అతనిలో వున్నాయి. ప్రభాస్‌ను క్లోజప్ షాట్‌లో చూపించిన తీరు అద్భుతం. అతని కళ్ళలో ఉన్న ఇంటెసిటీ, ఒక యోధుడి ఆత్మవిశ్వాసాన్ని తెలియజేస్తాయి. "A Battalion Who Walks Alone' అనే ట్యాగ్‌లైన్ దేశం కోసం ఒంటరిగా పోరాడే సైనికుడి కథని సూచిస్తోంది.

"ఫౌజీ" టైటిల్ పోస్టర్ అంచనాలకుమించి వుంది. ఎమోషన్‌కి, గ్రాండ్యూర్‌కి పేరు పొందిన హనురాఘవపూడి, ప్రభా స్‌ని ఇంతకు ముందు ఎప్పుడూ చూడని పవర్ ఫుల్ అవతార్‌లో చూపించబోతు న్నారు. ప్రభాస్ సరసన హీరోయిన్‌గా ఇమాన్వీ నటిస్తోంది. అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద, భాను చందర్ కీలక పాత్రల్లో కనిపించను న్నారు. ఈ చిత్రాన్ని నవీన్ ఎర్నేని, వై. రవి శంకర్‌లు మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పనిచేస్తోంది. సినిమాటోగ్రఫీని సుదీప్ చటర్జీ (ISC) నిర్వహి స్తుండగా, సంగీతాన్ని విశాల్ చంద్రశేఖర్ అందిస్తున్నారు. అనిల్ విలాస్ జాధవ్ ప్రొడక్షన్ డిజైనర్, కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్.

# వరల్డ్‌వైడ్‌గా "ది గర్ల్ ఫ్రెండ్"



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా ట్రైలర్ రిలీజ్ డేట్ ను మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ నెల 25న ట్రైలర్ రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా ట్రైలర్ పై అందరిలో క్యూరియాసిటీ ఏర్పడుతోంది. సరికొత్త ప్రేమ కథగా తెరకెక్కుతున్న ఈ సినిమా నవంబర్ 7న హిందీతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది.

# పెళ్లి కూతురిగా...



కలర్ ఫొటో, గామి వంటి పలు హిట్ చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ చాందినీ చౌదరి. ఆమె హీరోయిన్ గా నటిస్తున్న కొత్త మూవీ "సంతాన ప్రాప్తిరస్తు". యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కల్యాణి ఓరుగంటి అనే క్యారెక్టర్ లో చాందినీ ఆకట్టుకోనుంది. ఈరోజు చాందినీ చౌదరి పుట్టినరోజు సందర్భంగా బర్త్ డే విశెస్ చెబుతూ ఓ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. పెళ్లి కూతురిగా ముస్తాభైన చాందినీ స్టిల్ తో డిజైన్ చేసిన ఈ పోస్టర్ ఆకట్టుకుంటోంది. విక్రాంత్ హీరోగా నటిస్తున్న "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే అందించారు. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా నవంబర్ 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

# 'అవతార్: ఫైర్ అండ్ యాష్'

ఈ దీపావళికి భారతదేశంలోని ఇతర చిత్రాలకు భిన్నంగా సినిమా వేడుకను చూసింది. పాండోరా అధికారికంగా జేమ్స్ కామెరూన్ యొక్క అవతార్: ఫైర్ అండ్ యాష్ తో భారతీయ థియేటర్లలోకి వచ్చింది. ఇది భారతదేశంలో, ప్రపంచవ్యాప్తంగా ఈ సంవత్సరం అతిపెద్ద సినిమాటిక్ ఈవెంట్. భారతదేశ భావోద్వేగాలు, విలువలు, పండుగ స్ఫూర్తితో లోతుగా ప్రతిధ్వనించే అవతార్ సాగా చాలా కాలంగా భారతీయ ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. మొదటి రెండు భాగాలు భారతీయ బాక్సాఫీస్ వద్ద స్మారక బ్లాక్‌బస్టర్‌లుగా ఉద్భవించాయి. ప్రతి



అధ్యాయంతో బలంగా పెరుగుతూనే ఉన్న వారసత్వాన్ని సృష్టించాయి.

ఈ పండుగ సీజన్‌లో పాండోరా రాకను గుర్తుచేసుకోవడానికి, దేశవ్యాప్తంగా థియేటర్లు పాండోరా యొక్క మంత్రముగ్ధులను చేసే ముక్కగా రూపాంతరం చెందాయి. అభిమానులు నిజమైన అవతార్ శైలిలో దీపావళిని వెలిగించి వందలాది దీపాలను వెలిగించి. అవతార్ యొక్క సార్వత్రిక చిహ్నం అయిన ఐకానిక్ 'Aని రూపొందించారు. పాండోరా యొక్క శక్తివంతమైన ప్రపంచం నుండి ప్రేరణ పొందిన పెద్ద రంగోలిలను సృష్టించారు. ఫలితంగా ప్రపంచ సినిమా, భారతీయ సంప్రదాయం యొక్క అద్భుతమైన కలయిక ఏర్పడింది. ఇది అవతార్ తెరలు, సంస్కృతులను ఎలా అధిగమిస్తుందో సూచిస్తుంది. కథ చెప్పడం, వేడుకలను భారీ స్థాయిలో ఏకం చేస్తుంది.

అవతార్: ఫైర్ అండ్ యాష్‌తో జేమ్స్ కామెరూన్ ఈ అసాధారణ సినిమాటిక్ విశ్వాన్ని ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా విస్తరించడానికి ప్రేక్షకులను పండోర యొక్క చెప్పలేని రంగాల లోకి లోతుగా తీసుకెళ్లాడు. ఈ సంవత్సరంలో అతిపెద్ద సినిమాటిక్ ఈవెంట్‌గా అవతార్: ఫైర్ అండ్ యాష్ దృశ్యం, భావోద్వేగాలను పునర్నిర్వచించనుంది. జేమ్స్ కామెరూన్ దృష్టి, కథ చెప్పే ప్రతిభ పట్ల భారతదేశం యొక్క శాశ్వత ప్రేమను పునరుద్ఘాటిస్తుంది.

# 'మన శంకరవరప్రసాద్ గారు'
## షూటింగ్‌లో వెంకీ

మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మన శంకర వర ప్రసాద్ గారు. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం 2026 సంక్రాంతి పండుగకు ప్రేక్షకుల ముందుకు రానుంది. కామెడీ, ఎమోషన్, మాస్ ఎలిమెంట్స్ కలగలిపిన ఈ సినిమా పండగ సీజన్‌కు పర్ఫెక్ట్ ట్రీట్. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రాన్ని శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. %ఖీ%2', '%ఖీ%3' లాంటి లాఫ్ రయాట్స్ ఇచ్చిన అనిల్ రావిపూడి, 'మన శంకర వర ప్రసాద్ గారు' మరోసారి విక్టరీ వెంకటేశ్‌తో జట్టుకట్టారు. ఐకానిక్ హీరోస్ చిరంజీవి వెంకటేశ్ ఒకే ఫ్రేమ్‌లో కనిపించడం అభిమానులకు డబుల్ ఫెస్టివల్. ఈ సినిమాలో వెంకటేశ్ లెంగ్త్రీ, క్రూషియల్ పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని భారీ సెట్‌లో షూటింగ్ జరుగుతోంది. వెంకటేశ్ ఈరోజు షూట్‌కి జాయిన్ అయ్యారు. చిరంజీవి %-% వెంకటేశ్‌లపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. మేకర్స్ విడుదల చేసిన వీడియోలో చిరంజీవి సంతోషంగా వెంకటేశ్‌ను వెల్‌కమ్ చెబుతుండగా, వెంకటేశ్ తన మిత్రుడైన మెగాస్టార్ ను స్నేహంగా పలకరిస్తూ కనిపించారు. సెట్‌లో పండగ వాతావరణం స్పష్టంగా తెలుస్తోంది. మన శంకరవరప్రసాద్ గారు తెలుగు సినిమాలో బిగ్గెస్ట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఈ చిత్రం మ్యూజిక్ జర్నీ అట్టహాసంగా ప్రారంభమైయింది. ఫస్ట్ సింగిల్ మీసాల పిల్ల బ్లాక్‌బస్టర్ హిట్ అయ్యింది. ఈ సాంగ్ లో చిరంజీవి ప్లే ఫుల్ అవతార్‌లో నయనతారను ఆటపట్టిస్తూ స్క్రీన్ పై అద్భుతమైన కెమిస్ట్రీని షేర్ చేసుకున్నారు. ఈ చిత్రానికి సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించగా, సమీర్ రెడ్డి సినిమాటోగ్రాఫర్‌గా, తమ్మిరాజు ఎడిటర్‌గా, ఎఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. ఎస్. కృష్ణ, జి. ఆది నారాయణ సహ రచయితలు. ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా పనిచేస్తున్నారు.



# 'గుమ్మడి నర్సయ్య' మోషన్ పోస్టర్



ప్రఖ్యాత రాజకీయ నాయకుడు, ప్రజా మనిషి గుమ్మడి నర్సయ్య జీవిత చరిత్రను తెరపైకి తీసుకు వస్తున్నారు. పేద ప్రజల గురించి ఆలోచించే రాజకీయ నాయకుడిగా గుమ్మడి నర్సయ్యకు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న మంచి పేరు అందరికీ తెలిసిందే. ఇక గుమ్మడి నర్సయ్య పాత్రలో కరుణాడ చక్రవర్తి శివ రాజ్ కుమార్ నటించబోతున్నారు. ప్రవల్లిక ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్ మీద ఎన్. సురేష్ రెడ్డి నిర్మాతగా పరమేశ్వర్ హివ్రాలే దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కబోతోంది. ఈ మేరకు చిత్రానికి సంబంధించిన పోస్టర్‌ను, మోషన్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.

ఇక ఈ పోస్టర్‌ను, మోషన్ పోస్టర్‌ను చూస్తుంటే గుమ్మడి నర్సయ్య పాత్రకు శివ రాజ్ కుమార్ ప్రాణం పోసినట్టుగా కనిపిస్తోంది. ఆ లుక్, వేషధారణ అన్నీ కూడా అద్భుతంగా ఉన్నాయి. సైకిల్, వెనకాల ఉన్న అసెంబ్లీ, ఎర్ర కండువా ఇలా అన్నీ కూడా ఎంతో అథెంటిక్‌గా ఉన్నాయి. ఇక ఈ పోస్టర్‌తో ఒక్కసారిగా అంచనాలు పెంచేసినట్టు అయింది. ఇక మోషన్ పోస్టర్‌లో ఎమ్మెల్యేలు అంతా కూడా కారులో వస్తుంటే.. గుమ్మడి నర్సయ్య మాత్రం సైకిల్‌లో రావడం.. ఆ మ్యూజిక్, ఆర్ఆర్.. విజువల్స్ అన్నీ కూడా అద్భుతంగా అనిపిస్తోంది.

నిర్మాత ఎన్. సురేష్ రెడ్డి ఈ ప్రాజెక్ట్‌ని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా భారీ ఎత్తున నిర్మించబోతోన్నారు. ఈ చిత్రానికి కెమెరామెన్‌గా సతీష్ ముత్యాల, సంగీత దర్శకుడిగా సురేష్ బొబ్బిలి, ఎడిటర్‌గా సత్య గిడుటూరి పని చేస్తున్నారు. త్వరలోనే మూవీకి సంబంధించిన ఇతర విషయాల్ని ప్రకటించనున్నారు.

# 'కానిస్టేబుల్ కనకం' సీజన్ 1

ప్రేక్షకుల్ని చివరి వరకూ ఉత్కంఠలో ఉంచిన ఈటీవీ విన్ ఒరిజినల్ సిరీస్ ఎ కానిస్టేబుల్ కనకం మళ్లీ మీ ముందుకు వస్తోంది! ఇప్పుడు అక్టోబర్ 24, 25, 26 తేదీల్లో పూర్తిగా ఉచితంగా సీజన్ 1 ను ETV Win యాప్ లేదా వెబ్‌సైట్‌లో వీక్షించవచ్చు. ఈసారి మాత్రం కథలో కొత్త ట్విస్ట్ ఉంది ఎ "చంద్రిక ఎక్కడ?" అన్న ప్రశ్న చుట్టూ ఒక ప్రత్యేక మిస్టరీ ఛాలెంజ్ ప్రారంభమైంది. ప్రేక్షకులు సీజన్ 1ను మళ్లీ వీక్షించి, అందులో దాగి ఉన్న క్లూస్‌ని కనుక్కొని, మీ సమాధానాన్ని @etvwin Instagram లేదా Twitter)లో DM చేయండి. సరైన సమాధానం చెప్పిన అదృష్టవంతులకు iPhone 17 గెలిచే అవకాశం! అయితే రెడీ అవ్వండి! మళ్లీ కనకం కేసులోకి దిగండి, చంద్రిక మిస్టరీని ఛేధించండి, ఇక మీ చేతిలో కొత్త iPhone 17 ఉండొచ్చు! అక్టో బర్ 24, 25, 26 ఎ ఉచిత స్ట్రీమింగ్, కేవలం ETV Winలో! "కానిస్టేబుల్ కనకం సీజన్ 2 ఎ నవంబర్ 7 నుంచి కొత్త మిస్టరీ ప్రారంభం.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044